18-5Pg1exHMNWJQE.qxd:18-5Pg1exHMNWJQE.qxd 1/1/02 7:03 AM Page 1

సాహితీ
గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-5-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 106 పేజీలు: 16 వెల: 8.00

### తుర్కియే యాపిల్స్ బ్యాన్ చేయండి

ముంబయి ఎయిర్‌పోర్టులో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు

5లో

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

## స్వాతంత్ర్య దినోత్సవ కానుక ప్రకటించిన సిఎం చంద్రబాబు

### ఆగస్టు నాటికి చెత్తలేని పరిశుభ్ర రాష్ట్రంగా ఏపి
### హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారు చేస్తాం
### కర్నూలు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి



శనివారం కర్నూలులో జరిగిన సభకు హాజరైన ప్రజానీకం



శనివారం కర్నూలు సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

**కర్నూలు, మే 17, ప్రభాతవార్త :** స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలుగుదేశం హయాంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకలించివేశామని, భవిష్యత్తులోనూ సీమ గడ్డపై ఫ్యాక్షన్ మాట వినబడనివ్వమని స్పష్టం చేశారు. సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. కర్నూలు నగరంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహించాలి. దుమ్ము దులిపి స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. ఆధునిక ప్రపంచంలో చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతిరోజూ అందరూ యోగా చేయాలి. వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకూ యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం. నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసిపోయింది. అక్టోబర్ 2నాటికి రాష్ట్రంలో చెత్తలేకుండా చేస్తాం. చెత్త నుంచి ఎనర్జీ తీసే ప్రాజెక్టులు ప్రస్తుతం రెండు పనిచేస్తున్నాయి. భవిష్యత్‌లో రాజమండ్రి, విజయవాడ, >>2

## కొన్ని ప్రాంతాలకు భారీ వర్ష సూచన

### పిడుగులు పడే అవకాశం

**విజయవాడ,మే 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో శనివారం పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సగటు పగటి ఉష్ణోగ్రతలు 38డిగ్రీలు పలు జిల్లా నమోదయితే, ఇందుకు భిన్నంగా పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిసాయి. రాష్ట్రంలో మరో 48గంటలుఅక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మోస్తరు వర్షాలు కురిసాయి విజయనగరం, మన్యం, ఏలూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. పిడుగులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్లక్రింద, శిథిలావస్థలో నున్న గోడలు, భవనాల వద్ద నిలబడవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈదురు గాలులతో కూడిన భారీ >>2



పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్

## రక్షణ ఉపగ్రహం నేడే నింగిలోకి

### ఉదయం 5.59 గం.కే ముహూర్తం

### షార్‌లో పర్యటిస్తున్న కేంద్రపార్లమెంటరీ బృందం సభ్యులు

**శ్రీహరికోట (తడ), మే 17 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఆదివారం ఉదయం 5.59 గంటలకు రక్షణ ఉపగ్రహాన్ని పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ నింగికి మోసుకెళ్లనుంది. ఇందుకు సంబంధించి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి.నారాయణన్‌తో పాటు సీనియర్ శాస్త్రవేత్తలు, షార్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం ఉదయం 7.59 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రెండు, నాలుగవ దశలలో ఘన ఇంధనం నింపడం కాకుండా రాకెట్‌లోని అన్ని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ పనితీరును కౌంట్‌డౌన్‌లో ఎప్పటికప్పుడు తెలుసుకుంటు న్నారు. శ్రీహరికోట మొదటి ప్రయో గ వేదిక నుంచి ఈ రాకెట్ నింగికి >>2



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కలిసి మామిడి పండ్లను బహూకరిస్తున్న మంత్రి లోకేష్ దంపతులు

## ప్రధాని మోడీతో లోకేష్ భేటీ

### 'యువగళం' కాఫీటేబుల్ బుక్ ఆవిష్కరణ
### దేవాన్ష్‌తో ఆప్యాయంగా మాట్లాడిన పిఎం

**న్యూఢిల్లీ, మే 17:** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీశాఖల మంత్రి నారా లోకేష్ , భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శనివారం న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధాన మంత్రి ఖియువగళంఖి కాఫీ టేబుల్ బుక్‌ని ఆవిష్కరించి, మొదటి ప్రతిని అందుకున్నారు. ప్రధానితో జరిగిన ఈ సమావేశం లోకేష్ కుటుంబానికి ముఖ్యమైన, మరపురాని భేటీగా కలకాలం నిలిచిపోతుంది. 2024 ఎన్నికలకు ముందు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మకమైన >>2

# మహిళలకు 'వర్క్ ఫ్రం హోం'

### ఆసక్తి కలిగిన వారిని ప్రోత్సహిస్తామన్న సిఎం చంద్రబాబు
### స్టెమ్ కోర్సుల పట్ల మహిళల్లో ఉత్సాహం
### ప్రతి నియోజకవర్గంలో స్పెషాలిటీ హాస్పిటల్

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలకు వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒక కుటుంబానికి ఆదాయ వనరులను సృష్టించే దిశలో మహిళల పడే శ్రమ ప్రశంసనీయమన్నారు. వర్క్ ఫ్రమ్ హోం పట్ల ఆసక్తి ఉన్న వారిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తోందన్నారు, "ఎక్స్' వేదికగా వర్క్ ఫ్రం హోంతో సహా పలు అంశాలను సీఎం చంద్రబాబు వివరించారు. సీఎం, సైన్స్ రంగంలో విజయాలు సాధిస్తున్న మహిళలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో స్టెమ్ కోర్సుల పట్ల ఆసక్తి చూపించే మహిళలను ప్రోత్సాహిస్తామన్నామని స్పష్టం చేశారు. స్టెమ్ కోర్సులు చేస్తున్న మహిళలకు శుభాకాంక్షలు సీఎం తెలిపారు. కొవిడ్ అనంతర పరిణామాలు, అందుబాటులో ఉన్న సాంకేతికత వర్క్ ఫ్రమ్ హోమ్ఖి ప్రాముఖ్యతను పెంచాయని గుర్తు చేశారు.

రిమోట్ వర్క్, కోవర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్క్ స్పేస్ వంటి కాన్సెప్ట్‌లు అనువైన ఉత్పాదక వాతావరణాన్ని సృష్టిస్తాయని అన్నారు. ఇవి వ్యాపారులు, ఉద్యోగులకు సమర్థవంతమైన ఫలితాలు అందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు మెరుగైన పని, జీవిత సమతుల్యతను సాధించడంలో సహాయపడతాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఐటీ, జీసీసీ పాలసీ 4.0 ఆ దిశగా గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు వెల్లడించారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పబ్లిక్ పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్(పీ4) కార్యక్రమాన్ని ప్రారంభించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని గుర్తించి వారి అభ్యున్నతికి దాతల ద్వారా సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకోనున్నారు. ఎంపిక చేసిన కుటుంబాల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం, ఉద్యోగ, ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ ఇప్పించడం, నివాస ప్రాంతాల్లో, ఇంటి ఆవరణలో జీవనానికి వీలుగా మౌలిక వసతులు కల్పించడం, ఆదాయ పరంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చే మార్గదర్శకులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చే దిశగా ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి నగరం, పట్టణం, మండలంలో ఐటీ కార్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. అందుకు తగ్గ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రతీ నియో జకవర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేస్తున్నామని "ఎక్స్"లోనే సీఎం చంద్రబాబు వివరించారు. ఇంకా పేదలకు మెరుగైన పాలన అందించేందుకు ఉగాది నుంచి పీ4 మోడల్ విధానాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మరో మూడు నెలల్లో అయిదులక్షల మందిని పీ-4 పరిధిలోకి తీసుకుని వస్తామన్నారు. వైద్య ఖర్చుల్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. ప్రైవేట్ ఆసుపత్రులు పరీక్షల పేరిట ప్రజలను దోచుకుంటే సహించేది లేదు. త్వరలో ఆయుష్మాన్‌భవలో భాగస్వాములవుతాం. నేచురల్ ఫుడ్‌లో రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తున్నామన్నారు. అందుకు వీలుగా అనేక కార్యక్రమాలు కార్యచరణలో ఎక్స్"లోనే సీఎం చంద్రబాబు పెట్టామన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3 ఏపీలో చేయబోతున్నాం. ప్రతిఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ వాడే రోజు రావాలి. కాలుష్యం, పారిశుద్ధం మెరుగు పడితే రోగాలు దూరమవుతాయి. >>2




## మార్కెట్లో నాసి విత్తనాల హాల్‌చల్

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** వానలు పలకరించడంతో వాణిజ్య పంటల రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. దీంతో నాసిరకం పత్తి విత్తన విక్రయదారులు తమ మోసాలకు తెరదీసారు. కీలకంగా పత్తి నాసిరకం, జిన్నింగ్ విత్తనాలు మార్కెట్లోకి జోరుగా విక్రయింప చేస్తున్నారు. పత్తిసాగు అధికంగా ఉండే తెల్లబంగారపు గనులు ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ విత్తనాలు ఎక్కువ సర్కులేషన్‌లో ఉన్నాయి. ఈ నాసిరకం ప్యాకింగ్ కేంద్రాలు గుంటూరు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లా, తెలంగాణ రాష్ట్రం జిల్లా ఖమ్మం, నల్గొండ జిల్లాల సరిహద్దుల్లో కేంద్రీకరించి సాగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ, కంచికచర్ల. మైలవరంల నుంచి నాసిరకం జిన్నింగ్ విత్తనాలు గుట్టు చప్పుడు కాకుండా ఇతర కేంద్రాలకు పంపిస్తున్నట్లు సమాచారం గత సంవత్సరం బాగా పంట దిగుబడి వచ్చిందంటూ ఆ విత్తనాలను పలు మండలాల్లో విక్రయిస్తున్నారు. 450 గ్రాముల ప్యాకెట్ ధర రూ.901గా ఉంది. కానీ ఒక >>2

# 'సేఫ్‌జోన్'గా తిరుమల ఘాట్ రోడ్లు!

### రెండో ఘాట్‌లో అధునాతన సిసికెమెరాలు
### మరింత పటిష్టంగా నిఘా వ్యవస్థ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** భారత్-పాక్ దేశాల మధ్య తలెత్తిన యుద్ధ పరిణామాల నేపథ్యంలో ప్రపంచప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను మరింత పూర్తిస్థాయిలో "సేఫ్ జోన్"గా ఉంచడానికి కేంద్రనిఘా వర్గాలు రాష్ట్రపోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఇందుకోసం తిరుపతి జిల్లా పోలీసువిభాగానికి ,టిటిడి నిఘాభద్రత విభాగం అవసరమైన భద్రత, నిఘా పరికరాలు సమకూర్చుకునే దిశగా ఆదేశాలు జారీచేసింది. తిరుమలకు ఉన్న రెండు ప్రధాన ఘాట్‌రోడ్లతోబాటు మూడు కాలినడక మార్గాలు, శేషాచలం అడవిలో 14 ప్రవేశద్వారాలు ఉండటం, ఇక్కడ భద్రతను మరింత పటిష్టం చేసేదిశగా కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుమల ఆలయ భద్రతతోబాటు నిత్యంవస్తున్న లక్షమంది వరకు భక్తులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. అన్ని మార్గాల్లో అధునాతన టెక్నాలజీ సాయంతో భద్రతను పటిష్టం చేయాలనే లక్ష్యంగా చకచకా పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా తిరుమల ఆలయం భద్రతపై పూర్తిస్థాయిలో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా దళాలకు సదుపాయాలు, టెక్నాలజీతో కూడిన ఆయుధాలు, శిక్షణ అంశాలు సమకూర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రధానంగా దేశం నలుమూలల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వాహనాల్లో వచ్చే యాత్రికులు తిరుపతి అలిపిరి మార్గంలో సప్తగిరి తనిఖీకేంద్రం మీదుగా రెండోఘాట్‌లో తిరుమలకు చేరుకుంటారు. ఇక్కడ మూడంచెల తనిఖీలు కోసం 24గంటలూ టిటిడి విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, హోంగార్డులు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు విధుల్లో ఉంటారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత తిరుమలకు అనుమతిస్తారు. అయితే ఇక్కడ వస్తున్న భక్తులు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, వారెవరు, తీవ్రవాదులా, నేరస్థులా, దొంగలు అనేది కనిపెట్టేవ్యవస్థ లేకపోయింది. అంతేగాక ఘాట్‌లో తిరుమలకు చేరుకునే సమయంలో వాహనాల వేగం, యాత్రికుల కదలికలపై మరింత నిఘా ఉంచేందుకు వీలుగా తిరుపతి జిల్లా ఎస్పీ ,టిటిడి సివిఎస్ఒ వి.హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో అధునాతన సిసి కెమెరాలు, సోలార్ సిసికెమెరాలు ఏర్పాటవుతున్నాయి. ఇప్పటికే అలిపిరి తనిఖీ కేంద్రందాటిన తరువాత వినాయకుడి గుడి సమీపంలోంచి ఘాట్‌లో హరిణివిశ్రాంతి కేంద్రం, లింకురోడ్డు వరకు సోలార్ సిసికెమెరాలు అమర్చారు. వీటికి విద్యుత్‌తో అవసరం లేకుండా పూర్తిగా సౌరశక్తితో పనిచేసేలా సాంకేతికత ఉంది. వీటిని తిరుపతిలోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి, జిల్లా ఎస్పీ చరవాణికి(మొబైల్‌ఫోన్)కు అనుసంధానం చేశారు. ఈ సోలార్ సిసికెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు ఎస్పీనే స్వయంగా పరిశీలించే అవకాశం ఉంది.

తిరుపతి నుండి తిరుమలకు వచ్చేరెండోఘాట్‌లో ఇప్పటికే నాలుగు ప్రధాన చోట్ల సోలార్‌తో పనిచేసే సిసికెమెరాలు ఐదుచోట్ల ఏర్పాటుచేశారు. ఘాట్‌లో 18కిలోమీటర్ల దూరం. ఈ మధ్యలో ఎన్నో మలుపులు ఉన్నాయి. ఇక్కడ వాహనాలు అదుపుతప్పినా, చిరుతపులులు సంచరించినా వెంటనే గుర్తించి భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసే వీలుంటుంది. ఘాట్‌లో భద్రతను మరింత పటిష్టంచేసేందుకు రెండు రోజుల క్రిందట అనంతపురం డిఐజి >>2



# హైదరాబాద్-విశాఖ ఇక 8 గంటలే!

### గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌హైవే ప్రారంభానికి సిద్ధం
### విజయవాడకు రాకుండా నేరుగా విశాఖకే
### తగ్గనున్న 125 కి.మీ దూరం

**విజయవాడ.మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల నడుమ దూరాభారం తగ్గనుంది. ఇప్పటి వరకు ఆంధ్రనుంచి కీలక నగరాలకు వెళ్ళాంటే విజయవాడ నగరం నడిబొడ్డు నుంచి వెళ్ళాల్సి వచ్చేది. ఇక ముందు ఆ అవసరం లేకుండా నగర శివారులు. ఇంకా ఎగువ నుంచి వాహనాలు వెళ్ళే విధంగా జాతీయరహదారులు, ఏపీ రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జరుగుతున్నాయి. ఆంధ్ర-తెలంగాణలను కలుపుతూ కేంద్రం నిర్మిస్తోన్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే 365 బిజి ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే నిర్మాణం పూర్తవ్వాల్సి ఉన్నా భూ సేకరణలో జాప్యం, అధిక వర్షాలతో నిర్మాణం పూర్తి కాలేదు. ఖమ్మం దేవరపల్లి మధ్య 162 కిలోమీటర్ల మేర నిర్మితతస్తోన్న ఈ రహదారి మిగతా వాటికంటే పూర్తి భిన్నమైనది. పచ్చని పొలాల మధ్యలోంచి, ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రయాణం సాగించవచ్చు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ విశాఖ మధ్య విజయవాడ వెళ్లకుండానే వేగంగా వెళ్ళిపోవచ్చు హైదరాబాద్ నుంచి విశాఖ మధ్య 125 కిలోమీటర్ల దూరం తగ్గించడానికి మూడేళ్ల క్రితం ఖమ్మం నుంచి ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టారు. దేవరపల్లితల్లాడ జాతీయ రహదారి డైమండ్ జంక్షన్ కు రెండు కిలోమీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది. 162 కిలోమీటర్ల దూరం ఉన్న నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే365 ను పచ్చని పొలాల మధ్య ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 4,609 కోట్ల రూపాయలతో నిర్మించే ఈ రోడ్డుకు >>2



## నీట్ ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే

**చెన్నై, మే 17:** నీట్ ఫలితాల విడుదలకు సంబంధించి మద్రాస్ హైకోర్టుకీలక నిర్ణయం తీసుకుంది. ఫలితాలను విడుదల చేయొద్దని హైకోర్టు ఆదేశాలు జారీచేస్తూ తదుపరి విచారణ జూన్ 2వ తేదీకి వాయిదావేసింది. కాగా ఇప్పటికే నీట్ ఫలితాలపై మధ్యప్రదేశ్ హైకోర్టుకూడా స్టేవిదించింది. తమ ఎగ్జామ్ కేంద్రంలో విద్యుత్ అంతరాయం కారణంగా పరీక్ష సరిగ్గారాయలేకపోయామని కొంతమంది విద్యార్థులు పిటిషన్ దాఖలుచేసారు. పరీక్ష కేంద్రంలో విద్యుత్ అంతరాయం >>2





## 'సీజ్‌ఫైర్' నేటితో పూర్తి

### కొద్ది రోజుల్లో మళ్లీ చర్చలు: పాక్ డిప్యూటీ ప్రధాని

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత్ పాకిస్తాన్‌లమధ్య కాల్పుల విరమణ ప్రతిపాదనలు ఆదివారంతో ముగుస్తున్నాయి. మరోసారి డిజిఎంలు సమావేశం అయి సరిహద్దుల వెంబడి నెలకొన్న పరిస్థితులను సమీక్షిస్తారని అంచనా. వాస్తవాధీన రేఖవెంబడి ఉద్రిక్తతలు తగ్గించి, కాల్పులు నిలిపివేసి శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు భారత్ పాకిస్తాన్‌లు రెండూ కూడా >>2

18-5pg2exHMNWJQE.qxd:18-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1





ఇఓఎస్09 ఉపగ్రహం సోలార్ ప్యానళ్లు

# రక్షణ ఉపగ్రహం నేడే నింగిలోకి

>> నిచ్చెన వేయనుండగా, రక్షణ ఉపగ్రహం ఇఓఎస్09 దీని ద్వారా ప్రయోగిస్తున్నారు. ప్రయోగ సమయంలో రాకెట్ బరువు 321 టన్నులు కాగా, ఉపగ్రహం బరువు 1696.24 కిలోల బరువుగా ఉంది. అంతరిక్షంలోని 534 కిలోమీటర్ల దూరంలో 18 నిమిషాలలోపే ఇఓఎస్9ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టేలా ఈ ప్రయోగం జరుపుతున్నారు. ఇఓఎస్09 భారత రక్షణ దళానికి ఎంతో ఉపయోగపడుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే పేర్కొన్నారు. ఈ కీలక ఉపగ్రహ ప్రయోగ వేళ పార్లమెంటరీ కమిటీ బృందం షార్‌లో పర్యటన చేస్తోంది. శనివారం కూడా సుమారు 18 మందితో కూడిన ఎంపీలు, ఇతర ముఖ్య అధికారులు శ్రీహరికోటలోని వివిధ అంతరిక్ష కేంద్రాలను పరిశీలించారు. రాకెట్ అనుసంధాన భవనాలు, ప్రయోగ వేదికలు, మిషన్ కంట్రోల్ సెంటర్ తదితర ప్రాంతాల పర్యటన అనంతరం స్థానిక నక్షత్ర హోటల్‌లో ఇస్రో పెద్దలతో కీలక సమావేశాలు జరిపారు. ఈ పర్యటన కేవలం రాకెట్ ప్రయోగ వీక్షణ కోసమే కాకుండా శ్రీహరికోట అభివృద్ధికి సంబంధించి విస్తృతమైన చర్చలు జరిపినట్లు తెలిసింది. భవిష్యత్‌లో నిర్మాణం జరుపుకోనున్న మూడవ ప్రయోగ వేదిక లాంటివి ఇందులో ఉన్నాయి. శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగాలు కొత్త కొకపోయినా ఇప్పటికి వంద పూర్తి చేసుకుని, ప్రస్తుతం 101 ప్రయోగం జరుగుతున్నప్పటికీ గతంలో ఎన్నడూ లేని విధంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలు, తిరుపతి జిల్లా పోలీసులు, ఇంటలిజెన్స్, నావికా దళ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# 'సీజ్‌ఫైర్' నేటితో పూర్తి

>> తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. ఇందులోభాగంగానే సరిహద్దులవెంబడి పాక్ చొరబాట్లు, రెచ్చగొట్టే కాల్పులు కూడాజరగలేదు. అయితే ఈ కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారంతోముగుస్తున్నది. స్వయంగా పాకిస్థాన్ ఉపప్రధాని ఇషాక్‌ధర్ ఆదేశ ఎగువసభలోనే ప్రకటించారు. డెడ్‌లైన్‌ను మరింత పొడిగించే అవకాశం ఉందని, దశలవారీగా చర్చలు కూడా జరుపుతామన్నారు. డైరెక్టర్‌జనరల్స్ మిలిటరీ ఆపరేషన్ల చర్చల్లో ముందు కాల్పులు విరమణకు అంగీకారం కుదిరిందని, 12వ తేదీవరకూ ఉన్న గడువును 14వ తేదీవరకూ పొడిగించారు. ఆతర్వాత 18వ తేదీవరకూ పొడిగించినట్లు చెప్పారు. భారత్ ఈ వివాదంపై చర్చలకు అంగీకరించవచ్చని ఇషాక్‌ధర్ అన్నారు. పిపిపి చీఫ్ బిలావల్ భుట్టో తీవ్రస్థాయి వ్యాఖ్యలతో కొంతమేర చర్చలకు విఘాతం జరిగినా డిజిఎంఒల స్థాయిలో చర్చలుజరిగాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్; సరిహద్దుల్లో చొరబాట్లు, కాల్పులు, ఉగ్రవాదం నిర్మూలన మినహా మరేమీ ఇతరచర్చలుండబోవని ఇప్పటికే భారత్ స్పష్టంచేసింది. ఈ క్రమంలో మరోసారి డిజిఎంఒల చర్చలకు స్పష్టమైన తేదీ అనేది ఖరారుకాలేదు.



# భారీ అగ్నిప్రమాదం:త్రుటిలో తప్పిన ప్రాణనష్టం

**కోవూరు (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** అందరూ గాఢనిద్రలో ఉన్నారు.. ఉన్నట్టుండి. ఆ ప్రాంతంలో పొగలతో కూడిన మంట రావడం జరిగింది. హుటాహుటిన ఆ ప్రాంత వాసులు లేచేసరికే మంటలు గువ్వెత్తున ఎగసాయి. ఈ సంఘటన కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది ఈ ప్రాంతంలో సుభహాన్ అనే వ్యాపారి చిత్తు కాగితాలు పేపర్లు రబ్బర్ టైర్లు ఖాళీ సిలిండర్లు ఫ్రిజ్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేస్తూ స్టాక్ పెట్టి ఉన్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా ఆ ప్రాంతంలో పొగలతో కూడిన మంటలురావడం జరిగింది. ఈమెకు సమాచారం అందుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సుభాష్ సేవా సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి సురేష్ రెడ్డి మండల పార్టీ సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి సాయిరెడ్డి తదితరులు ఆ ప్రాంతానికి చేరుకుని ఫైర్ ఇంజన్ రావడంతో సహాయ చర్యలు చేపట్టారు మంటలు చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు వ్యాపించకుండా ఫైర్ ఆఫీసర్ వేణుగోపాల్ బృందం ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ ద్వారా రాత్రి మూడు గంటల వరకు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు మొత్తం మీద ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాన్స్కో సిబ్బంది అధికారులు సంఘటన స్థలానికి వచ్చి విద్యుత్ సరఫరా నిలిపియడంలో కీలక పాత్ర పోషించారు దాదాపు మూడు గంటల వరకు మంటలు తీవ్రంగా వ్యాపించడంతో చుట్టుపక్కల గృహాల వాళ్ళు భయాందోళనలకు గురయ్యారు.

# కొన్ని ప్రాంతాలకు భారీ వర్ష సూచన

>> వర్షం అనంతపురం జిల్లా ఉరవకొండ,విడపనకల్లు,వజ్రకరూరు మండల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం దాటికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.బూఏదగవి వంక ఏరు పారుతోంది.పెంచలపాడు-పొలికి గ్రామాల మధ్య ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో రాత్రి నుండి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీనివలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అమిద్యాల గ్రామంలో పిడుగుపాటుకు నరసింహులు అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు మృతిచెందాయి. లక్షన్నర నష్టం వాటిల్లిందని రైతు నరసింహులు వాపోయాడు. చాయపురం వద్ద హంద్రీనీవా కాలువ వర్షపు నీటితో నిండిపోయింది.అల్లూరి జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలకు అవకాశం ఉంది. పిడుగులు,ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. విజయనగరం,మన్యం,ఏలూరు,కర్నేలు,నంద్యాల జిల్లాలకు కూడ హెచ్చరికలు జారీ చేశారుతూర్పు గోదావరి, ప్రకాశం,వైఎస్సార్,తిరుపతి,అన్నమయ్య జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. మన్యం-5,అల్లూరి-2,విజయనగరం-2,తూర్పు గోదావరి-1 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. పలు ప్రాంతాల్లో పిడుగులు,గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. చెటల క్రింద,శిథిల గోడలు,భవనాల వద్ద ఉండొద్దని అధికారులు సూచించారు. ఏపీలో మిగితా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# రక్షణరంగ కొనుగోళ్లకు రూ.40 వేలకోట్లు ఆమోదం

## రక్షణశాఖ కొనుగోళ్ల కమిటీ గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ, మే 17:** భారత్‌పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణ దళాలకు మరింత బలాన్ని ఇచ్చేలా భారీ ప్రోత్సాన్ని అందించనున్నారు. పరిశోధన, ఆయుధాలు, మందుగుండు, యుద్ధ సామాగ్రిని కొనుగోలు కోసం రూ.40 వేల కోట్లకు రక్షణ శాఖ ఆమోదం తెలిపింది. అత్యవసర అధికారాల కింద ఈ కొనుగోళ్లకు ఇటీవల రక్షణ మంత్రిత్వ శాఖ, సైనిక ఉన్నతాధికారుల సమావేశంలో ఆమోదం తెలిపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.అత్యవసర అధికారాల కింద, రక్షణ దళాలు నిఘా డ్రోన్లు, కమికజ్ డ్రోన్లు, లాంగ్ రేంజ్ లూటరింగ్ క్షిపణులు, రాకెట్లు వంటి సామగ్రిని కొనుగోలు చేయడంపై రక్షణ శాఖ దృష్టి సారిస్తుంది. అత్యవసర అధికారాల కింద ఒప్పందాలు కుదుర్చుకుంటున్న పరికరాలను నిర్ణీత వ్యవధిలోపు బలగాలను అందిచాలని నిర్ణయించారు. గత ఐదు సంవత్సరాల్లో ఇలా కొనుగోలు కోసం కేటాయించడం ఇది ఐదోసారి. రక్షణ ఆర్థిక విభాగం, ఆర్థిక సలహాదారులతో కలిసి ఈ కొనుగోళ్లను చేస్తాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. పాక్‌స్థావరాలపై దాడి చేయడానికి ఉపయోగించిన రాంపేజ్ మిసైల్ కూడా కూడా అత్యవసర కొనుగోలు అధికారాల కింద రక్షణ దళాలు కొనుగోలు చేశాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రత్యక్ష కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఉపయోగించిన హెరాన్ మార్క్2 డ్రోన్‌లను కూడా భారత్ ఇలానే కొనుగోలు చేసింది.

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రక్షణ రంగానికి రూ.50వేల కోట్ల మేర బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని సంబందిత వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం ఆ దిశగా సన్నాహాలు చేస్తుందని తెలిపాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం విధిగా లభిస్తుంది. దీంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ. 7లక్షల కోట్లు దాటేస్తాయి.

# మహిళలకు ఉచిత బస్సు

>> నెల్లూరు, కడపలో అందుబాటులోకి వస్తాయి. వీటి వల్ల 90 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండే చెత్త ఎనర్జీగా తయారవుతుంది. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చెరువులు శుభ్రం చేయబోతున్నాం. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్స్ వేస్తాము. 123 మున్సిపాలిటీ మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్లు పెట్టాం. అనంతపురం, సత్యసాయి జిల్లాలు ఓడీఎఫ్ ప్లస్ గా నిలిచాయి. 15, 995 గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్ గా చేయాలని నిర్ణయించాం. 2026 మార్చి నాటికి వందశాతం ఓడీఎఫ్ ప్లస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మరికొన్ని రైతు బజార్ల ఏర్పాటు .....రైతులకు గిట్టుబాటు ధర రావాలి, వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందాలనే లక్ష్యంతో 1998లో నేను రైతు బజార్ లు ప్రారంభించాను. పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులు ప్రారంభించాం. బస్సు వెనుక సీట్లు ఖాళీ చేయించి అందులో కూరగాయలు వేసి రైతు బజార్లకు రైతులు తరలించేలా ఏర్పాట్లు చేశాం. దీనివల్ల దళారీ బెడద తగ్గించాం. రూ.6 కోట్లు కేటాయించి కర్నూలులోని రైతుబజార్ ని ఆధునికీకరిస్తాం. ప్రస్తుతమున్న 125 రైతు బజార్ల సంఖ్యను పెంచుతాం. ఒకప్పుడు మొబైల్ రైతు బజార్లు కూడా విజయవంతంగా నడిపించాం. సీమ అభివృద్ధి నా బాధ్యత...... నేను సీమ బిడ్డను సీమ అభివృద్ధి నా బాధ్యత. ఒకప్పుడు రాయలసీమ అంటే కరువు, ఫ్యాక్షన్ అనేవారు. నేను వచ్చాక సీమలో ఫ్యాక్షనిజం మాటే వినబడకుండా చేశాను. కరువు రక్కసి నుంచి సీమ ప్రజలను కాపాడాము. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తాం. ప్రస్తుతం సీమలో 18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ ఉంది. రాబోయే ఐదేళ్లలో 36 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ పెడతాం. 16 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ వారు పట్టించుకోలేదు. మైక్రో ఇరిగేషన్ కింద ప్రతి రైతుకు 10 ఎకరాల వరకూ 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. సీమ నాలుగు జిల్లాలకూ నాలుగు ఎయిర్ పోర్టులు (తిరుపతి, కడప, పుట్టపర్తి, ఓర్వకల్లు) ఉన్నాయి. టీడీపీ చొరవతో ఈ జిల్లాలకు జాతీయ రహదారులు అనుసంధానమయ్యాయి. రాబోయే రోజుల్లో సీమ గ్రీన్ ఎనర్జీకి హబ్ గా తయారవుతుంది. సోలార్ ఇక్కడి నుంచే ఉత్పత్తవుతుంది. విండ్ ఎనర్జీ ఇక్కడి నుంచే వస్తుంది. దేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి సీమ కేంద్రంగా పనిచేస్తుంది. ఓవైపు సంక్షేమం మరోవైపు పెట్టుబడులుఎన్డీఏ ప్రజా ప్రభుత్వం. అర్హులకు సంక్షేమం అందిస్తూనే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నాము. ఇప్పటికే 76 ప్రాజెక్టులు తెచ్చాం. రూ.4.96 లక్షల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా రాష్ట్రంలో 4.51 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 4 వేలు మొదలు రూ. 15 వేల వరకూ పింఛను అందిస్తున్నాము. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాము. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాము. స్కూళ్లు తెరిచేలోగా డీఎస్సీ ద్వారా టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం కింద రూ. 15 వేలు జమ చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. సోలార్ వెలుగులు తెస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇంటిపై కరెంటు తయారీ సౌకర్యం కల్పిస్తాం. అందరం కలిసి పేదలకు అండగా ఉందాం. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా రూపుదిద్దుకుందాం. అవసరమైన సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం. ఆదాయాన్ని పెంచే మార్గం చూపిస్తాం. పేదల జీవితాల్లో వెలుగు తేవడానికి పని చేస్తా. నేను పడే కష్టం నా కోసం, ధనవంతుల కోసం కాదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే నిర్భాగ్యులు తృప్తిగా ఉండాలని ఆలోచిస్తున్నాను. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్-విశాఖ ఇక 8 గంటలే!

>> 31 గ్రామాల్లో 19వందల 96 ఎకరాలను కేంద్ర ప్రభుత్వం సేకరించింది. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 56.7 కిలోమీటర్ల మేర ఈ రహదారి విస్తరించింది. దీనిని రెండు ప్రాజెక్టులుగా చేపట్టారు. గత ఏడాది డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. మొదటి ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తవ్వగా రెండో ప్రాజెక్ట్ లో 70 శాతం మాత్రమే చేశారు. ఇంకా మూడు కిలోమీటర్ల మేర అసలు రహదారి పనులు మొదలు పెట్టలేదు. భూ సేకరణ అంశం కొలిక్కి రాకపోవడంతో మూడు కిలోమీటర్లు పనులు నిలిచిపోయాయి. ఖమ్మందేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని హైదరాబాద్ విశాఖ మధ్య దూరం తగ్గించేందుకు ప్రధానంగా నిర్మిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే 676 కిలోమీటర్లు 12 గంటలపాటు ప్రయాణించాలి. ప్రధానంగా విజయవాడ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఈ నూతన రహదారి పూర్తయితే విజయవాడ వెళ్లకుండానే సుమారు 125 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుంది. 8 గంటల్లోనే విశాఖ నుంచి హైదరాబాద్ చేరుకోవచ్చు.నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ జాతీయ రహదారి 162 కిలోమీటర్ల దూరంలో కేవలం 8 చోట్ల మాత్రమే దీనిపై ప్రవేశించడానికి వీలుంది. తెలంగాణాలోని ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ఏపీలో తిరువూరు, జంగారెడ్డిగూడెం, గురవాయిగూడెం, దేవరపల్లి వద్ద మాత్రమే ఈ రహదారిపైకి రావడానికి అనుసంధాన రహదారులు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ పరిధిలో నాలుగు చోట్ల టోల్ ప్లాజాలు, విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. మూడు కిలోమీటర్ల పరిధిలో భూ సేకరణ అంశం కొలిక్కి వస్తే అక్కడ కూడా నిర్మాణం చేపట్టి రహదారిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం దృష్టిని కేంద్రీకరించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖకు ఆదేశాలిచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సర్కార్‌ల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ భేటీకి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్ర హోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావేశంలో అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖకు హోంశాఖ ఆదేశాలిచ్చింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని ఏపీ ప్రభుత్వం అభ్యర్ధించింది.ఈ నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని రెండు సంవత్సరాల్లో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖకు ఆదేశాలు జారీ చేసింది. విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని హోంశాఖ సూచించింది. గతంలో ఆంధ్రప్రదేశ్ లోని వెనకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచనలు చేసింది.

# మార్కెట్లో నాసి విత్తనాల హల్‌చల్

>> ప్యాకెట్‌ను రూ.1800 నుంచి రూ.2000లకు అమ్ముతున్నారు. వీటిపై తమకెలాంటి ఫిర్యాదులు రాలేదని వస్తే చర్యలు తీసుకుంటామని అధికారులే సర్దుబాబు చేసే ప్రయత్నం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కొన్ని హైబ్రీడ్, బ్రాండెడ్ కంపెనీల పత్తి విత్తనాలను కొనుగోలు చేసేందుకు వెళ్తున్న అన్నదాతలకు షరతులు విధిస్తున్నారు. కొంత మేరకు ఇతర కంపెనీల పత్తి విత్తనాలు కొనుగోలు చేస్తేనే ఇస్తామని డీలర్లు షరతులు పెట్టారు. 6 ప్యాకెట్లు బ్రాండెడ్ కంపెనీలవి, మరో 4 సాధారణ పత్తి రకాల ప్యాకెట్లను విక్రయిస్తున్నారు.

విత్తనాలు కొనుగోలు చేసిన అన్నదాతలకు మాత్రం రూ.901కే రసీదు ఇస్తున్నారు. కానీ అధిక ధరలకు అమ్ముతున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఎమ్మార్పీ కంటే రెట్టింపు ధరకు అమ్ముతుండటం గమనార్హం. రాయలసీమ ప్రాంతాల్లోను పత్తి నాసిరకం జోరు అధికంగా ఉంది. తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచి లూజు విత్తనాలు తీసుకొచ్చి విక్రయాలు జరుపుతున్నారు. బహిరంగ మార్కెట్లో పత్తి విత్తన ప్యాకెట్ (450 గ్రాములు) ధర రూ.901 ఉంది.అదే లూజు విత్తనాలు కిలో రూ.1000 నుంచి రూ.1200లు తీసుకుంటున్నారు. కర్నూలు, నందికొట్కూరు, గూడూరు, కల్లూరు, కోసిగి మండలాల పరిధిలో అన్నదాతలు వీటినే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

హాలహర్వి, హుళగుంద ప్రాంతాల్లోని అన్నదాతలు కర్ణాటక రాష్ట్రం బళ్లారి, శిరుగుప్ప ప్రాంతాల్లో పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. అక్కడ ఒక ప్యాకెట్ రూ.680 నుంచి రూ.840కే లభిస్తుండటంతో వాటినే కొనుగోలు చేస్తున్నారు.పల్లెల్లో బహిరంగంగా కిలోల చొప్పున పత్తి విత్తనాలు విక్రయిస్తున్నారు. కానీ అధికారులు ఇప్పటి వరకు ఒక్కచోట కూడా తనిఖీలు చేయకపోవడం విమర్శలు తావిస్తోంది.ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల్లో అధికార, విపక్షాలకు చెందిన కొందరు చోటా,మోటా నాయకులు స్వయంగా రాజకీయాలకతీతంగా ఈ విత్తనాల దందా నిర్వహిస్తున్నారనే విమర్శలున్నాయి.

# తుర్కియేకు భారీ షాక్:

## డెస్టినేషన్ వెడ్డింగ్ మార్కెట్‌కు రూ.770 కోట్ల రాబడి నష్టం

**ఇస్తాంబుల్, మే 17:** పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న తుర్కియేకి భారత్ నుంచి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయులు బాయ్‌కాట్ తుర్కియే పిలుపునిచ్చారు. ఈ ప్రభావం ఆదేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా డెస్టినేషన్ వెడ్డింగ్స్ ద్వారా ఆ దేశం ఆర్జించే ఆదాయంపై తీవ్ర ప్రభావంచూపింది. ఈ పరిణామాల వల్ల టర్కీ దాదాపు 90 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని నష్టపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. కొంతకాలంగా విదేశాల్లో వివాహాలు చేసుకోవాలనుకునే భారతీయ సంపన్నులకు తుర్కియే ఒక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇస్తాంబుల్‌లోని చారిత్రక రాజభవనాలు, అందమైన సముద్ర తీర ప్రాంతాలు నూతన వధూవరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో 2018లో కేవలం 13 భారతీయ జంటలు తుర్కియేలో పెళ్లి చేసుకోగా, గత ఏడాది నాటికి ఈ సంఖ్య ఏకంగా 50కి చేరింది. ప్రముఖ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థ కెస్టోన్ ఉత్సవ్ సీనియర్ ప్రతినిధి నిఖిల్ మహాజన్ మాట్లాడుతూ భారత్ నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం తుర్కియేకి వెళ్లే వారి ద్వారా ఆ దేశ పర్యాటక రంగానికి ఏటా సగటున 140 మిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తోందన్నారు. సాధారణంగా ఒక్కో వివాహానికి సగటున 3 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 25 కోట్లు వరకు ఖర్చవుతుందని, కొన్ని సందర్భాల్లో ఇది 8 మిలియన్ డాలర్లు మన కరెన్సీలో సుమారు రూ. 68 కోట్లు వరకు కూడా ఉంటుందని అక్కడి గణాంకాలు తెలియజేస్తున్నాయి. పెళ్లికి హాజరయ్యే అతిథులు స్థానికంగా పర్యటించడం వల్ల కూడా టర్కీకి అదనపు ఆదాయం సమకూరుతోంది. అయితే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆదేశం బహిరంగంగా మద్దతు ప్రకటించడం భారతీయులతీవ్ర ఆగ్రహానికి కారణమైంది. దీంతో దేశవ్యాప్తంగా బాయ్‌కాట్ తుర్కియే నినాదం ఊపందుకుంది. ఇప్పటికే దాదాపు 2,000 మంది భారతీయ పర్యాటకులు తమ తుర్కియే పర్యటనలను రద్దు చేసుకున్నారు. ఈ ఏడాది ఆదేశంలో వివాహం చేసుకోవడానికి సుమారు 30 భారతీయ జంటలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. కానీ ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో వీరంతా ప్రత్యామ్నాయ వివాహ వేదికలను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనివల్ల తుర్కియే సుమారు 90 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ. 770 కోట్లు ఆదాయాన్ని కోల్పోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నిరసన పర్యాటకం, వివాహాలకే పరిమితం కాలేదు. ఆదేశంతో వ్యాపార సంబంధాలను కూడా భారతీయులు క్రమంగా తగ్గించుకుంటున్నారు. పండ్లు, ఆభరణాల వ్యాపారులు అక్కడినుంచి దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) కూడా తుర్కియే కంపెనీలతో ఎలాంటి వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని పిలుపునిచ్చింది.



శనివారం న్యూఢిల్లీలో మంత్రి లోకేష్ తనయుడు దేవాన్ష్‌ను ఆప్యాయంగా పలుకరిస్తున్న ప్రధాని మోడీ

# ప్రధాని మోడీతో లోకేష్ భేటీ

>> 3,132 కిలోమీటర్ల పాదయాత్ర విశేషాలను ఈ కాఫీ టేబుల్ బుక్ లో పొందుపరిచారు. యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయానికి బాటలు వేసింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రధాన మంత్రి, పుస్తకంపై సంతకం చేసి లోకేష్‌కు మరపురాని జ్ఞాపకంగా అందించారు. ఈ సందర్భంగా లోకేష్ కుటుంబాన్ని ప్రధాని ఆశీర్వదించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని ఆశీస్సులు, మార్గదర్శకత్వం కావాలని లోకేష్ కోరారు. రాష్ట్ర పురోగతికి ప్రధానమంత్రి అందించిన నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండా, జాతీయ భద్రత, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రధానమంత్రి బలమైన నిర్ణయాత్మక నాయకత్వానికి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడంలో ఆంధ్రప్రదేశ్ తమ వంతు సహకారం అందించేందుకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా ప్రధానిని లోకేష్ కోరారు

# మహిళలకు 'వర్క్ ఫ్రం హోం'

>> పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా ముందుకెళ్తున్నాం అన్నారు.ఇటీవలే రాష్ట్రానికి ఆదాయ వనరులను పెంచే దిశలో ఆలోచన చేసామన్నారు. ఏపీలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్'లోనే సీఎం చంద్రబాబుతెలిపారు. రూ.వేలకోట్ల విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంతమని దీనిని విక్రయించడం ద్వారాపెద్దఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు.

# 'సేఫ్‌జోన్'గా తిరుమల ఘాట్‌రోడ్లు!

>> షిమోషి ఆధ్వర్యంలో గ్రేహౌండ్స్ కమాండర్ ఎస్పీ డాక్టర్ గరుడ్‌సుమిత్‌సునీల్, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ అరిఫ్‌హఫీజ్, తిరుపతి జిల్లా ఎస్పీ ,టిటిడి సివిఎస్ఒ వి.హర్షవర్ధన్‌రాజు,తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, డిఎఫ్ఒ వివేక్‌ఆనంద్, వివిధ భద్రత దళ అధికారులు కీలక సమావేశం నిర్వహించారు. తిరుమలలో, తిరుపతిలో భద్రత సిబ్బందికి రసాయన,జీవ, కిరణ,అణు ముప్పులపై శిక్షణ ఇచ్చే ప్రతిపాదనలు చేశారు. ఏపిఎస్‌పి, ఏఆర్, ఎస్‌పిఎఫ్, హోం గార్డులు, సివిల్ పోలీసు,టిటిడి భద్రత సిబ్బంది అన్ని భద్రత దళాలను సమన్వయ పరిచి ప్రతి దళానికి స్టాండింగ్ ఆపరేటింగ్ ప్రొసైటీజర్స్ రూపొందించారు. ఇంకా ఇప్పటికే తిరుమల ఘాట్‌లో అడవివైపు 30అడుగుల వరకు ఫోకస్‌లైట్లు ,500ట్రాఫ్ సిసికెమెరాలు కూడా పని చేస్తున్నాయి. భద్రత విషయంలో ఇంకా పూర్తి స్థాయి అధునాతన సాంకేతిక పరికరాలు ఏర్పాటుతో భక్తులు మరింత ప్రశాంతంగా తిరుమలకు చేరుకుని పూర్తిస్థాయి రక్షణలో దేవదేవుని దర్శనం చేసుకునే వీలుకల్పిస్తున్నారు.

# నీట్ ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే

>> కలిగినపుడు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని వారన్నారు. దీనితో హైకోర్టు ఫలితాలను నిలిపివేయాలని ఆదేశించింది. ఫలితాలు ప్రస్తుతానికి వాయిదా పడ్డాయి. కాగా ఫలి తాల విడుదలకు సంబంధించిన తేదీపై ప్రభుత్వ అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. 2024-25 సంవత్సరానికి దేశవ్యాప్తంగా ఉన్న వైద్యకళాశాలల్లోప్రవేశాలకోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మే 4న పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు 23 లక్షలమంది దరఖాస్తుచేసుకోగా 20.8 లక్షలమంది పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షల ఫలితాలను వెల్లడించాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 18-05-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
పంచమి ఉ.5.57
ఉత్తరాషాఢ సా.6.49
వర్జ్యం రా.10.55-12.33
దు.సా.4.45-5.37
శుభసమయం :ఉ.7.30-8.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:**వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. వస్తులాభం. దైవదర్శనాలు.

**వృషభం:**నూతన ఉద్యోగయోగం. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట చెందుతారు. బంధువులను కలుస్తారు.

**కర్కాటకం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణ బాధలు తప్పవు. వాహనసౌఖ్యం.

**సింహం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**కన్య :** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. దూర ప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**తుల:** కుటుంబంలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టినా అధిగమించి ముందుకు సాగుతారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** దూరపు బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** పాత మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. నూతన వస్తు, వస్త్రాల లాభాలు పొందుతారు.

**కుంభం:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-05Pg3exHMNWJQER.qxd:18-05Pg3exHMNWJQER.qxd 1/1/02 6:10 AM Page 1



## మెగా డీఎస్సీకి రాష్ట్ర వ్యాప్తంగా 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీకి రాష్ట్రవ్యాప్తంగా 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. దరఖాస్తుల గడువు ఈ నెల 15 అర్ధరాత్రితో ముగిసింది. దాంతో అన్ని పోస్టులకు కలిపి 5,77,417 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా 39,997 మంది అభ్యర్థులు ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి దరఖాస్తు చేయగా అత్యల్పంగా కడప జిల్లా నుంచి 15,812 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 7,159 మంది దరఖాస్తు చేశారు. ఈ నెల 30 నుంచి హాల్‌టికెట్ల జారీకి పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈ మెగా డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జూన్ 6వ నుంచి జులై 6వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

## రెండ్రోజుల పాటు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే,మే 17,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వేలో జరుగుతున్న రైల్వే నిర్వహణ పనుల కారణంగా రెండ్రోజుల పాటు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఆది, సోమవారాల్లో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో తిరిగే 30రైలు సర్వీసులతో పాటు జంట నగరాల్లో తిరిగే 13ఎంఎంటిఎస్ రైలు సర్వీసులను, హైదరాబాద్ డివిజన్‌లో తిరిగే 10రైలు సర్వీసులను, విజయవాడ డివిజన్‌లో తిరిగే 8రైలు సర్వీసులను, నాందేడ్ డివిజన్‌లో తిరిగే 6రైలు సర్వీసులను కలిపి మొత్తం 67రైలు సర్వీసులను ఆది,సోమ వారాల్లో రద్దు చేశారు.



## తిరుమల మఠాల్లో భద్రతపై నిశిత తనిఖీలు

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూ కాశ్మీర్‌లో గతంలో జరిగిన ఉగ్రదాడితో ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో పోలీసు వర్గాలు భద్రతను కట్టుదిట్టంచేస్తున్నాయి. ఇందులో భాగంగా తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌తోబాటు తిరుమల లోని మఠాలు, గోగర్భమ్‌డ్యామ్‌వద్ద మఠాలను శనివారం ఉదయం తిరుమల పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది, బాంబుడిస్పోజల్ టీమ్, పోలీసుజాగిలాలతో తనిఖీలు చేశారు. మఠాల్లోని గదుల్లో ఉన్న భక్తులు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, శ్రీవారి దర్శనం టిక్కెట్లు ,ఆధార్‌కార్డులు పూర్తిస్థాయిలో తనిఖీ చేసి వారికి భద్రతకు సంబంధించి,అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు పై అవగాహన కల్పించారు. తిరుమలలో ఇప్పటికే భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. టిటిడి సివిఎస్ఒ హార్షవర్ధన్‌రాజు ఆదేశాలతో శనివారం ఉదయం ఆయా ప్రాంతాల్లో అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజయకుమార్, రాముడు, విజిలెన్స్ సిబ్బంది భక్తులను ,వారి ఆధార్‌కార్డులను, దర్శన టిక్కెట్లను తనిఖీ చేశారు. ఇదివరకే అలిపిరి వద్దనుండే భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు తిరుమలకొండపై డేగకళ్ళతో పహారాకాస్తున్నారు. ఆలయం పరిసరాలు, ఆలయ మాఢవీధులుల్లో పోలీసులు, విజిలెన్స్ నిఘాతో బాటు ఆక్టోపస్ బలగాలు మొహరించి పర్యవేక్షిస్తున్నారు.

# దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు సెల్యూట్,

### మన సైనికులకు అండగా ఉందాం

### - రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్



అనంతపురంలో నిర్వహిస్తున్న తిరంగ ర్యాలీ, పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు

**అనంతపురము, మే 17 ప్రభాతవార్త బ్యూరో** భారతదేశ సైనికుల శక్తి సామర్ధ్యాలకు బాసటగా నిలుద్దామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంతో మన సైనికులు ఉగ్రవాదులను మట్టుపెట్టారని, మన సైనికులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రులు పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తెలుపుతూ తిరంగా యాత్ర నిర్వహించారు. శనివారం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్ మీదుగా.. సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు నిర్వహించిన తిరంగా యాత్రను రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, వై.సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. మంత్రులతో పాటు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివనారాయన్ శర్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, తదితరులు పాల్గొన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. సరిహద్దుల్లో ప్రాణాలను అడ్డేసి నిలిచిన సైనికులకు, సైనిక శక్తి సామర్ధ్యాలకు బాసటగా నిలుస్తూ దేశం మొత్తం మీద జరుగుతున్నటువంటి తిరంగా యాత్రలో భాగంగా ఈరోజు నా అనంతపురం జిల్లాలో హాజరైన వేలాదిమందికి హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతున్నామన్నారు. దేశం ఒక్కటే అన్నటు వంటిది మన గుండెచప్పుడని ఈ రోజు అర్థం అవుతుందన్నారు. ఇంత ఉదయాన్నే వేలమంది ఇక్కడ హాజర య్యారంటే దేశభక్తి ప్రతి గుండె చప్పుడుగా మారింది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరంలేదన్నారు. మొన్నటి దాకా సైన్యంలో పనిచేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా వాసి అయిన ఎం.మురళినాయక్ ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందని, వారు మన రక్షణ కోసం చేసినటువంటి త్యాగాలకు బాసటగా నిలవాలన్నారు. త్రివిధ దళాలకు సంబంధించిన సైన్యానికి మద్దతుగా ఈ దేశం మీ వెనకాలే ఉందని, దేశం కోసం మీరు చేస్తున్న త్యాగాలకు దేశం గుర్తిస్తుందని మేము మీకోసం సెల్యూట్ చేస్తున్నామన్నారు.

## అభయా యాప్ ద్వారా రోగులకు వైద్యసేవలు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆస్పత్రులకు వెళ్ళే అవకాశంలేకుండానే అత్యావసర సమయాల్లో వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేకమైన యాప్ అందుబాటులోకి వచ్చింది.ప్రభుత్వాసుపత్రులకు వెళ్ళినపుడు గతంలో రోగికి ఉన్న అనారోగ్య సమస్యలను వైద్యులు అడిగి తెలుసు కుం టుంటారు. దీని కోసం మనం పాత రికార్డులు తీసుకెళ్తుంటాం. ఒక్కోసారి అవి కనిపించకపోతే ఇబ్బందే. ఇప్పుడు ఆ అవసరం లేకుండా రోగి ఆరోగ్య చరిత్ర డిజిటలీకరణ చేస్తున్నారు. దీవల్ల సమయంతో పాటు వైద్య పరీక్షల ఖర్చులు తగ్గనున్నాయి. ప్రస్తుతం నమోదు ప్రక్రియ జరుగుతోంది.రోజుకి 50కి తక్కువ కాకుండా: ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. రోజుకు 50 మంది రోగుల వివరాలు చొప్పున ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషనరీ(ఏబీడీఎం) యాప్‌లో నమోదు చేస్తున్నారు. దీని కోసం ఒక్కో ఆస్పత్రిలో ఒక్కో వ్యక్తిని నియమించారు. రోగి ఆధార్‌కార్డుకు అనుసంధానమైన చరవాణి సంఖ్య నమోదు చేసి,14 అంకెలతో ఉన్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య డిజిటల్ కార్డు జారీ చేస్తున్నారు.సెల్‌ఫోన్‌లో యాప్‌ను పెట్టుకునే అవకాశం కల్పించారు.

వైద్య సిబ్బంది రోగి ఆరోగ్య చరిత్ర ఏబీడీఎం యాప్‌లో నమోదు చేశాక రోగుల స్మార్ట్‌ఫోన్‌లోనే వారితోనే అభాయాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. ఈ యాప్ కలిగిన రోగి,

ఓపీ కేంద్రం వద్ద క్యూలైన్‌లో నిల్చోవాల్సిన అవసరం లేదు. ఓపీ చీటీలు ఇచ్చే చోట క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఏర్పాటు చేశారు. చరవాణిలో ఉన్న యాప్ సాయంతో స్కాన్ చేయగానే కొన్ని వివరాలు నమోదు చేయనమి చూపిస్తుంది. ఆ విధంగా నమోదు చేస్తే ఓపీ నెంబరు వస్తుంది. ఇందులోనే రోగికి అవసరమైన వైద్యుడి వివరాలు కూడ కనిపిస్తాయి.

దాని ఆధారంగా వైద్యుడిని సంప్రదిస్తే చాలు వైద్యసేవలు సులువుగా పొందవచ్చు.

## రూపాయికే సారవంతమైన మట్టి

### -రైతుల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రసాయన ఎరువుల వాడకంతో చప్పగా ఉన్న నేలలను సారవంతంగా మార్చుకోడానికి బహుళత ప్రయోజనాలను సర్కార్ కల్పిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వంత గ్రామాల పరిసరాల్లో ఉన్న చెరువు,జలాశయాల్లో మట్టిని పొలాల్లోకి తీసుకెళ్ళడానికి సర్కార్ అనుమతినిచ్చింది. మట్టిని పొలాల్లో కలపడం వల్ల పంట దిగుబడి రెట్టింపు స్థాయిలో వస్తుందన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా మోతాదుకు మించి వాడుతున్న రసాయన మందులు, ఎరువులకు చెక్ పెట్టడానికి ఇదొక మంచి సదుపాయంగా ప్రభుత్వం తెలిపింది. మీటర్ లోతు దాకా: చెరువు,జలాశయాల్లోని ఒండ్రు మట్టిని అన్నదాతలు తమ పొలాల్లో తీసుకెళ్ళడానికి కూటమి ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎక్కడికక్కడ జలవరనురల శాక (ఎంఐ) డివిజన్ల ఈఈలకు అర్జీ చేసుకోవాలి.నిర్దేశిత ప్రాంతాల్లోని జలాశయాలు, చెరువు పరిస్థితిని బట్టి అనుమతిస్తారు. క్యూబిక్ మీటర్ ఒండ్రు మట్టిని తవ్వుకొని తీసుకెళ్ళడానికి రూపాయి చెల్లించాలి.,ఎప్పటికప్పుడు మట్టిని తీసుకెళ్ళాలి. గుట్టగా ఉంచకూడదు. ఒక మీటర్ లోతు దాకా మాత్రమే తవ్వుకోవాలి. జలాశయం/చెరువు కట్ట పక్కనే త్వకూడదని అధికారులు పేర్కొన్నారు. మండలాల ఏఈల ద్వారా ఈఈలకు ధరఖాస్తు చేసుకుంటే సత్తరమే అనుమతిస్తామని చెప్పారు.



## ఐ ఫోన్‌లోనూ ఎస్పీడిసిఎల్ మొబైల్‌యాప్

**తిరుపతి,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుజిల్లాల పరిధిలోని ఎస్‌పిడిసిఎల్ వినియోగదారుల సౌకర్యార్థం ఐఫోన్‌లో మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ వ్యవస్థ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. గతంలో ఆండ్రాయిడ్ మొబైల్స్‌లో మాత్రమే ఎస్‌పిడిసిఎల్ యాప్ వినియోగదారులకు అందుబాటులో ఉండేదన్నారు. అయితే యాపిల్ ఐఫోన్ వినియోగదారులకు కూడా యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంస్థ ఐటి విభాగం ఆధ్వర్యంలో ఇన్వెన్సిస్ సహకారంతో యాపిల్ ఐఓఎస్ మొబైల్‌యాప్‌ను రూపొందించామని వివరించారు. ఈ యాప్ ద్వారా ఇకపై యాపిల్ ఐఫోన్ వినియోగదారులు కూడా ఎస్‌పిడిసిఎల్ మొబైల్ యాప్‌సేవలను పొందవచ్చని సిఎండి తెలిపారు. వినియోగదారులు ఈ యాప్‌ను యాపిల్‌స్టోర్‌నుండి గానీ ఏపిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. యాండ్రాయిడ్ యాప్ తరహాలోనే ఐఓన్ మొబైల్ యాప్‌లో కూడా సర్వీస్ నంబర్ నమోదు/తొలగింపు ,విద్యుత్ బిల్లు చెల్లింపు, మొబైల్ నంబర్ అనుసంధానం, చెల్లింపుల వివరాలు, వినియోగదారుని వివరాలు ,బిల్లు గణింపు తదితర సేవలు వినియోగించుకోవచ్చన్నారు.

## బెజవాడలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీ మోసం

### - నిరుద్యోగుల నుండి లక్ష రూపాయలు దోచేసిన కేటుగాళ్లు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగులకు ఉద్యోగం పేరుతో తెలివిగా ఎర వేసి, దండిగా దోచుకుని పరాయ్యారు,బెజవాడలో ఉద్యోగాలిప్పిస్తామని లక్షల రూపాయలు దోచేశారు. .ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలను ఇస్తామనే పేరుతో విజయవాడ మొగల్రాజపురం లోని నాగరాజు ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ సంస్థ మోసం చేసింది.ఒక్కొక్కరి వద్ద రూ.రెండు లక్షల నుండి రూ.మూడు లక్షల వరకు వసూలు చేసి బోర్డు తిప్పేశ్వారు నాగరాజు ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ సంస్థ నిర్వాహకులు.,...మాచవరం పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చినా న్యాయం జరగలేదని విజయవాడ పోలీసు కమీషనర్‌ను కలిసేందుకు వెళ్ళారు భాధితులు.రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది భాధితులు ఉన్నారని అంటున్నారు భాధిత నిరుద్యోగులు.ఫిర్యాదు చేసి నెలరోజుల గడిచినా ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదని భాధితులు ఆరోపిస్తున్నారు. సంస్థ ప్రతినిధులు నాగరాజు అండ్ అండ్ హెచ్‌ఆర్ శిరీషను అరెస్ట్ చేయకుంబా మాచవరం పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.మోసపోయిన వాళ్ళందరూ ఒకేసారి వచ్చి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోయారు. వారిపై చర్యలు తీసుకునే సరికి పది సంవత్సరాలైనా సమయం పట్టవచ్చు అని హేళనగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. దీంతో...చేసేది లేక విజయవాడ సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళిన భాధితులు తమకు న్యాయం చేయాలని సీపీ రాజశేఖర్ బాబు వేడుకుంటున్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు రక్షణ పనులకు రు.25.65 కోట్లతో టెండర్లు



**రాజంపేట అర్బన్, మే17 ప్రభాతవార్త** జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్ డి ఎస్ ఎ) హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు శ్రీశైలం ప్రాజెక్టు రక్షణ పనులపై దృష్టి సారించింది. శ్రీశైలం ప్రాజెక్టు సమగ్రతకే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించిన తర్వాత జలవనరుల శాఖ స్పందించి వెంటనే రక్షణ పనులు ఈ సీజన్లోనే చేపట్టేందుకు 25.65 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శనివారం రక్షణ పనులు చేపట్టేందుకు టెండర్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద ఉధృతి ఏటా పెరుగుతుండడంతో డ్యామ్ రక్షణకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి అనివార్యమని ఇప్పటికే నిపుణులు హెచ్చరించారు. ఈ హెచ్చరికల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం డ్యాన్స్ సేఫ్టీ అథారిటీ కి ఓ లేఖ రాసింది. శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించి సలహాలు, నివేదిక ఇవ్వాలని కోరింది. ఈ మేరకు ఎన్ డి ఎస్ ఏ చైర్మన్ అనిల్ జైన్ గత నెల 29న శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించారు. కేంద్ర జల సంఘం (సి డబ్ల్యూ సి) సహాయాన్ని కూడా తీసుకొని డ్యామ్ రక్షణకు తీసుకోవాల్సిన చర్యలను ఎన్డిఎస్ఏ సిఫార్సు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం దిగువ కుడిగట్టు పటిష్టపరిచేందుకు నిర్ణయం తీసుకుంది. అలాగే 780 అడుగుల నుంచి 550 అడుగుల వరకు కూడా అప్రోచ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు 20.93 కోట్లతో టెండర్లను పిలిచారు. అలాగే కుడి, ఎడమ కొండగట్టులకు 904 అడుగుల పైన గల భాగంలో షాట్ క్రీటింగ్ చేపట్టాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు 4. 72 కోట్లు కేటాయించారు. ఈ మేరకు ఈ రెండు పనులకు టెండర్లను ఆహ్వానిస్తూ శ్రీశైలం ప్రాజెక్టు ఎస్.ఇ. టెండర్ ఉత్తర్వులు జారీ చేశారు. టెండర్లు దాఖలు చేసేందుకు జూన్ 2 చివరి గడువుగా పేర్కొన్నారు.

## పోలవరంపై కేంద్రానిది సవతి తల్లి ప్రేమ - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,మే 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఉద్ధరిస్తున్నామని చెప్తున్నవన్నీ పచ్చి అబద్ధాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆరోపించారు.రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరంలో జీవం తీసి కుట్రపూరితంగా జీరో చేశారన్నారు."ఎక్స్" వేదికగా ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఎత్తు 45.7 మీటర్ల నుంచి 41.15కు తగ్గించి విధ్వంసం చేశారు. నీటి నిల్వ సామర్థం 119.4 గిలీదిలకు కుదించి బహుళార్థ సాధక ప్రాజెక్టు కాస్త బ్యారేజీగా మార్చారు. ఆర్అర్ ప్యాకేజీని ఎగ్గొట్టేందుకు పోలవరాన్ని మొత్తంగా చంపేశారు. కేవలం రూ.22వేల కోట్ల మిగులు కోసం రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీ ఘోరంగా దెబ్బతీస్తుంది. గ్రావిటీ బేస్డ్ ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించి ఎత్తిపోతల పథకంగా మారుస్తున్నారు. 41.15 మీటర్ల ఎత్తులో నీటిని నిల్వ చేస్తే కుడి, ఎడమ కాలువలకు సహజంగా నీరు పారదనే నిపుణుల హెచ్చరికలు బేఖాతర్ చేస్తున్నారు. ఎత్తు తగ్గింపుతో ప్రాజెక్టుకు తీవ్ర నష్టం జరుగుతుంటే కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా మోడీ గారి ప్రయోజనాలే మిన్న అన్నారు. నీటి నిల్వ ఎత్తు తగ్గింపుపై చంద్రబాబు గారి తీరు చూస్తుంటే "జంకు లేని బొంకు తత్వం" అన్నట్లు ఉంది. బనకచర్ల మీదున్న ప్రేమ బాబు గారికి పోలవరం మీద లేదు. అనుసంధానం అనుమతుల మీద పెట్టిన శ్రద్ధ .. పోలవరానికి పూర్తిస్థాయి నిధుల సాధన మీద పెట్టడం లేదు.పార్లమెంట్ వేదికగా 41.15 మీటర్ల నీటి నిల్వ ఎత్తు వరకే నిధులు పరిమితం చేస్తామని బీజేపీ చెబుతుంటే నిలదీసే దమ్ము కూటమిలోని టీడీపీ, జనసేన సభ్యులకు లేదు. పోలవరానికి శుభవార్త చెప్తామంటూ ఈ నెల 28న సమీక్ష చేస్తున్న ప్రధాని మోడీకి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జాతీయ ప్రాజెక్టుగా పోలవరం బాధ్యత పూర్తిగా కేంద్రానిదే. ప్రాజెక్ట్ నిర్మాణంలో ఫేజ్ 1, ఫేజ్ 2లు మాకొద్దు అన్నారు. మొదటి దీశీ ప్రకారం నీటి నిల్వ సామర్థం 45.7 మీటర్ల ఎత్తుకు ప్రాజెక్ట్ నిర్మాణం ఇప్పుడు జరగాల్సిందే. ప్రాజెక్ట్ గరిష్ఠ నీటిమట్టం 194.6 టీఎంసీలుగా ఉండాల్సిందేనన్నారు. పోలవరం ద్వారా 30 లక్షల ఎకరాలకు సాగునీరు, 28.50లక్షల మందికి తాగునీరు ఇవ్వాల్సిందే. 45.7 మీటర్ల ఎత్తు ప్రకారం ఆర్ ఆర్ ప్యాకేజీలో మిగిలిన 94వేల కుటుంబాలకు 100శాతం పరిహారం ఇవ్వాలన్నారు. మీ స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, పోలవరం ప్రయోజనాలను కాపాడాలని రాష్ట్ర ప్రజలు, రైతాంగం పక్షాన చేతులు జోడించి వేడుకుంటున్నామన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల పరిశుభ్రత మనందరి బాధ్యత

### - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రం తిరుమల పరిశుభ్రత మనందరిపై ఉందని, ఇక్కడకు వచ్చే యాత్రికులు కూడా స్వచ్ఛతిరుమలకు సహకరించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. తిరుమల క్షేత్రానికి లక్షమంది భక్తులు వస్తున్నారని, పరిశుభ్రత కాపాడుకోవాల్సిన అవసరం స్థానికులపై కూడా ఉందన్నారు.స్వచ్ఛతకు తిలోదకాలు ఇవ్వకుండా భక్తులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలన్నారు.వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకుని భక్తులకు దుకాణాల వద్ద మంచినీరు అందించి పరోపకారం చేయాలన్నారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం ఉదయం తిరుమలలోని బాలాజీనగర్‌లో స్వచ్ఛతిరుమల కార్యక్రమం చేపట్టారు. డిప్యూటీ ఇఒ సోమన్‌నారాయణన్,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆరోగ్యఅధికారి మధుసూదన్,విఎస్ఒ సురేంద్ర,ఆరోగ్యవిభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సుల కోసం తిరుమలలో కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి శనివారం మధ్యాహ్నం తిరుమలకు చేరుకున్నారు. పద్మావతివిశ్రాంతి భవనం సముదాయం లోని శ్రీకృష్ణ అతిధిగృహం వద్ద కేంద్రమంత్రికి డిప్యూటీ ఇఒ (ఆర్1)భాస్కర్, ఓఎస్‌డి సత్రానాయక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేసి ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకుంటారు.

## శ్రీవారి దర్శనంతో ఆనందం:మహారాష్ట్ర మంత్రి రాధాకృష్ణ



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని మహారాష్ట్ర మంత్రి రాధాకృష్ణ తెలిపారు.తిరుమలలో భక్తులకు దర్శన ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు సంతోషంగా స్వామివారిని దర్శనం చేసుకోగలుగుతున్నారన్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబంతో కలిసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవాణి ట్రస్ట్ నిధులతో పక్కాగా ఆలయాల నిర్వహణ

### - నిరాదరణకు గురైన ఆలయాల్లో ధూపదీపనైవేద్యాలకు సహకారం :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,మే 17 ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా జనబాహుళ్యంలోనికి తీసుకెళ్ళేందుకు ఆలయాల నిర్మాణాలు పక్కాగా నిర్వహించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు దోహదపడుతాయని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. నిరాదరణకు గురైన ఆలయాల ధూపదీపనైవేద్యాల నిర్వహణకు ప్రణాళికలు,వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాల నిర్వహణకోసం ప్రత్యేకంగా యంత్రాంగాన్ని రూపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం సాయంత్రం టిటిడి పరిపాలనభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ. సిఇ సత్యనారాయణతో కలసి ఇఒ శ్యామలరావు సమీక్షించారు. శ్రీవాణి ట్రస్ట్‌లో ప్రస్తుతం ఉన్న నిబంధనలను పున:సమీక్షించుకుని మరింత మెరుగ్గా, పారదర్శకంగా ఉండేలా ప్రణాళికలు తయారుచేయాలని ఇఒ ఆదేశించారు. సనాతనధర్మాన్ని జనంలోకి తీసుకెళ్ళేందుకు ఆలయాల నిర్మాణాలు పునాదుల్లాంటివని, ఆలయాల నిర్మాణాలతో దైవచింతన,ఆధ్యాత్మికత, సేవాభావం సమభావంతో మానవ సంబంధాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే సమరసత సేవాఫౌండేషన్, దేవాదాయశాఖ సంయుక్తంగా నిర్మితమవుతున్న ఆలయాల ప్రస్తుత స్థితి, జీర్ణోద్ధారణ పనులు ఏ దశలో ఉన్నాయో నివేదిక తయారుచేయాలన్నారు. ఆలయాల నిర్మాణం జరుగుతున్నపుడు, పూర్తయిన తరువాత ఆలయాల నిర్వహణను టిటిడి తరచూ తనిఖీలు చేపట్టాలని ఇఒ సూచించారు.


## వేసవిసెలవులు.. వారాంతం - భక్తులతో కొండ కిటకిట

### - వెంకన్న సర్వదర్శనానికి 20గంటలు



**తిరుమల,మే 17 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వేసవి సెలవులు.. ఆపై వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో శనివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 18గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఐదుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. అసలే వేసవిసెలవులు....ఆపై తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటుండటంతో తిరుమల కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు రావడం పరిపాటి.

## తిరుమలను పలకరించిన 'నైరుతి' - మోస్తరు వర్షంతో భక్తులకు ఉపశమనం



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతిరుతుపవనాలు సకాలంలో ప్రభావం చూపడంతో శనివారం సాయంత్రం కొంతసమయం మోస్తరుగా వర్షం కురిసింది. మధ్యాహ్నం ఆకాశం మేఘావృతమై చల్లటిగాలులు వీచినా సాయంత్రం 4.30గంటల ప్రాంతంలో వర్షం మొదలైంది. బలమైన గాలులు, వర్షంతో తిరుమలకొండ సేదదీరింది. వేసవిలో ఎండవేడికి తట్టుకోలేని భక్తులకు కాస్త వర్షం ఉపశమనం కలిగించింది.

ఇటీవల మాజీ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వం ధాన్యంసేకరణలో వైఫల్యాన్ని ఎండ గడుతున్నారు. రైతులు చనిపోతుంటే పట్టించుకోకుండా అందాల పోటీల మీద రివ్యూలు పెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి తీరు.. రోమ్ నగరం తగులబడుతుంటే నీరో చక్రవర్తిఫిడేల్ వాయించినట్టుగా ఉన్నదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో వచ్చే పదిరోజుల్లో నైరుతి రుతు పవనాలు ప్రవేశించనున్నాయి. రైతులు సాగు స్నాహాలు చేసుకోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపు కాస్తున్నారు. ధాన్యం ఎప్పుడు మిల్లుకు తరలిస్తారో కొందరు ఎదురు చూస్తుంటే, మరికొందరు నగదు ఎప్పుడు బ్యాంకు ఖాతాలో చేరుతుందో అని ఎదురు చూస్తున్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన దొడ్డు,సన్నరకం ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతు ధరకు మొత్తంరూ.3328.36 కోట్లు రైతులకు చెల్లించలేదు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే చెల్లిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉంది. పౌర సరఫరాల సంస్థకు చెందిన ఓపీఎంఎస్ సాఫ్ట్వేర్ పోర్టల్లో ధాన్యం కొనుగోళ్ల వివరాలు నమోదు చేశాకే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయి. ఇంకా తెలంగాణలో 19 లక్ష మె.ట.పైగా వివరాల నమోదు చేయాల్సి ఉంది.సివిల్ సప్లయ్ సన్నాలకు చెల్లించాల్సిన బోనస్ బకాయిలు ఖరీఫ్‌కు చెందినవి రూ.250 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. రబీ సీజన్ సన్నాలకు సంబంధించి రూ.767కోట్ల బోనస్ చెల్లింపులు ఇంకా చేపట్టలేదు. ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లో కనీస వసతులు లేక వడదెబ్బతో ధాన్యం రాశులపైనే రైతులు ప్రాణాలు వదులుతున్నా రని, ఇవి ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగిన హత్యలేనని, రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని హరీష్ డిమాండ్ చేశారు. చనిపోయిన రైతు కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ బిఆర్ఎస్ డిమాండ్ చేస్తే రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది.

# మబ్బులు ముసురుతున్నా రైతుకు వెతలే!

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

'నాదని భూమిని నమ్మేవాడికి నాగలిపట్టి దున్నేవాడికి ఉన్నది ఎంతో సంతృప్తి ఉందిరా సుఖ సంపత్తి' -1971లో వచ్చిన రైతుబిడ్డ సినిమాలో కొసరాజు రాసిన పాటకు భిన్నంగా ప్రపంచీకరణతో వచ్చిన మార్పులతో రైతుబతుకు తల్లకిందై 'అన్నదాత జీవితమల్లా అశాంతేరా' అని పాడుకొనేలా తయారైంది. ప్రకృతి ప్రకోపంతో ఓవైపు తెలంగాణ రైతు తల్లడిల్లుతుంటే మరోపై ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులు తాలు, తరుగు, చేట, సడెం అంటూ కొల్లగొడుతున్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతుక్వింటాకు 10కిలోల తరుగుతీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నారు. ముగిసిన వ్యవసాయ సంవత్సరంలో ఖరీఫ్, రబీ సీజన్‌లు కలిపి రైతుల నుంచి రూ.6283 కోట్లు మార్కెట్‌లో దళారులు దోచుకున్నారు. రబీ సీజన్‌లోనే ఇప్పటి వరకు 13లక్షల టన్నుల ధాన్యం తరుగు, తాలు రూపంలో దళారుల గిడ్డంగుల్లోకి చేరుతోన్నది. టన్ను ధాన్యానికి 22వేల చొప్పున ధర కడితే సుమారు రూ.2860 కోట్లు. ఈ సీజన్ రైతు కష్టాన్ని దోచుకున్నారు. ఖరీఫ్,రబీ సీజన్‌లో 281లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి తెలంగాణలో జరిగింది. యాసంగి సీజన్‌లోనే 127లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కాగా అందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాలకు విక్రయానికి వస్తాయని అంచనా వేశారు. శుక్రవారం నాటికి 44.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 40కిలోల గన్నీ బ్యాగు 850 గ్రాముల బరువు వుంటుంది. ధాన్యం తూకం వేసేప్పుడు 40.850 గ్రామలు మాత్రమే తూకం వేయాలి. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తాలు, తేమ అంటూ పేచిపెడుతూ నాలుగున్నర కిలోలు అధికంగా తూకం వేస్తున్నారు. క్వింటాల్‌కు పది కిలోలు తరుగు దళారుల జేబుల్లో నింపుకొంటుంటే రైతు కళ్లలో కన్నీళ్లు నింపుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ధాన్యం సేకరణలో కూడా జాప్యం జరుగుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఇద్దరు మహిళా రైతులతో పాటు పదకొండు మంది రైతులు ఎండదెబ్బతో మృతి చెందారు. ఒక రైతు తాను అమ్మకాని తీసుకొచ్చిన వరిధాన్యం కుప్పపైనే మృతి చెందిన హృదయవిదారకమైన దృశ్యం ఈ రబీసీజన్‌లో ఆవిష్కృతమైంది. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్లకు చెందిన ఎండీ యాకూబ్ 38 రోజుల క్రితం వరి కోసి గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు పోశాడు. పూర్తిస్థాయిలో ఆరబెట్టిన తరువాత తేమశాతం వచ్చినా తన వడ్లు కాంటాలు పెట్టకుండా తాత్సారం చేస్తుండటంతో సోమవారం ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యా



యత్నం చేశాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్మడానికి అన్నదాతలు ఆపసోపాలు పడుతున్నారు.సాయంత్రం ఆకాశం మేఘావృతం వుతుండటంతోపాటు కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ల కొరత ఉండటంతో ధాన్యం తడిసిపోతుందని అన్నదాత ఆందోళన చెందుతున్నారు. దాదాపు 60 శాతం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు దుబాటులో లేవు. కేంద్రాలకు ఊహించిన దానికంటే ఎక్కువ ధాన్యం రావడంతో జాప్యం భగుతోంది. దీనికితోడు తేమ పేరుతో కేంద్రాల నిర్వాహకులు అధిక తూకం వేస్తుండటంతో కర్షకులు నష్టపోతున్నారు. తెలంగాణలో ఆర్థిక సంక్షోభం పెరిగిపోతుండటంతో అనంతకోటి దరిద్రాలకు శతకోటి ఉపాయాలు అన్నట్లుధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దొంగలు కూడా పెరిగిపోతున్నారు. రాళ్లతో రైతులపై దాడులు చేసి ధాన్యం ఎత్తుకుపోయే ముఠా కూడా ఇటీవల తయారైంది. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొందరు తమ అక్రమార్జనకు అనువుగా మలచుకుంటున్నారు. అరికట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించటంతో అన్నదాతలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు వర్షానికి తడవకుండా కాపాడుకోవడానికి వారు నానా తంటాలు పడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి కుటుంబ సభ్యులందరూ శ్రమిస్తున్నారు. తెలంగాణలో యాసంగిలో 54.89లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 8381ఇందిరా క్రాంతి, పీఏసీఎస్. మార్కెట్యార్డు, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దొడ్డురకం ధాన్యం క్వింటాలుకు రూ.2,320,సన్నరకానికి రూ.2,320, బోనస్ రూ.500లను ప్రభుత్వం ప్రకటించింది. వరికోతలు పూర్తిచేసి నెలరోజులు గడిచింది. 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రబీలో పంట దిగుబడిగా వస్తుందనీ అంచనా వేయగా 100లక్షల మెట్రిక్ టన్నులలోపే దిగుబడి అయింది 70లక్షల మె.ట ధాన్యం కొంటామనీ ప్రభుత్వం ప్రకటించినా కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు లేక తేమ యంత్రాలు పనిచేయక అకాల వర్షంతో కొనుగోళ్లు జాప్యం చేయడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయి. తూకాల్లో జాప్యం, లారీల కొరత రైతులకు తీవ్ర మానసిక ఇబ్బందిగా మారింది. అకాల వర్షాలతో పలుకొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దవుతోంది. భారీ ఈదురుగాలు లకు టార్పాలిన్లు ఎగిరిపోతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో దోపిడి మాత్రం ఆగడంలేదు. తుంగతుర్తి మండలంలోని కేంద్రాల నిర్వాహకులు కొందరు రైతుల నుంచి వంద బస్తాలకు ఒక డబ్బా, ఆపైన బస్తాలకు బస్తా వడ్లు వసూలు చేస్తున్నారు. తామేమీ తక్కువ కాదన్నట్లు హమాలీలు కూడా అదనంగా వడ్లుకాదంటే నగదు వసూలు చేస్తున్నారు.వాస్తవానికి ధాన్యం బస్తా 41కిలోలు తూకం వేయాల్సి ఉండగా 41,200 కిలోలు తూకం వేస్తున్నారు. ఈ లెక్కన క్వింటాకు అరకిలో దగాచేస్తున్నారు. దీనికితోడు లారీ డ్రైవర్ మామూలు పేరుతో బస్తా ఒక్కంటికి రూ.2చొప్పున వసూలు చేస్తున్నారు. నిర్వాహకులు ఇప్పటికే ఒక్కో కేంద్రం నుంచి 30 క్వింటాళ్ల వరకు రైతుల పేరునలారీల్లో తరలించినట్లు తెలుస్తోంది. కొనుగోళ్లు పూర్తయ్యే నాటికి నిర్వాహకులు, హమాలీలు కలిసి ఇంకెంత సమకూర్చుకుంటారోనని రైతులు వాపోతున్నారు.ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, నేలకొండపల్లి, వైరా, తల్లాడ, ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, వేంసూర్ మండలాల్లో నిజామాబాద్ జిల్లా లోని ధర్పల్లి.ఇందల్వాయి, నందిపేట,రెంజల్ మండలాల్లో రైతుల నుంచి లారీ డ్రైవర్లు డబ్బులు వసూలు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో లింగంపల్లి, నిజాంసాగర్ తదితర మండలాల్లోనూ ఇదే సమస్య. మహబూబా బాద్ జిల్లాలోని పెద్దవంగర, నర్సింహుల పేట, ఇనుగుర్తి మండలాల్లోని కొన్ని సహకార సంఘాల కొనుగోలు కేంద్రాలు, మరికొన్ని ఐకేపీ కేంద్రాల వద్ద ఎంతో కొంత ఇవ్వకపోతే ధాన్యం తరలించడం లేదని రైతులు వాపోతున్నారు.వరంగల్ జిల్లాలో బస్తాకు ఇంత అని కాకుండా ధాన్యం అమ్మిన రైతు నుంచి రూ.300వసూలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాయలేని పరిస్థితుల్లో డబ్బులు ఇవ్వక తప్పటంలేదని రైతులు వాపోతున్నారు. తూకం వేసిన ధాన్యం మిల్లుకు చేరేవరకు వారం పదిరోజుల అవుతుండటంతో ఎండిపోయి బరువు తగ్గుతోందని బరువుతగ్గిందని కోత పెడుతున్నారని రైతుల అంటున్నారు. లారీ డ్రైవరు కూడా బస్తాకు రూ.2 చొప్పున ఎన్ని బస్తాలుతెస్తే అన్ని రూపాయలు ముడుపులు చెల్లించుకుంటున్నారు రైతులు. కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్న ఈక్రమంలో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిల్లు వద్ద క్వింటాకు రూ.5 ఇస్తుంటే కొనుగోలు కేంద్రం వద్దక్వింటా లారీలోకి ఎక్కిస్తే రూ.14నుంచి రూ.15 ఇస్తుంటారు. దీంతో హమాలీలు.. పక్క జిల్లాల్లో కొనుగోళ్ల వద్దకు వెళ్తున్నారు. దీంతో లారీల్లోంచి ధాన్యం మిల్లుల వద్ద అన్ లోడింగ్ ఆలస్యమవుతోంది. ఇది సదరు మిల్లరు ట్రక్ తయారీపై పడుతోంది. కాంటా వేశాక మిల్లుకు తరలించటంలో ఆలస్యం అన్లోడింగ్లో జాప్యంతో వడ్లు ఎండిపోతున్నాయి. కాంటాలు వేసిన చోట తూకానికి.. మిల్లరు ఇచ్చే ట్రక్లో తూకానికి వ్యత్యాసాలుంటున్నాయి. దీంతో వివాదాలు తలెత్తుతున్నాయి. తాము అమ్మిన సరకు తక్కువగా చూపారంటూ రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఇప్పటికైనా రైతు క్షేమం కోసం ప్రభుత్వం సమాజం కదలిరావాలి. ●

# మళ్లీ పేర్ల కయ్యం!

అరుణాచల్ ప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

గిల్లికజ్జాలు పెట్టుకోవడంలో పాకిస్థాన్ కంటె రెండాకులుఎక్కువే చదివింది చైనా. కానీ పాక్ మాదిరిగా ఏ ఉగ్రవాదం మీదో ఆధార పడి ప్రత్యక్ష దాడికిప్రయత్నించదు. మూలాల నుంచి మొక్కను పెకలించే దౌత్యవివాదాల ద్వారా ఆక్రమణలకు ప్రయత్నిస్తూంటుంది. కాశ్మీర్ విషయంలో పాక్ తగాదా పడుతున్నట్లే, అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా మనమీద పెత్తనం చెలాయించాలని చూస్తోంది. ఈ తగాదా ఇప్పటిది కాకపోయినా, అప్పుడప్పుడు గుర్తుచేస్తూ భారత్‌కు శిరోభారం పెంచుతోంది. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత పాక్‌లోని కొన్ని ఉగ్రశిబిరాలపై మన సైన్యం దాడులు జరపడంతో యుద్ధం దిశగా పరిస్థితులు పరిణమిస్తున్న వేళ.. చైనా కూడా భారత్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నాలు మరోసారి మొదలు పెట్టింది. దానిలో ఒక భాగమే అరుణాచల్‌లోని కొన్ని ప్రాంతాలకు పేర్లు మార్చి చైనా తాను భావించిన పేర్లు పెట్టడం. పొరిగింటిలోని వారి పిల్లలకు పేర్లుమార్చాలని ఎవరైనా అనుకుంటారా! అనుకుంటే మాత్రం మార్చగలరా? ఆ మాత్రం ఇంగిత జ్ఞానం లేక కాదు.. కానీ ఏదో విధంగా కయ్యానికి కాలు దువ్వాలన్నదే చైనా సంకల్పం. దాదాపు పదేళ్లుగా ఈ ' పేర్ల మార్పిడి' ప్రక్రియతో చైనా వృధా ప్రయత్నం చేస్తూనే ఉంది. భారత్ ఎన్ని రకాలుగా నిరసనలు ప్రకటించినా, దౌత్య పరంగా ఎన్ని చర్చలు జరిపినా ' అబ్బే! అదేం లేదు.. ఊరికేనే' అంటూనే అరుణాచల్ పై అధికారం చెలాయించడానికి చైనా ఏదో ఒక కుట్ర పన్నుతూనే ఉంది. అరుణాచల్ తమదే అని చెప్తూ రాష్ట్రం పేరునే 'జంగ్నాన్' గా గతంలోనే మార్చేసింది.అనేక ప్రాంతాలు,గ్రామాల పేర్లను ఇప్పటికి అయిదు మార్లు మార్పులు చేసి సొంత పేర్లతో పిలుస్తోంది. అరుణాచల్‌ను చైనాలో అంతర్భాగంగా భావిస్తూ తానుమార్చిన పేర్లతో మ్యాప్‌ను కూడా తయారు చేసి ప్రపంచానికి చూపుతోంది. ఈ దుందుడుకు చర్యలన్నిటిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ 'అరుణాచల్ భారత్‌లో అంతర్భాగం. చైనా వాదాన్ని తిరస్కరిస్తున్నాం' అంటూ ప్రపంచ వేదికలపై ఎన్నోమార్లు ప్రకటించింది కూడా. అయినా చైనా వక్రబుద్ధిలో మార్పు రాకపోవడమే విచిత్రం. ఒక వంక పాక్‌తో తాజా ఉద్రిక్తతలు పూర్తిగా చల్లారకుండానే గతవారం చైనా కొత్త మంట పెట్టింది. టిబెట్‌కు దక్షిణ ప్రాంతంగా అరుణాచల్‌ను చైనా భావిస్తోంది కానీ భారత్ అంతర్భాగంగా మాత్రం గుర్తించడం లేదు. ఇది ప్రాదేశిక హద్దులు తెలియకపోవడం వల్ల కాదు, చైనా దురహంకార, దురాక్రమణ ధోరణి వల్లనే. భారత్ చుట్టూ ఇప్పటికే అనేక రకాలుగా, చాలా వ్యూహాత్మకంగా చైనా దురాక్రమణలకు పాల్పడుతున్నట్లే కనిపిస్తుంది. భారత్ చుట్టూ సముద్ర తీర ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా తన ప్రాబల్యం పెంచుకుంటోంది. పాక్‌లో గ్వాదర్ పోర్ట్, శ్రీలంకలో హంబంటోటా పోర్ట్,బంగ్లాదేశ్‌లో చిట్టగాంగ్ పోర్ట్, మయన్మార్‌లో కయౌక్ప్యూ పోర్ట్‌లపై పెత్తనం సాగిస్తూతద్వారా భారత్‌కు తరచుగా ఇబ్బందులను సృష్టించే యత్నాలు చేస్తోంది. చైనా హ్యాకర్ల ద్వారా భారత్‌లోని కీలక సంస్థలపై సైబర్‌దాడులు కూడా పెంచుతోంది. ఈ చర్యలన్నీ భారత్‌కు నిరంతరం నిద్ర పట్టకుండా చేయాలనే. కొద్ది రోజులుగా చైనా గూఢచారి నౌక ఒకటి భారత్ సముద్ర జలాల్లో సంచరించడం కూడా అటువంటిదే. భారతీయ నౌకల కదలికలు, నిఘా,ప్రతిస్పందనసామర్థ్యం, జలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో చైనా నౌక పసిగడుతోందని నిపుణులు అంటున్నారు.'ఆపరేషన్ సిందూర్' తర్వాత మన నౌకాదళం అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రం ఉత్తరతీరం వైపు చాలా అప్రమత్తంగా ఉంటోంది. ఎందుకంటే పాక్‌తో తాజాగా జరిగిన పోరు తాటాకు చప్పుళ్ల వంటిది కాదు. మరికొంచెం ముందుకు వెళ్లి ఉంటే,రెండు దేశాలకు జరిగే నష్టాన్ని అంచనా వేయలేం.కానీ బెడద పాక్‌తో తప్పినంత మాత్రాన సరిపోదు కదా! అదే సమయంలో చైనా కవ్వింపులు మొదలయ్యాయి. చైనా గూఢచారి నౌకలో అత్యంత అధునాతన సెన్సర్లుకూడా ఉన్నాయనిఅంటున్నారు. వాటివల్ల మన ఐఎన్ఎస్ విక్రాంత్ సహా, యుద్ధ నౌకల కదలికలను చైనా పసిగట్టి ఏదైనా ముప్పు తేవడానికి ప్రయత్నించవచ్చు. బెల్ట్అండ్ రోడ్ ఇనీషియేటివ్ కింద చైనా పాక్ ఎకనమిక్ కారిడార్ నిర్మాణం జరుగుతోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గుండా సీపెక్ ప్రాజెక్టును నిర్మించడంపై భారత్ మొదటి నుంచి అభ్యంతరం చెబుతూనే ఉంది. అయినా చైనా ఈ ప్రాజెక్టును కొనసాగిస్తూనే ఉంది. ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే పాక్‌లో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరమైన పరిస్థితులుండాలి. చైనా నిఘా పెట్టడానికి ఇదికూడా ఒక కారణం కావొచ్చని తెలుస్తోంది. ఇలా ఏదో ఒక రకంగా భారత్‌కు 'స్థిమితం' లేకుండా చేయడమే చైనా వ్యూహం. డ్రాగన్ దేశం ఎప్పుడు ఏం చేస్తుందోననే అంశంపై భారత్ తన దృష్టిని కేంద్రీకరించవలసిరావడంతో ప్రాధమ్యాలు కూడా మారిపోతుంటాయి. పాక్ వైపు కంటె చైనా వైపు ఎక్కువ దృష్టి పెట్టిన సమయంలో దాయాది దేశం మళ్లీ ఏ కుట్రకైనా పాల్పడవచ్చు. పేర్ల మార్పు వ్యూహం కూడా అటువంటిదే. అరుణాచల్‌లోని 27 ప్రాంతాలకు తాజాగా చైనా తాననుకున్న పేర్లను పెట్టింది. చైనా ఇలాపేర్లుమార్చడం ఇది ఐదోసారి. ఇంతకు ముందు 2017, 21, 23, 24 లో నాలుగుసార్లు చాలా గ్రామాలకు కొత్త పేర్లుపెట్టింది. దాదాపు 90 ప్రాంతాలు, గ్రామాల పేర్లను ఇప్పటిదాకా మార్చేసింది. గత సంవత్సరం నాలుగో విడతలో 30 ప్రాంతాల పేర్లు మార్చినప్పుడు భారత్ చాలా తీవ్రంగానే ప్రతిస్పందించింది.అయినా వక్రబుద్ధిమార్చుకోని చైనా గత బుధవారం (14,మే ) మరో 27 ప్రాంతాల పేర్లు మార్చినట్లు ప్రకటించింది. ఇది పైకి చిన్నదిగా కనిపించినా చాలా ప్రమాదకరమైన అంశమే. పాక్ చేసే ప్రత్యక్ష దాడి కంటే ఎక్కువ ప్రమాదకరం. భారత్ తగిన విధంగా వ్యూహం రూపొందించకపోతే ముందు ముందు మరిన్ని సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ●




డ్రాగన్

# మరో కొత్త 'సుంకం'!

అమెరికా

**గన్ని మోహన్**

ప్రపంచంలో ఎన్నడూ వినని, చూడని కొత్త చట్టాలు, బిల్లులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. డోజ్ వ్యవస్థను స్థాపించి ప్రభుత్వ ఉద్యోగుల్లో కోత విధించడం, ఖజానాకు భారం అనిపిస్తే చాలు ఎలాంటి చర్యనైనా చేపట్టేందుకు ట్రంప్ వెనకాడటంలేదు. ఈక్రమంలో దేశ అత్యున్నత న్యాయవ్యవస్థ నుంచి చీవాట్లు ఎదురవుతున్నా కూడా ట్రంప్ తనదారిలో తాను వెళ్లడం అలవాటుగా మార్చేసుకున్నారు. మనం మళ్లీగ్రేట్ అమెరికాను నిర్మిద్దాం, అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్ననినాదమే లక్ష్యంగా వెళుతున్న ట్రంప్ముందు వలసదారులపై వేటువేసారు. ఫలితంగాసుమారు ఆరులక్షలమందికిపైగా స్వదేశాలకు పలాయనం చిత్తగించారు. ఉక్రెయిన్ యుద్ధం ముగించేస్తామంటూ పుతిన్‌తో తానుమాట్లాడితే తప్ప సంధి కుదరదని చెపుతున్న ట్రంప్ పాకిస్థాన్ భారత్‌ల మధ్య నేనే మధ్యవర్తిత్వం చేసామని, ఒత్తిడి చేయడంతో రెండుదేశాలు అంగీకరించాయని అందువల్లనే అతిపెద్ద అణ్వస్త్రదాడి ముప్పు తప్పిందంటూ విదేశాల్లో సైతం ఆయన చెప్పుకుంటున్నారు. ఈ విధానాల్లో ఎలాంటి మార్పు లేకపోయినా అదేదారి అదే పద్ధతి ఎంతమాత్రం తీరుమార్చుకోని ట్రంప్ఇప్పుడు అమెరికా ఖజానా పరిపుష్టం చేసే పనిలో పడినట్లుంది. గోల్డ్‌కార్డ్ వీసానుప్రవేశపెట్టి 10 మిలియన్ డాలర్లు రుసుం విధించారు.తనకంటూ సొంతంగా ఒకకొత్త క్రిప్టో కరెన్సీని ప్రవేశపెట్టారు. అక్కడితో ఆగకుండా ఇప్పుడు ఖజానా సమృద్ధిగా ఉండాలంటే కొంత మేర కఠిన కార్యాచరణ తప్పదంటూ ఇప్పుడు ట్రంప్ వలసదారులపై మరో భారం మోపారు. అమెరికాలో నివసిస్తున్న విదేశీయులంతా తమ స్వదేశానికి సొమ్ములు పంపించుకుంటేఐదుశాతం సుంకం విధిగా చెల్లించాలి. ఇందుకోసంఅమెరికా ఉభయసభల్లో ప్రత్యేక బిల్లును తెస్తోంది. ఈనెల 12వ తేదీనే ప్రతినిధుల సభలో ఈబిల్లు ప్రతిపాదించారు. బిల్లు అమలుకు వస్తే అంతర్జాతీయ నగదు బదిలీలపై ఐదుశాతం పన్ను విధిస్తారు. అలాగే ప్రామాణిక తగ్గింపును పెంచడం, చిన్న పిల్లలపై పన్ను క్రెడిట్ 2028 వరకూ, 2500 డాలర్లకు పెంచడం ద్వారా 2017 పన్నుకోతలు, ఉద్యోగాల చట్టాన్ని శాశ్వతం చేయాలనే లక్ష్యంతోనే ఈ బిల్లును ప్రవేశపెట్టారు.రెండోసారి అధికారంలోకి వచ్చిన రిపబ్లికన్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాహాటంగానే ఈ చట్టాన్ని 'గ్రేట్' అని వర్ణించారు. ఈనెల 26వ తేదీ మెమమోరియల్ డే ఉన్నందున ఈలోపే ఈ బిల్లు ఆమోదింప చేసుకోవాలని ట్రంప్ యోచనచేస్తుండటం చూస్తే అమెరికాలో నివసించే ప్రతి విదేశీయుడు తన కుటుంబానికి సొమ్ములు పంపిస్తే ఐదుశాతం పన్నులు రూపంలో చెల్లించుకోవాలి. కష్టపడి సంపాదించుకున్న సొమ్ములపై మళ్లీ పన్నులేమిటని ఇప్పటికే ప్రవాసులంతా పెదవి విరుస్తున్నా ట్రంప్ మాత్రం ట్రెజరీ పరిపుష్టం కావాలంటే పన్నులుతప్పవన్న భావనతోనే ఉన్నారు. ఒక్క భారత్‌కే విదేశాలనుంచి ఏటా 8300 కోట్ల డాలర్లు జమలు వస్తున్నాయి. అందులో అత్యధికభాగం అమెరికానుంచే కావడం విశేషం. ఇపుడు కొత్త బిల్లు అమలుకు వస్తే ప్రతి లక్ష రూపాయలకు ఎన్నారైలు ఐదువేల రూపాయలు పన్ను రూపంలో చెల్లించుకోవాలి. భారతీయ రిజర్వు బ్యాంకు నివేదికల ప్రకారం2011 సంవత్సరంలో 55.6బిలియన్ డాలర్ల జమలు భారత్‌కు వచ్చేవి. అదే 2024 నాటికి 118.7 బిలియన్ డాలర్లకు పెరిగాయి.అంటే గత ఏడాది భారత్ అందుకున్న మొత్తం జమలలో అమెరికా నుంచే అత్యధికంగా ఉన్నాయి.అంటే27.7శాతం వాటాతోఉంది. అంటే మొత్తం 32.9 బిలియన్ డాలర్ల జమలకు ఈ 27.7శాతం వాటా సమానంగా ఉంటుంది. అంటే ఐదుశాతం చొప్పున పన్నులు విధిస్తే సుమారు 1.64 బిలియన్ డాలర్లు ప్రవాసులంతా చెల్లించుకోవాలి.గడచిన రెండు దశాబ్దాల నుంచి భారత్ అత్యధిక విదేశీ జమలు రాబట్టుకునే దేశాల్లో మొదటిదిగా ఉంది. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం ప్రపంచ స్థాయి చెల్లింపుల్లో భారత్‌కు అత్యధిక వాటా ఉంది. 14శాతం ఉన్నట్లు అంచనావేసింది. గత ఏడాది ఈ జమలు భారత్‌కు 129 బిలియన్ డాలర్లవరకూ వచ్చాయి. ఆతర్వాత మెక్సికో 68 బిలియన్ డాలర్లు, చైనా 48 బిలియన్‌డాలర్లు, ఫిలిప్పీన్స్ 40 బిలియన్ డాలర్లు, పాకిస్థాన్‌కు 33 బిలియన్ డాలర్లు విదేశీ జమలరూపంలో అందాయి. ట్రంప్ ప్రతిపాదించిన ఐదుశాతం సుంకం అమలుకువస్తే ఈ దేశాలకు వెళ్లే జమలన్నింటిపైనా అదనపు భారం పడుతుంది. నిజానికి అమెరికా అంటేనే వలసదార్ల రాజ్యం అన్న పేరుంది. ప్రపంచంలోనే అత్యధిక వలసజనాభా ఉన్నదేశంగా అమెరికా నిలిచింది. ప్రపంచదేశాల నుంచి 53.3 మిలియన్ల మంది నివాసితులు అమెరికాలో ఉపాధి పొందేందుకు వచ్చినవారు, స్థిరనివాసాలు ఏర్పాటుచేసుకుని జీవిస్తున్నవారున్నారు.మొత్తం అమెరికా జనాభాలో వీరు 15.8 శాతం వాటాతోఉన్నారు. అమెరికాలో విదేశీ సంతతి జనాభా 47.78 మిలియన్లకు చేరిందని అమెరికా లెక్కలే చెపుతున్నాయి.అంతకుముందు సం॥ కంటే 1.6 మిలియన్లు పెరిగారు. ఇక ఇతరదేశాలకంటే భారత్‌నుంచి అమెరికాకు వెళ్లి నివసిస్తున్న పౌరులు 5.4మిలియన్లమంది ఉన్నారు. అమెరికా జనాభాలో వీరివాటా 1.6 శాతంగా ఉంది.ట్రంప్ ప్రతిపాదించిన ఐదుశాతం సుంకం అమలుకు వస్తే ప్రతి లక్షకు ఐదువేలు భారత కరెన్సీలో ఎన్నారైలు చెల్లించుకోవాలి.ఈ రూపేణా ట్రంప్ అమెరికా ట్రెజరీని పరిపుష్టం చేయాలన్న బలమైన లక్ష్యంతోఉన్నారు. ప్రవాసుల కారణంగానే అమెరికన్లకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయన్న భావనఅక్కడి అమెరికన్లలో నెలకొన్న తరుణంలోట్రంప్ విధానాలువారికి ఎంతో ఆమోదయోగ్యంగా కనిపిస్తున్నాయి. కానీ ట్రంప్ వలసదారులపై మరిన్నిఅస్త్రాలు ఎక్కుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్లిష్టకాలంలో భారత్ తనకున్న సంబంధాలను అమెరికావద్ద ప్రస్తావిస్తేతప్ప ప్రవాసులకు ఎదురయ్యే ముప్పు నుంచి తప్పుకోలేని పరిస్థితి ఎదురవుతుంది. ●



ట్రంప్

# తుర్కియే, అజర్‌బైజాన్‌ల పర్యాటకం కుదేలు



యేచన్ చంద్రశేఖర్

పాకిస్థాన్ ప్రేరేపిత లష్కర్ ఏ తోయిషిబా అనుబంధ సంస్థగా చెప్పబడుతున్నది రెజిస్టెంట్ ఫ్రంట్ పహల్గామ్‌లో జరిపిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకుల ప్రాణాలు పొట్టనబెట్టుకున్న తరువాత భారతదేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్" నేపథ్యంలో తుర్కియే అజర్‌బైజాన్‌లు పాకిస్థాన్‌కు బాహాటంగా మద్దతు ప్రకటించాయి. అంతేకాదు, తుర్కియేఅందించిన మూడు నుండి నాలుగు వందల డ్రోన్‌లను భారతదేశంలోని సైనిక పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ ప్రయోగించింది. లడఖ్‌లోని లేహ్ నుండి గుజరాత్‌లోని సర్ క్రీక్‌వరకు మొత్తం పశ్చిమ సరిహద్దులో 36ప్రదేశాలలో భారత గగనతలంలోకి చొరబడి డ్రోన్‌లను ప్రయోగించారని భారత ప్రభుత్వం ప్రత్యేక పత్రికా సమావేశంలో తెలిపింది. పాకిస్థాన్ పంపిన దాదాపు 400 డ్రోన్లలో, చాలా వాటిని భారత సైన్యం సమర్థవంతంగా కూల్చివేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఫోరెన్సిక్ నిపుణుల ప్రాథమిక అధ్యయనం ప్రకారం ఇవి తుర్కియేకి చెందిన 'సిస్ గార్డ్ సోంగర్" డ్రోన్లుగా తేలింది. ఇటీవలి ఘర్షణలలో అజర్‌బైజాన్ పాకిస్థాన్‌కు సైనిక సహాయం అందించినట్లు ప్రత్యక్ష ఆధారాలు లేనప్పటికీ, దౌత్యపరంగా కాశ్మీర్ సమస్యపై ఆ దేశం వైఖరిని బహిరంగంగా సమర్థించింది.భారతదేశం దాడికి పూనుకోక ముందే తుర్కియే వైమానిక దళం విమానం నగరంలో దిగిన కొద్ది రోజులకే తుర్కియే నావికాదళం యుద్ధనౌక కరాచీ ఓడరేవుకు చేరుకుంది. ఇది భారతదేశానికి తీవ్ర ఆగ్రహం తెప్పించింది. తుర్కియే రాష్ట్ర ప్రసారకర్త టిఆర్‌టి వరల్డ్ భారత వ్యతిరేక కథనాలను విస్తృతం చేస్తోందని, ముఖ్యంగా కాశ్మీర్ పరిస్థితికి సంబంధించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని ఆరోపిస్తూ మే 14, 2025న టిఆర్‌టి వరల్డ్ అధికారిక ఎక్స్‌ఖాతాను భారత దేశం బ్లాక్ చేసింది. ఆగస్టు 2019లో ఆర్టికల్ 370 రద్దు సమయంలో తరువాత కూడా అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగన్ పదే పదే కాశ్మీర్ సమస్యను లేవనెత్తిన విషయం మనకు తెలుసు. ఇదిలా ఉంటే, గత ఐదు సంవత్సరాలలో భారత్ తుర్కియే దేశాల మధ్య వాణిజ్యం గణనీయంగా వృద్ధి చెందడంతో పాటు 2022-23లో ద్వైపాక్షిక వాణిజ్యం 13.8 బిలియన్ డాలర్లకు చేరింది. భారత్ నుండి ఎగుమతులు 6.65 బిలియన్ డాలర్లకు తుర్కియే నుండి దిగుమతులు 3.78 బిలియన్ డాలర్లకు చేరుకున్న పరిస్థితులలో భారత్‌కు వ్యతిరేకంగా తుర్కియే పాకిస్థాన్‌తో అంటకాగడాన్ని భారతీయులు జీర్ణించుకోలేకపోయారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పూర్తిస్థాయి యుద్ధానికి దారితీసే ప్రమాదముందని తుర్కియే విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొనడంతోపాటు పాకిస్థాన్‌కు సైనిక మద్దతు అందించడం, అజర్‌బైజాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ కూడా ఇస్లామాబాద్‌కు మద్దతుగా పాకిస్థాన్ ప్రజలతో సంఘీభావంగా ఉంటూ, అమాయక బాధితుల కుటుంబాలకు మేము సంతాపం తెలియజేస్తున్నాము,గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము" అని ఒక ప్రకటన విడుదల చేయడం భారతీయులను తీవ్ర అసహనానికి గురిచేసింది. భారతదేశం,పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో వ్యాపారులు టర్కిష్ ఆపిల్‌లను బహిష్కరించడంతో తుర్కియేని నిషేధించాలనే ధోరణి ఊపందుకుంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌పాక్ మధ్య ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల నడుమ తుర్కియే పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు అందించిన నేపథ్యంలో, దేశవ్యాప్తంగా తుర్కియేని నిషేధించు" అన్న ఉద్యమం తీవ్రరూపం దాలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ 11.76 టన్నుల ఆపిల్‌లను దిగుమతి చేసుకుంది. ఇందులో పూణే మార్కెట్‌కు రూ.1,000 నుండి 1,200 కోట్ల వరకు దిగుమతి అయ్యాయి. కాగా తుర్కియే పాకిస్థాన్‌కు మద్దతు అందించిన నేపథ్యంలో పూణేలో వ్యాపారులు తుర్కియే ఆపిల్‌లను బహిష్కరించడం ద్వారా నిర్ణయాత్మక చర్య తీసుకు




న్నారు. దీంతో స్థానిక మార్కెట్ల నుండి తుర్కియే ఆపిల్‌లు ఒక్కసారిగా అదృశ్యమయ్యాయి. కేవలం వ్యాపారులే కాదు పౌరులు కూడా ఈ ఉద్యమంలో చేరడం గమనార్హం. ఈ బహిష్కరణ నగర పండ్ల మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తుందని భావిస్తున్నారు. అంతేకాదు, పూణేలోని వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కమిటీ మార్కెట్‌లో ఆపిల్ వ్యాపారి సుయోగ్ జెండే ఇటీవలి రోజుల్లో తుర్కియే ఆపిల్‌లకు డిమాండ్ గణనీయంగా తగ్గిందని ధృవీకరించారు. తుర్కియే దిగుమతులకు బదులుగా హిమాచల్,ఉత్తరాఖండ్, ఇరాన్ మరియు ఇతర ప్రాంతాల నుండి ఉత్పత్తులను స్వీకరిస్తున్నామని ఈ నిర్ణయం తమ దేశభక్తికి నిదర్శనం అని ఆయన అన్నారు. స్థానిక వినియోగదారులు కూడా ఈ బహిష్కరణకు మద్దతు తెలుపుతూ మన దగ్గర ఎంచుకోవడానికి చాలా ఆపిల్ రకాలు ఉండగా మన శత్రుదేశానికి మద్దతు అందించే దేశం నుండి మనం ఎందుకు కొనుగోలు చేయాలి?" అని అంటున్నారు. పూణేతో పాటు ముంబై ఇతర ప్రధాన నగరాల్లోని వ్యాపారులు తుర్కియే ఆపిల్స్ నిల్వచేయడం మానేసి, వాటి స్థానంలో ఇరాన్, వాషింగ్టన్, న్యూజిలాండ్ సహా హిమాచల్ఉత్తరాఖండ్ వంటి భారతీయ రాష్ట్రాల నుండి ఉత్పత్తులను సేకరిస్తున్నారని టైమ్ ఆఫ్ ఇండియా నివేదిక ఏజెన్సీలను ఉటంకిస్తూతెలిపింది. తుర్కియే ఆపిల్స్ బహిష్కరణ ముమ్మరం కావడంతో, రిటైల్ ఆపిల్ ధరలు కిలోకు రూ. 20నుండి30 దాకా పెరిగినట్లు మరియు 10 కిలోల కార్టన్ల హోల్‌సేల్ ధరలు రూ. 200 నుండి 300 వరకు పెరిగినట్లు తెలుస్తోంది. తుర్కియేను బహిష్కరించండి" అనే హ్యాష్‌ట్యాగ్ తరహా పిలుపు కేవలం సామాజిక మాధ్యమాల ఆగ్రహానికి మాత్రమే పరిమితం కాలేదు. పూణేలోని పండ్ల మార్కెట్లతోపాటు ఇది ఉదయపూర్‌లోని పాలరాయి యార్డుల వరకు దావానలంలా వ్యాపించింది. భారతదేశ పాలరాయి కేంద్రమైన ఉదయపూర్ నుండి తుర్కియే దిగుమతుల పట్ల తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. ఉదయపూర్ మార్బుల్ ప్రాసెసర్స్ అసోసియేషన్, భారతదేశానికి అతిపెద్ద పాలరాయి సరఫరాదారు అయిన టర్కీ నుండి దిగుమతులను పూర్తిగా నిలిపివేయాలని పిలుపునిచ్చిందని ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐ నివేదించింది. తుర్కియే పాలరాయిపై నిషేధం కోరుతూ తాము ప్రధానమంత్రికి లేఖ రాసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కపిల్ సురానా ఏఎన్ఐకి తెలిపారు.ప్రతిసంవత్సరం భారతదేశం దిగుమతి చేసుకునే పాలరాయిలో దాదాపు 70శాతం అంటే రూ. 2,500 నుండి 3,000కోట్లకు పైగా విలువైన 14 నుండి 18 లక్షల టన్నుల పాలరాయిని తుర్కియే నుండే సరఫరా అవుతుందని మనలో ఎంతమందికి తెలుసు? ఇటీవలి సంవత్సరాలలో తుర్కియే అజర్‌బైజాన్ రాజధాని బాకుకు భారత పర్యాటకుల తాకిడి బాగా పెరిగింది. తుర్కియే సాంస్కృతిక పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రకారం, 2014లో 119,503 మంది భారతీయ పర్యాటకులు ఆ దేశాన్ని సందర్శించగా, గత సంవత్సరం దాదాపు 62.2మిలియన్ల విదేశీ పర్యాటకులు సందర్శించారని అందులో 3,30,000 మంది భారతీయులు అని,ఇది గత సంవత్సరంతో పోలిస్తే 20.7 శాతం అధికమని తెలిపింది. తమ దేశ పర్యాటకరంగ ఆదాయం 2024లో ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 61.1బిలియన్ డాలర్లకు చేరుకుందని, ఇది అంతకు ముందు సంవత్సరం కంటే 8.3శాతం అధికమని తుర్కియే పర్యాటక బోర్డుతెలిపింది. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, గత సంవత్సరం తుర్కియే సందర్శించిన భారతీయ సగటు సందర్శకుల ఖర్చు 972 డాలర్లుగా నమోదైంది. ఈ లెక్కన భారత పర్యాటకులు తుర్కియేని బహిష్కరిస్తే, ఆదేశానికి దాదాపు 291.6మిలియన్ డాలర్ల ప్రత్యక్ష నష్టంతో పాటు భారతీయ వివాహాలు, కార్పొరేట్ కార్యక్రమాలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను రద్దు చేసుకుంటే పరోక్షంగా మరింత ఆర్థిక నష్టం వాటిల్లుతుంది. మరో పక్క, భారతదేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సైనిక చర్యను ఖండిస్తూ తుర్కియే అజర్‌బైజాన్ దేశాల విదేశాంగమంత్రిత్వ శాఖలు చేసిన ప్రకటనలను తప్పుబడుతూ, భారతదేశం నుండి తుర్కియే అజర్‌బైజాన్‌లకు ప్రయాణాన్ని బహిష్కరించాలని విస్తృతంగా ఆన్‌లైన్లో ప్రచారం చేపట్టగా అది ఆశించిన ప్రభావాన్ని చూపింది. దేశవ్యాప్తంగా వేలాది మంది తుర్కియే అజర్‌బైజాన్ దేశాలకు తమ ప్రయాణ ప్రణాళికలను రద్దుచేసుకోగా, టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ట్రావెల్ ఆపరేటర్లు ఈ దేశాలకు బుకింగ్‌లను నిలిపివేశారు. ●

18-5Pg5.qxd:18-5Pg5.qxd 1/1/02 5:51 AM Page 1



# గుజరాత్ ఎంఎన్‌రేగాలో భారీ స్కాం

## రూ.250 కోట్లమేర నిధుల మళ్లింపు

## మంత్రి కుమారుడు సహా నిందితుల అరెస్టు



**అహ్మదాబాద్, మే 17:** రూ.71 కోట్ల ఎంఎన్‌రేగా కుంభకోణం గుజరాత్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను కుదిపేసింది, రాష్ట్ర పంచాయతీ మరియు వ్యవసాయ మంత్రి బచు ఖాబాద్ కుమారుడు బల్వంత్ ఖాబాద్ సహా నిందితులను అరెస్టు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకంలో భారీ అవకతవకలకు సంబంధించిన ఈ కుంభకోణం దాహోద్ జిల్లాలోని ధన్‌పూర్ మరియు దేవ్‌గఢ్ బరియా తాలూకాలలో బయటపడింది. అరెస్టును ధృవీకరిస్తూ, దాహోద్ డిప్యూటీ ఎస్పీ జగదీష్ భండారి వివరాలు తెలిపారు. ధన్‌పూర్ మరియు దేవ్‌గఢ్ బరియాలో ఎంఎన్‌రేగా కుంభకోణానికి సంబంధించి బల్వంత్ ఖాబాద్ మరియు అప్పటి తాలూకా అభివృద్ధి అధికారి (టిడిఓ) దర్శన్ పటేల్‌లను అరెస్టు చేశామన్నారు. ఈకేసులో మంత్రి చిన్న కుమారుడు కిరణ్ ఖాబాద్ పరారీలో ఉన్నాడు. ఈ కుంభకోణం మధ్యలో కేవలం కాగితాలపై ఉన్న కల్పిత మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రోడ్లు, బండ్లు మరియు ఇతర ప్రజా పనుల యొక్క బాగా వ్యవస్థీకృత నెట్‌వర్క్ ఉంది. ఎంఎన్‌రేగా కింద గిరిజన ఉపాధి కోసం ఉద్దేశించిన నిధులను నకిలీ సర్టిఫికెట్లు మరియు నకిలీ ఇన్‌వాయిస్‌ల ద్వారా మళ్లించారని, ఆ డబ్బును మంత్రి కుమారులతో సంబంధం ఉన్న ఏజెన్సీలకు మళ్లించారని ఆరోపణలు ఉన్నాయి. దేవ్‌గఢ్ బరియా మరియు ధన్‌పూర్ తాలూకాలలో ప్రాజెక్టు అమలులో పెద్ద అవకతవకలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ) డైరెక్టర్ బిఎంపటేల్ గుర్తించిఆడిట్‌కు ఆదేశించడంతో మోసం బయటపడింది, బల్వంత్ మరియు కిరణ్ ఖాబాద్ నడుపుతున్న రాజ్ కన్‌స్ట్రక్షన్ మరియు రాజ్ ట్రేడర్స్ అనే సంస్థలు ఈ మోసాలకు పాల్పడ్డాయి. వీరిద్దరూ ముందస్తు బెయిల్ కోరుతూ ముందస్తు ఆధారాలను పొందారు. 2021 మరియు 2025 మధ్య, కువా, రెధానా మరియు సిమామోయి వంటి గ్రామాలను పూర్తయిన ఎంఎన్‌రేగా ప్రాజెక్టుల లబ్ధిదారులుగా తప్పుగా గుర్తించారు. దేవ్‌గఢ్ బరియా నుండి 28 మంది మరియు ధన్‌పూర్ నుండి ఏడుగురు 35 మంది మెటీరియల్ సరఫరాదారులు స్థానిక అధికారుల సహాయంతో నకిలీబిల్లులు సృష్టించినట్లు అధికారులు కనుగొన్నారు. ఆడిట్‌లలో కనిపించని లాగ్‌లు, ఉనికిలో లేని పని ప్రదేశాలు మరియు విస్తృతమైన డాక్యుమెంట్ ఫోర్జరీ బయటపడింది. సుమారు రూ.160 కోట్ల మోసపూరిత క్లెయిమ్‌లు పరిశీలనలో ఉన్నాయి. మరింత లోతుగా ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటు చేయబడింది. ఇప్పటివరకు, దేవ్‌గఢ్ బరియాలో రూ.60.90 కోట్ల నకిలీ బిల్లులు మరియు ధన్‌పూర్‌లో రూ.10.10 కోట్ల నకిలీ బిల్లులను ట్రాక్ చేశారు. ప్రతిపక్ష నాయకుడు అమిత్ చావ్డా గతంలో ముఖ్యమంత్రికి రాసిన లేఖలో ఈ కుంభకోణం గురించి హెచ్చరించారు, ఈ మోసం దాదాపు రూ.250 కోట్లుగా అంచనా వేశారు. మంత్రి రాజీనామా చేయాలని మరియు రాష్ట్ర స్థాయిలో క్రిమినల్ దర్యాప్తును డిమాండ్ చేశారు. ఒత్తిడి పెరుగుతున్నప్పటికీ, మంత్రి బచు ఖాబాద్ మౌనంగా ఉన్నారు మరియు అధికార బిజెపి నుంచి ఎటువంటి అధికారిక స్పందన లేదు. ప్రతిపక్షాలు మరియు పౌర సమాజం నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. ఒక సాధారణ ఆడిట్‌గా ప్రారంభమైన ఆడిట్ గుజరాత్‌లో అతి పెద్ద సంక్షేమ కుంభకోణాలలో ఒకటిగా పేలిపోయింది, ఇది పాతుకుపోయిన అవినీతిని బహిరంగతం చేసింది మరియు ప్రభుత్వ జవాబుదారీతనంపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసింది.



## సత్తా చాటిన భారత్ వైమానిక రక్షణ వ్యవస్థలు

### 600లకుపైగా పాకిస్థాన్ డ్రోన్లు కూల్చివేత

**న్యూఢిల్లీ, మే 17:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సైనిక దాడుల్లో భారత వైమానిక రక్షణ వ్యవస్థలు సత్తా చాటాయి. 600కు పైగా పాకిస్థాన్ డ్రోన్లను ఇవి కూల్చివేశాయి. భారత రక్షణ స్థావరాలకు ఎటువంటి నష్టం జరగకుండా కాపాడాయి. మే 7న పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ధ్వంసం చేసింది. దీనికి ప్రతిస్పందనగా భారత్ సరిహద్దులోని నగరాలను పాకిస్థాన్ సైన్యం లక్ష్యంగా చేసుకున్నది. భారత సైనిక స్థావరాలపై దాడుల కోసం వందలాది డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించింది. కాగా, భారత వైమానిక రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా వాటిని అడ్డుకున్నాయి. 600కు పైగా పాకిస్థాన్ డ్రోన్లను కూల్చడంతోపాటు ధ్వంసం చేశాయి. పాక్ డ్రోన్లను అడ్డుకునేందుకు విస్తృతమైన వైమానిక రక్షణ గొడుగును భారత సైన్యం అమలు చేసింది. నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) నుంచి అంతర్జాతీయ సరిహద్దు (ఐబి) వరకు పలు కీలక ప్రాంతాల్లో వెయ్యికిపైగా ఎయిర్ డిఫెన్స్ గన్స్‌ను మోహరించింది. ఎల్-70 ఎయిర్ డిఫెన్స్ గన్, జు-23 ఎంఎం గన్, శిల్కా గన్ సిస్టమ్ వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే పెద్ద వైమానిక ముప్పును ఎదుర్కొనేందుకు 750కు పైగా స్వల్పశ్రేణి ఉపరితలం నుంచి గాలిలోకి ప్రయోగించే క్షిపణి (ఎస్‌ఎఎం) వ్యవస్థలను కూడా భారత సైన్యం మోహరించింది. మరోవైపు భారత భూభాగంలోకి ప్రవేశించిన ప్రతి వైమానిక లక్ష్యాన్ని పర్యవేక్షించడం, ట్రాక్ చేయడం, ఎయిర్ డిఫెన్స్‌ను యాక్టివేట్ చేయడం కోసం ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఆకాశ్ తిర్ వ్యవస్థ ఎంతో కీలకంగా వ్యవహరించింది. ఈ ఇంటిగ్రేటెడ్ ఏరియల్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐఎసిసిఎఫ్) ను కొన్ని నెలల కిందటే ఆకాశ్ తిర్ ప్రాజెక్టు కింద వైమానిక దళంలోకి చేర్చినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. నిర్దిష్టమైన పనితీరును ప్రదర్శించినట్లు వివరించారు.

# తుర్కియే యాపిల్స్ బ్యాన్ చేయండి




## వాషింగ్టన్ యాపిల్స్‌పై సుంకం రాయితీ వద్దు

### హిమాచల్ యాపిల్ సాగుదారుల డిమాండ్

**చండీఘర్, మే 17:** హిమాచల్‌ప్రదేశ్‌లోని యాపిల్ సాగుదారులు తుర్కియే యాపిళ్లను బ్యాన్‌చేయాలని డిమాండ్ చేసారు. దేశ ఆర్థిక వ్యవస్థలో యాపిల్ సాగుదారులు కీలకంగా ఉన్నారని, ఒక్క హిమాచల్‌నుంచే యాపిల్ ఆర్థికవ్యవస్థకు ఐదువేల కోట్లవరకూ అందిస్తున్నారని, అందువల్ల దేశీయ ఉత్పత్తులను ఆదరించే వీలుగా తుర్కియే యాపిళ్లను పూర్తిగా నిషేదించాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. అలాగే వాషింగ్టన్ యాపిల్స్‌పైనా దిగుమతి సుంకాలను తగ్గించాలని, ఎలాంటి మినహాయింపులు ఇవ్వకూడదని వారు కోరుతున్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాక్ సైనిక మద్దతుతోపాటు డ్రోన్లసాయం అందించడంపై ఇప్పటికే తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ బాయ్‌కాట్ తుర్కియే పిలుపునిచ్చిన వర్తక వాణిజ్యసంఘాలకు తోడు ఇపుడు హిమాచల్ యాపిల్ సాగుదారులు కూడా తోడయ్యారు. సంయుక్త కిసాన్‌మంచ్ కన్వీనర్ హారిష్ చౌహాన్ మాట్లాడుతూ తాము త్వరలోనే హిమాచల్ గవర్నర్ శివప్రతాప్ శుక్లానకలిసి చర్చలు జరపనున్నట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీ గవర్నర్‌ను కలుస్తామన్నారు. అలాగేప్రధాని నరేంద్ర మోడీకి కూడా ఒక వినతిపత్రం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్రం టర్కిష్ యాపిల్స్ దిగుమతులను వెంటనే నిలిపివేయాలని కోరతామన్నారు.

ఇరాన్‌నుంచి కూడా యాపిల్ పండ్లను దిగుమతిచేసుకోవద్దని, వాషింగ్టన్ యాపిల్స్‌పైనా దిగుమతిసుంకాలను తగ్గించవద్దని రైతులు డిమాండ్‌చేసారు. వివిధ దేశాలనుంచి దిగుమతి అవుతున్న యాపిల్స్‌పై కనీస దిగుమతిధరలు కిలోకు 100గా ఉన్నాయి. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం కిలోకు రూ.50 చొప్పున సుంకం ఛార్జిచేస్తామని ప్రకటించింది. జులై మధ్యస్తం నుంచి హిమాచల్‌లో యాపిల సీజన్‌ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది గత ఏడాదికంటే ఎక్కువ రావచ్చని 2.18 కోట్ల బాక్సులు పైబడి ఉంటుందని హారీష్ చౌహాన్ తెలిపారు. తుర్కియే, ఇరాన్‌లనుంచి దిగుమతి చేసుకుంటున్నందున దేశీయ యాపిల్ సాగు దార్లకు విపరీత నష్టం వాటిల్లుతోందని, తుర్కియే యాపిల్ కిలో 60 నుంచి 65కు అమ్ము తుంటే ఇరాన్ యాపిల్స్ కిలో 38 నుంచి 40 కే లభిస్తున్నాయని గుర్తుచేసారు. అదే హిమాచల్ యాపిల్ ఉత్పత్తి వ్యయం కిలోకు 40గా ఉందని, బెస్ట్‌క్వాలిటీ యాపిల్‌ను మార్కెట్‌లో రూ.50 నుంచి 60కి మించకుండా విక్రయిస్తున్నట్లు తెలిపారు.

1.29 మెట్రిక్ టన్నులు తుర్కియేనుంచి దిగుమతి అయ్యాయని గత ఏడాది మాత్రం 1.11 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గినట్లు చౌహాన్ వివరించారు. ఇరాన్‌నుంచి 1.07 లక్షల టన్నులు దిగుమతి అవుతున్నాయన్నారు. ఇప్పటికే తాము కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్‌ను కలిసి సమస్యలు వివరించినట్లు హారీష్ చౌహాన్ వెల్లడించారు.



## ముంబయి ఎయిర్‌పోర్టులో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల అరెస్టు!

**ముంబయి, మే 17:** ముంబయి విమానాశ్రయంలో ఐసిస్ స్లీపర్ సెల్ మెంబర్స్ అని భావిస్తున్న ఇద్దరిని ఎన్ఐఎ అరెస్టు చేసింది. ఇండోనేసియా జకార్తా నుంచి మళ్లీ భారత్‌లోకి ప్రవేశిస్తున్న అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్ వాలా, తల్హాఖాన్‌లను రెండో నంబరు టెర్మినల్ వద్ద ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. అనంతరం ఎన్ఐఎ వారిని అరెస్ట్ చేసింది. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్, సిరియా ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. ఐసిస్ సానుభూతి పరులైన వీరు 2023లో ఉగ్రవాదుల కోసం పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ ఐఇడి, ఇతర పేలుడు పదార్థాలు తయారు చేసినట్లు గుర్తించారు. అదే కేసులో 8 మంది ఐసిస్ సానుభూతిపరులను అరెస్టు చేయగా వీరిద్దరు మాత్రం ఎన్ఐఎ కళ్లుగప్పి ఇండోనేషియా పారిపోయారు. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఐఈడీలు తయారుచేసిన ప్రదేశంలోనే బాంబు తయారీ వర్క్‌షాపులు కూడా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. వారిపై ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. వారి సమాచారం ఇస్తే ఒక్కొక్కరికి మూడు లక్షలు ఇస్తామని ఎన్ఐఎప్రకటించింది. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేయడం, హింస, ఉగ్రవాదం ద్వారా దేశంలో ఇస్లామిక్ పాలనను స్థాపించాలన్న ఐసిస్ ఎజెండా కోసం వీరు పనిచేసినట్లు అధికారులు తెలిపారు. భారత్‌లో శాంతి, మత సామరస్యాన్ని దెబ్బతీయాలని కుట్ర పన్నారని వివరించారు అరెస్ట్ చేసిన అనుమానిత ఐసిస్ స్లీపర్ సెల్ సమయంలోనే మరోవైపు, దాదాపు రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తల సమయంలోనే ఎందుకు ముంబయి వచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో నిర్మూలించాలనే కేంద్ర ప్రభుత్వం లక్ష్య సాధన కోసం ఎన్ఐఎ తీవ్రంగా ప్రయత్నిస్తోందని వెల్లడించారు. కాగా, భారత్ ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడంలో ఈ అరెస్టులు కీలక ముందడుగు అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, పహల్గాం పాశవిక దాడి చేసిన ఉగ్రవాదుల కోసం ఎన్ఐఎ బృందాలు జమ్ముకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, శ్రీనగర్, గందేర్‌బాల్, బారాముల్లా వంటి 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టారు.

## న్యాయమూర్తులు సామాజిక వాస్తవాలు విస్మరించకూడదు

### చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్



**న్యూఢిల్లీ, మే 17:** న్యాయమూర్తులు సామాజిక వాస్తవాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) సత్కార కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, సామాజిక వాస్తవాలను అర్థం చేసుకోవడంలో, వాటికి ప్రతిస్పందించడంలో న్యాయమూర్తుల పాత్రను నొక్కి చెప్పారు. ఇటీవలే 52వ చీఫ్‌జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టిన బీఆర్ గవాయ్‌ను బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) సత్కరించింది. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ మానవ అనుభవాల సంక్లిష్టతను విస్మరిస్తూ, నేటి న్యాయవ్యవస్థ చట్టపరమైన విషయాలను కఠినమైన నలుపుతెలుపు పదాలతో చూడకూడదని చెప్పారు. న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టడానికి మొదట్లో నేను చాలా సంకోచించాను. కానీ మా నాన్న ఓ విషయం చెప్పారు. న్యాయవాదిగా ఉండడం వల్ల బాగా డబ్బులు వస్తాయి. కానీ న్యాయమూర్తిగా పనిచేయడం వల్ల సామాజిక, ఆర్థిక న్యాయం పట్ల డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కున్న దార్శనికతను ముందుకు తీసుకెళ్లడానికి వీలు కలుగుతుందని మా తండ్రి నొక్కి చెప్పారు. అందుకే మా నాన్న సలహాకు కట్టుబడి ఉండాలని నిర్ణయించుకున్నానని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. జస్టిస్ బీఆర్ గవాయ్ హైకోర్టు న్యాయమూర్తిగా 22 సంవత్సరాలు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 6 సంవత్సరాలు పనిచేశారు. న్యాయవ్యవస్థలో ఉన్నవారు ఒంటరిగా ఉండాలని, ప్రజలతో సంబంధాలు పెట్టుకో కూడదు అనే భావాలను చీఫ్ జస్టిస్ గవాయ్ తోసిపుచ్చారు. న్యాయమూర్తులు అందరితో కలిసి ఉండాలని చెప్పారు. న్యాయ నియామకాల్లో మహిళలకు, అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం పెరగాలని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, వివిధ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు హాజరైన ఓ ముఖ్యమైన సమావేశాన్ని జస్టిస్ గవాయ్ గుర్తు చేసుకున్నారు. ఆ సమావేశంలో ఇప్పటి వరకు న్యాయవ్యవస్థలో ప్రాతినిధ్యం లేని, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న వర్గాలకు చెందిన అభ్యర్థులకు సరైన అవకాశం కల్పించాలని జస్టిస్ చంద్రచూడ్ కోరారు. అత్యంత నైపుణ్యం ఉన్న మహిళా న్యాయవాదులను కచ్చితంగా గుర్తించి, ప్రోత్సహించాలని చీఫ్ జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ ప్రయత్నం కచ్చితంగా విజయవంతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థలోని ఖాళీల భర్తీ సమస్యను కూడా జస్టిస్ గవాయ్ ప్రస్తావించారు. సరిపడ న్యాయమూర్తులు లేకపోవడం వల్ల పెండింగ్ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. నియామకాలను వేగం వంతం చేయడంలో సహకార విధానాన్ని అవలంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## భారత్ సమాచారాన్ని పాక్‌కు అందించిన విద్యార్థి అరెస్టు!

**న్యూఢిల్లీ, మే 17:** పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై హర్యానాలో ఓ విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పటియాలలోని ఖల్సా కళాశాలలో దేవేంద్రసింగ్ ధిల్లాన్ పొలిటికల్ సైన్స్ చదువుతున్నాడు. మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్‌కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్ద మొత్తంలో డబ్బు ముట్టచెప్పినట్లు తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడు. దేవేంద్రసింగ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ దర్యాప్తుకు పంపించాం. డబ్బు లావాదేవీలకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నాం. దీనిపై పూర్తి దర్యాప్తు కొనసాగుతోంది. ఇక ఇటీవల పాకిస్తాన్ ఐఎస్ఐకు గూఢచర్యం చేస్తున్న ఒక వ్యక్తిని సైతం పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో మెకానిక్‌గా పని చేస్తున్న రవీంద్రకుమార్ ఓ అమ్మాయి వలపు వలలో చిక్కి భారత సైన్యం ఆయుధాలకు సంబంధించి సున్నితమైన సమాచారాన్ని పాక్ అధికారులకు చేరవేశాడు. దీంతో పాటు గగన్‌యాన్ ప్రాజెక్టు వివరాలను అందించినట్లు విచారణలో తేలింది. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న ఐఎస్ఐ సభ్యులతోనూ అతడు నేరుగా టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడయింది.



## ఇటలీ పిఎం మెలోనికి మోకాలిపై కూర్చొని అల్బేనియా ప్రధాని స్వాగతం

**టిరానా, మే 17:** అల్బేనియా రాజధాని టిరానాలో ఐరోపా రాజకీయ కమ్యూనిటీ సదస్సు జరిగింది. ఈ సమావేశానికి యూరోపియన్ యూనియన్ దేశాల నేతలు హాజరయ్యారు. అయితే, ఈ సదస్సుకు విచ్చేసిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అల్బేనియా దేశ ప్రధాని ఎడి రమా స్వాగతం పలికిన తీరు ఆసక్తికరంగా మారింది. మోకాలిపై కూర్చొని ఎడి.. ఆమెను ఆహ్వానించారు. మెలోనీ కారు దిగి వేదిక వద్దకు వస్తుండగా అల్బేనియా ప్రధాన మంత్రి ఎడి మోకాలిపై కూర్చొని చేతులు జోడించి నమస్కారం చెబుతూ స్వాగతం పలికారు. వర్షంలోనూ ఆయన పలికిన ఈ ఆత్మీయ ఆహ్వానానికి మెలోనీ ఫిదా అయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కాగా మెలోనీ తన 'ఇటాలియన్ సిస్టర్' అని చెప్పే ఎడి రమా ఆమె ఎప్పుడు కనిపించినా సరే ఇలాగే పలకరిస్తారు. ఈ యేడాది జనవరిలో మెలోనీ పుట్టినరోజు నాడు ఓ సదస్సులో కలిసిన ఎడి.. ఆమెకు మోకాలిపై కూర్చొని స్కార్ఫ్‌ను కానుకగా ఇచ్చారు. ఇటాలిన్ భాషలో ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అప్పుడు కూడా వీరి విడియో నెట్టింట తెగ చక్కర్లు కొట్టింది.


## గడువు దాటితే అమెరికా నుంచి బహిష్కరణ

### కీలక అడ్వైజరీ జారీ చేసిన భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం

**న్యూఢిల్లీ, మే 17:** నిర్దేశిత గడువు దాటి అమెరికాలో ఉంటున్నవారిని ఉద్దేశించి భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఈ అంశంలో ఉల్లంఘనకు పాల్పడితే కలిగే తీవ్ర పరిణామాలను స్పష్టంగా వెల్లడించింది. బహిష్కరణ ముప్పు తప్పదని, అదేవిధంగా భవిష్యత్తులో అమెరికాకు ప్రయాణంపై శాశ్వత నిషేధం ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఎంబసీ పోస్టు పెట్టింది. పర్యాటక, విద్యార్థి, వర్క్ పర్మిట్స్ సహా వివిధ వీసాలపై అమెరికాలో నివసిస్తోన్న భారతీయులను ఉద్దేశించి ఈ హెచ్చరిక చేసింది. అమెరికా ప్రయాణంపై నిషేధం పడితే భవిష్యత్తులో అక్కడ చదువు, వృత్తి వ్యక్తిగత అవకాశాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. నిర్దేశిత గడువు ముగిసిన తర్వాత ఏవైనా అనుకోని పరిస్థితుల కారణంగా దేశాన్ని వీడటంలో ఇబ్బందులు ఏర్పడితే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోకుండా ఉండేందుకోసం యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. కాగా అమెరికాలో గడువుకు మించి ఉంటున్నవారు తక్షణమే దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని అక్కడి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం గతంలో హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. అమెరికాలో 30 రోజులకు నిబంధనలకు మించి నివసిస్తున్న వారు ఖచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు. అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి అని గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతే కాదు ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్కరోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని, వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది.

# భారత్ క్షిపణుల దెబ్బ తగిలింది

## పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ అంగీకారం



**ఇస్లామాబాద్, మే 17:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో దాయాది పాకిస్థాన్ వణికిపోయింది. మన మిలిటరీ దాడులు ఆ దేశ వైమానిక దళాన్ని చావుదెబ్బ కొట్టాయి. శత్రువుల కీలక వైమానిక స్థావరాలను మన క్షిపణులు ధ్వంసం చేశాయి. అయితే, ఈ నష్టంపై ఇన్నాళ్లూ బుకాయిస్తూ వస్తోన్న పాక్ తాజాగా దాన్ని అంగీకరించింది. భారత క్షిపణుల దెబ్బ తమకు తగిలిందని స్వయంగా ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధ్రువీకరించారు. శుక్రవారం రాత్రి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ షెహబాజ్ ఈ విషయాన్ని వెల్లడించారు. మే 9-10 మధ్య రాత్రి సమయంలో రావల్పిండిలోని నూర్‌ఖాన్‌సహా ఇతర వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు పాక్ ప్రధాని అంగీకరించారు. ఇందుకు సంబంధించిన విడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

**ఆ సమయంలో ఈత కొడుతున్నా: షెహబాజ్**

'ఆ రోజు తెల్లవారుజామున ప్రార్థనలు ముగించుకుని ఈత కొట్టేందుకు వెళ్లా. నా సెక్యూర్డ్ ఫోన్ మాత్రమే తీసుకెళ్లా. రెండుసార్లు మోగింది. ఆర్మీ ఛీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ లైన్‌లో ఉన్నారు. ఫోన్ ఎత్తగానే భారత్ దాడులు చేస్తున్న విషయాన్ని చెప్పారు. వాటిని ఎదుర్కొనేందుకు వైమానిక దళం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతోపాటు చైనా యుద్ధ విమానాలను కూడా వినియోగిస్తోందని మునీర్ తెలిపారు' అంటూ షెహబాద్ వివరించారు. అయితే, భారత్‌పై పాక్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు కూలిపోయిన విషయాన్ని మాత్రం ఆయన చెప్పకపోవడం గమనార్హం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సైనిక స్థావరాలు, పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడి చేసింది. దీంతో న్యూఢిల్లీ ప్రతిదాడికి దిగింది. అత్యంత కచ్చితత్వంతో పాక్‌లోని దాదాపు డజను సైనిక స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. ఇందులో ఆ దేశానికి అత్యంత కీలకమైన పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ ఉన్న చక్లాలలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు సర్గోదా, భోలారీ వైమానిక స్థావరాలున్నాయి. దాడుల్లో ఇవి ధ్వంసమైన తీరు ఉపగ్రహ చిత్రాల్లో బయటికొచ్చింది. పాక్ వాయుసేనకు చెందిన దాదాపు ఐదోవంతు మౌలిక వసతులు, ఫైటర్‌జట్లు భారత్ దాడిలో ధ్వంసమైనట్లు సమాచారం.

## పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించేందుకు ఎంపిల బృందం



**న్యూఢిల్లీ, మే 17:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపిల పేర్లను శనివారం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఎంపిలు శశిథరూర్(కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్ (బిజెపి), బైజయంత్ పాండా (బిజెపి) సంజయ్ కుమార్ ఝా (జెడియు), కనిమొళి (డిఎంకె), సుప్రియా సూలే (ఎన్సీపి, ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసేన) విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో అయిదు దేశాలకు వెళతాయి. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏ విధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. వీరు ముఖ్యంగా అయిదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు. పాక్ బెదిరింపులకు దీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే ఖచ్చితంగా లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్తాన్ అనుసరిస్తున్న పాత్రను దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించడం. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్, పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది.

## బిన్‌లాడెన్ ఆపరేషన్ తరహాలోనే 'సిందూర్': ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్



**లక్నో, మే 17:** ఆపరేషన్ సిందూర్‌పై భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఉగ్రవాది బిన్ లాడెన్‌ను అమెరికా వేటాడి అంతమొందించిన ఘటనతో ఆపరేషన్ సిందూర్‌ను పోల్చారు. భారత్ మును పెన్నడూ లేని విధంగా పాకిస్థాన్‌లోకి చొచ్చుకొని వెళ్లి మరీ ఉగ్రమూకలను ఏరిపారేసిందని చెప్పారు. 2 మే 2011న అమెరికా దళాలు ఇదే విధంగా వ్యవహరించాయని లాడెన్ పేరు ప్రస్తావించకుండా ధన్‌ఖడ్ మాట్లాడారు. ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది. శాంతియుత వాతావరణానికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉగ్రవాదుల్ని తుదముట్టించడం ద్వారా ఒక గ్లోబల్ బెంచ్ మార్క్‌ను సెట్ చేసిందని ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ధన్‌ఖడ్ అన్నారు.

భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసిందని, ఉగ్ర శిబిరాలకు మాత్రమే నష్టం వాటిల్లిందని చెప్పారు. అమెరికా చరిత్రలో అత్యంత విషాద ఘటనగా మిగిలిన ఘటన వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై 11 సెప్టెంబర్ 2001లో (9/11) అల్‌ఖైదా జరిపిన ఉగ్రదాడి. ఈ దాడిలో దాదాపు మూడువేల మంది ప్రాణాలు కోల్పోయారు.

18-5Pg6exHMNWJQE.qxd:18-5Pg6exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1



# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

## - పట్టువస్త్రాలు సమర్పించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మే 17 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళ క్షేత్రంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామివార్ల బ్రహ్మ రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం వైశాఖ శుద్ధ బహుళ పంచమి శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగింది. ఈనెల 9వ తేది శుద్ధ ద్వాదశి శుక్రవారం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, బలిహారణ, మంగళహారతి కార్యక్రమాల కొనసాగాయి. ఉదయం రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రధానాలయంలో లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పట్టువస్త్రాలతో ఘనంగా సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహస్వామివారి ఉత్సవమూర్తులను మంత్రి పయ్యావుల కేశవ్ మోస్తూ మేళతాళాల నడుమ ప్రత్యేకంగా ముస్తాబుచేసిన రథంవద్దకు తీసుకురాగా రథంలో ప్రతిష్టించి బ్రాహ్మణులు మడుగుతేరు కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా మంత్రి పయ్యావుల కేశవ్ రథాన్ని లాగారు. సాయంత్రం రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులు నమో నారసింహ అంటూ బ్రహ్మరథాన్ని (ధూళోత్సవం) నిర్వహించారు. ఉద్భవలక్ష్మి ఆలయంవద్ద నుండి ప్రధాన ఆలయమున్న కొండచుట్టూ రథాన్ని లాగి తిరిగి యథాస్థానానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం అరగంటపాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, సీఎఫ్‌వో డి.పాండురంగారెడ్డి, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండురావుస్వామి, వాసుస్వామి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ జిల్లా జైలు సూపరింటెండెంట్ హంసా పాల్ బదిలీ

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని జిల్లా జైలు సూపరింటెండెంట్ హంసా పాల్ బదిలీ అయ్యారు. ఆయన్ని రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి బదిలీ చేసారు.దాంతో పాటు నెల్లూరులోని శిక్షణ కేంద్రానికి అటాచ్ చేశారు. జైళ్లశాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్లుగా ఉన్న మహ్మద్ ఇర్ఫాన్, కాంతారాజ్, వెంకటరెడ్డిలను అదనపు సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పించారు. మహ్మద్ ఇర్ఫాన్‌ను విజయవాడ కారాగారానికి, కాంతారాజ్‌ను గుంటూరు, వెంకటరెడ్డిని చిత్తూరు జైలుకు బదిలీ చేస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుతం విజయవాడ జైలు సూపరింటెండెంట్‌గా ఉన్న హంసా పాల్ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విధేయుడిగా ముద్రపడ్డారు. గతంలో అక్రమాస్తుల కేసులో జగన్ బృందం చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్నప్పుడు పాల్ అక్కడ జైలర్‌గా ఉన్నారు. జగన్ పాలనలో జరిగిన అక్రమాలకు సంబంధించిన కేసుల్లో నిందితులు విజయవాడ జైలులోనే రిమాండ్‌లో ఉన్నారు. దీంతో ఇక్కడి పర్యవేక్షకుడిని బదిలీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పచ్చని చెట్లను పెంచుదాం, ఎండ వేడిమిని అధిగమిద్దాం..

## ఎన్టీఆర్‌జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పచ్చదనానికి ప్రాధాన్యతానిచ్చి చెట్లను పెంచడం ద్వారా ఎండ వేడిమిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో "బీట్ ద హీట్" నినాదంతో సత్యనారాయణపురం సర్కిల్ 2 కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమానికి భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై స్వచ్ఛత కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాల విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి వాటిని విజయవంతం చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. ఎండ వేడిని అధికమించేందుకు చెట్లను నాటి సంరక్షించడమే ఏకైక మార్గం అన్నారు. సాధారణంగా పట్టణాలలో ఎక్కువ శాతం భూమి కాంక్రీట్ తో కప్పబడి ఉంటున్న కారణంగా మొక్కలు పెరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల పట్టణ ప్రాంతంలోని ప్రజలు అధిక వేడిమి బారిన పడతారన్నారు. దీనిని అధికమించేందుకు ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేట్ స్థలాలో కూడా మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.



బీట్ ద హీట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్టీఆర్‌జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి

# సేంద్రియ ఎరువుల గుంతలపై అవగాహన కల్పించండి : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశుద్ధం సమస్యకు చెక్ పెట్టేందుకు సేంద్రియ ఎరువుల గుంతల(కంపోస్ట్ పిట్)పై పెద్దఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్టీఆర్ జిల్లాకలెక్టర్ లక్ష్మీశ అన్నారు.మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో తొలివిడత లక్ష్యమైన 17 వేల గుంతలకు అంచనాలు రూపొందించాలన్నారు. వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. శనివారం జిల్లాలోని జి.కొండూరులో సేంద్రియ ఎరువుల గుంతల తవ్వకం కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో సేంద్రియ ఎరువుల గుంతలను ప్రజలు ఎలాంటి ఖర్చు లేకుండా ఏర్పాటు చేసుకోవచ్చున్నారుఏ. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు రకాల గుంతలు అందుబాటులో ఉన్నాయన్నారు.. టైప్2లో మీటరు వ్యాసంతో 3 అడుగుల లోతుగల గుంతలను రెండింటిని వాటికి తవ్వినమట్టిని ఒక అడుగు వదిలి చుట్టూ గుట్టగా వేయాలన్నారు,. దీనికి రెండు పనిదినాలు కల్పిస్తారు. ఇంటివద్ద వంట గది వ్యర్థాలతో ఇతర ఇంటి వ్యర్థాలతో వీటిని నింపి ఒక గుంత నిండిన తరువాత రెండో గుంత ఉపయోగించడం జరుగుతుంది. టైప్ 1 కంపోస్టు పిట్ పశువులు కలిగిన ఇళ్ల లేదా పశువుల షెడ్ల వద్ద ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. 1.5 మీ. పొడవు, 1.5 మీటర్ల వెడల్పు, 3 అడుగుల ఒకటి లేదా రెండు గుంతలను పశువులు కలిగిన ఇళ్ల వద్ద/పశువుల షెడ్ల వద్ద ఏర్పాటు చేసుకుంటారు వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చేందుకు నిర్మాణం చేయడం జరుగుతుందని, ఒక గుంత నిర్మాణానికి మూడు పనిదినాలు చొప్పున రెండింటికీ ఆరు పనిదినాలు కల్పిస్తారు. ఈ గుంతల ద్వారా పశు వ్యర్థాలను, పశువుల పేడ వంటివాటిని ఇందులో వేసి కంపోస్టుగా మార్చవచ్చు. దీనివల్ల పారిశుద్ధం మెరుగుపడటంతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటుందన్నారు. కంపోస్టు పిట్‌లతో సరైన విధానంలో వివిధ వ్యర్థాలు పూర్తిస్థాయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, వీటిని మనం రసాయన ఎరువుల జోలికి పోకుండా ఆరోగ్యకరంగా ఎరువును పొలాలకు ఉపయోగించుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశవివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. మిగిలిన వారికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్యకుమారి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రక్తపోటు శిభిరాన్ని కలెక్టర్ లక్ష్మీశపారంభించి రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు.

# లిక్కర్ స్కామ్ పూర్తిగా రాజకీయ ప్రేరేపితం

## జగన్ అరెస్టే లక్ష్యంగా దీన్ని సృష్టించారు : మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కామ్ పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, జగన్ అరెస్టే లక్ష్యంగా దీన్ని సృష్టించారని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) తెలిపారు. వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పేర్ని మీడియాతో మాట్లాడారు. ఒక్క ఆధారం కూడా లేకుండా సాక్షుల స్టేట్‌మెంట్లతో కేసు నడిపిస్తున్నారని, స్కిల్ స్కామ్ కేసులో జైలుకు పంపారన్న కక్షతోనే చంద్రబాబు కుట్రను నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఎపి లిక్కర్ స్కామ్ రాజకీయ ప్రేరేపితమని అత్యున్నత న్యాయస్థానం బెయిల్ రిజక్టు ఆర్డర్‌లోనే స్పష్టంగా పేర్కొనడం కూటమి కక్షసాధింపులకు నిదర్శనమని తెలిపారు. కృష్ణమోహన్‌రెడ్డి, ధనంజయరెడ్డి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన ఆర్డర్‌లో ప్రస్తావించిన అంశాలను చూస్తే ఈ విషయం తేటతెల్లమవుతోందన్నారు. ఇది పూర్తిగా తప్పుడు కేసని అన్నారు. ధనంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి ఇద్దరూ ఎవరికీ లబ్ధి కలిగించాలని సిఫార్సు చేయలేదని అన్నారు. ఈ కేసులో ఆధారాలు లేవని విచారణ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ తప్పుకున్నారని, ఆనంతరం అనుకూల అధికారిని తీసుకొచ్చారని పేర్కొన్నారు. భారతీ సిమెంట్స్‌ను అమ్మేశారని, అయినా దానితో సంబంధం ఉందని జగన్‌పై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రిటైర్డ్ ప్రభుత్వాధికారులు కృష్ణమెహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డిల బెయిల్ పిటీషన్లను తిరస్కరిస్తూ సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఆర్డర్‌లో ప్రస్తావించిన అంశాలను చూస్తే ఈ విషయం తెట్టతెల్లమవుతోందని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్ళిన చంద్రబాబు దానికి ప్రతిగా కక్షతోనే ఈ తప్పుడు కేసును సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి తప్పుడు కేసులతో వైయస్ జగన్‌ను భయపెట్టాలని అనుకోవడం వారి అవివేకమని అన్నారు. తాజాగా కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డిల బెయిల్‌ను సుప్రీంకోర్ట్ తిరస్కరించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ఆర్డర్‌లో ఈ కేసు రాజకీయ ప్రేరేపితంగా కనిపిస్తున్నప్పటికీ ఏపీ ప్రభుత్వ వాదనలు కేసు దర్యాప్తు కీలక దశలో ఉన్నదని పదేపదే చెబుతున్నారు కాబట్టి, న్యాయస్థానాలు పోలీస్ విచారణలో తలదూర్చకూడదనే కారణంతో బెయిల్ ఇవ్వడం లేదని చెప్పారు. అంటే సుదూరంలోని సుప్రీంకోర్ట్ న్యాయస్థానానికి కూడా ఇది రాజకీయ ప్రేరేపిత, కక్షసాధింపు కేసు అని అర్థమయ్యింది. కానీ ఇక్కడ ఉన్న మీడియాకు మాత్రం పొరపాటున ఇది కక్షసాధింపు అని కనిపించదు. ఎందుకంటే రాష్ట్రంలో సర్వం చంద్రబాబు మయం అయిపోయింది. సాధారణంగా ఎక్కడైనా ఒక పిటీషన్ వస్తే దానిపై ఏ విచారణా సంస్థ అయినా ఒక్కో ఆధారాన్ని సేకరిస్తూ, దానిని బట్టి ఎవరి పాత్ర దానిలో ఉందో నిర్ధారించుకుంటూ ముందుకు సాగుతారు. కానీ లిక్కర్ కేసులో వైయస్ జగన్ లక్ష్యంగా కేసును మొదలుపెట్టారు. ఎక్కడా ఒక్క సాక్ష్యం, ఒక్క ఆధారం లేకుండానే ఎవరినో పట్టుకోవడం, వారిని బెదిరించడం వారి వాగ్మూలంతో మరొకరిపై కేసు నమోదు చేయడం చేస్తున్నారు. స్కిల్ స్కామ్‌లో రూ. 370 కోట్ల ప్రజాధనంను లూటీ చేసిన ఘటనలో చంద్రబాబు ఆధారాలతో సహా దొరికిపోయారు. నాడు ఏలేరు స్కామ్ నుంచి నేడు స్కిల్ స్కామ్ వరకు దేనిపైనా విచారణ ముందుకు సాగనివ్వకుండా ఆయన తన పరపతిని, డబ్బును వినియోగించి స్టేలు తెచ్చుకుని కొనసాగుతున్నారు. ఆయన రాజకీయ జీవితం అంతా స్టేల మీదనే కొనసాగుతోంది



# రైలు ప్రయాణికుల మొబైల్స్ చోరీలపై ఆర్‌పిఎఫ్ డేగ కన్ను!

## ఆపరేషన్ అమానత్ కింద మొబైల్ రికవరీలు

**గుంతకల్లు రైల్వే,మే 17,ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల రక్షణ,భద్రతలపై రైల్వే రక్షకాదళం(ఆర్‌పిఎఫ్) డేగా కళ్లతో ప్రత్యేక దృష్టి సారించింది. దక్షిణ మధ్య రైల్వేలోని రైల్వే రక్షణ దళం ప్రయాణికులకు గణనీయమైన సేవలను అందించే దిశలో భాగంగా ఆపరేషన్ అమానత్ కింద ప్రయాణికులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను అత్యాధునిక సాంకేతిక పరిజా ్ఞనంతో శోధించి గుర్తించడం ద్వారా తిరిగి పొందడానికి డిజిటల్ సాధనాలను సమర్థవంతంగా తన ప్రయత్నాలను విస్తృతంగా విస్తరించింది. ఏప్రిల్ 3న సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సిఇఐఆర్) పోర్టల్‌కు యాక్సెస్ ఇచ్చిన తర్వాత, ఆర్పీఎఫ్ సైబర్ సెల్ వెంటనే రంగంలోకి దిగింది. తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని స్పష్టమైన ఫలితాలుగా మార్చింది. రైలు మదద్ ద్వారా సంఘటనను నివేదించి నమోదు చేసినప్పుడు మాత్రమే కోల్పోయిన సొత్తును రికవరీ చేయడానికి ఆర్‌పిఎఫ్ అధికారం ఉంది. ఈకేసులో ఫిర్యాదుదారు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ అభివృద్ధి చేసిన సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ ఆధారిత ట్రాకింగ్, పోయిన లేదా దొంగలించబడిన పరికరాలను బ్లాక్ చేయడానికి వీలవుతుంది. అయితే ఆర్‌పిఎఫ్ ప్రత్యేక సైబర్ సెల్ జోన్ వ్యాప్తంగా రికవరీ ఆపరేషన్లను నడపిస్తున్నది. విజయవాడ డివిజన్ నుంచి ఏప్రిల్ 13న మొదటి ఫిర్యాదు నమోదైంది. అప్పటి నుంచి ఆర్‌పిఎఫ్ సైబర్ సెల్ దక్షిణ మధ్య రైల్వేలో మొత్తం 123 ఫిర్యాదులను పరిష్కరించింది.



# వ్యక్తిగత లాభం కోసం కాకుండా సమాజోద్ధరణకై విద్యను ఉపయోగించాలి

## ఆవిష్కరణ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు చేరాలి

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

## ఘనంగా జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం

**అనంతపురం సిటీ, మే 17 ప్రభాతవార్త** విద్యార్థులు తమ విద్యను వ్యక్తిగత లాభం కోసం కాకుండా సమాజోద్ధరణకై ఉపయోగించాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సూచించారు.జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం ఎన్టీఆర్ ఆడిటోరియంలో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.హెచ్.సుదర్శనరావు అధ్యక్షతన నిర్వహించారు.జేఎన్టీయూ కులపతి హోదాలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ హాజరుకాగా,ఐఐటి కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎంఆర్. మాధవ్ ముఖ్యఅతిథిగా.పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లారెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.సత్యనారాయణ చావకు గౌరవ డాక్టరేట్ ను రాష్ట్ర గవర్నర్ ప్రధానం చేశారు..అదే విధంగా 26 మంది విద్యార్థులకు 41 బంగారు పథకాలను గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అందజేశారు అన్ని విభాగాలలో ప్రతిభ చూపి పూజిత్ కుమార్ రెడ్డి అత్యధికంగా ఆరు బంగారు పథకాలు,సుప్రజా నాలుగు బంగారు పతకాలను అందుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు యువతను సిద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా సంస్కరణలకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. జాతీయ విద్యా విధానం (వినిశి) 2020 అమలు ద్వారా కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు, ప్రవేశ నిష్క్రమణ ఎంపికలు, బహుళక్రమశిక్షణా కోర్సులు మరియు ఎంపికఆధారిత క్రెడిట్ వ్యవస్థలను ప్రవేశపెట్టిందన్నారు..రొటీన్ లెర్నింగ్ నుండి నైపుణ్య అభివృద్ధి, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత ఆవిష్కరణలపై దృష్టి మళ్లిందన్నారు.అనంతపురం జేఎన్టీయూ ఇప్పటికే ఎన్ఈపి 2020 సిఫార్సులను అమలు చేసి దాని ప్రయోజనాలను పొందుతోండటం హర్షించదగ్గ విషయమన్నారు.మీ అభ్యాసం సమాజ భాగస్వామ్యంగా మారనివ్వాలని గ్రామీణ భారతదేశం కోసం స్వచ్ఛందంగా ముందుకు సాగి ఆవిష్కరణలు చేయాలని స్థిరమైన పరిష్కారాలను నిర్మించాలని సూచించారు.ఈ గ్రామాల భూమిలో, మీ ప్రభావం కార్పొరేట్ బోర్డు గదులను దాటి అట్టడుగు స్థాయి వరకు చేరుకోవాలని ఆకాంక్షించారు."చీమను చూసి క్రమశిక్షణను నేర్చుకో, భూమిని చూసి ఓర్పును నేర్చుకో, చెట్టును చూసి ఎదుగుదల నేర్చుకో, ఉపాధ్యాయుని చూసి సుగుణాలను నేర్చుకో" అని భారత మాజీ రాష్ట్రపతి భరతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ ఒక సందర్భంలో మాట్లాడారని విద్యార్థులకు గుర్తు చేశారు.ప్రపంచం మీ ఆలోచనలు, మీ నాయకత్వం, మీ కరుణ కోసం ఎదురు చూస్తోందని ధైర్యంగా వినయంతో ముందుకు సాగండని సూచించారు.అదే విధంగా జేఎన్టీయూ అనంతపురం వారసత్వాన్ని గర్వంగా ముందుకు తీసుకెళ్లండని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీపట్టాలు అందుకున్న విద్యార్థులు అందరిని గవర్నర్ అభినందనందించారు. ముఖ్యఅతిథిగా హాజరయిన ఐఐటి కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొ.ఎంఆర్. మాధవ్ మాట్లాడుతూ ఈ కాన్వకేషన్ మీ ప్రయాణానికి ముగింపు కాదని,కొత్త ప్రారంభమని దేశం యొక్క భవిష్యత్తును రూపొందించే అభ్యాసకులు, నాయకులు, సృష్టికర్తలని సూచించారు.

# తిరుమలలో గొల్లశరభయయాదవ్ విగ్రహం ఏర్పాటుచేయాలి

## - సిఎస్‌కు యాదవ సంక్షేమ ఛైర్మన్ వినతి



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయం తలుపులు తెరిచే సన్నిధిగొల్ల తొలివ్యక్తి శరభైయాదవ్ విగ్రహాన్ని తిరుమలలో ఏర్పాటుచేయాలని రాష్ట్ర యాదవసంక్షేమ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ జి.నరసింహయాదవ్ కోరారు. నేటికీ ఆ దేవదేవుని ప్రధమదర్శనం సన్నిధిగొల్లలకేనని ,అంతటి ప్రాధాన్యత ఉన్న కులంలో శరభైయాదవ్ తొలిసారిగా స్వామివారు తిరుమలకు వేంచేసిన రోజుల్లో పుట్టలో దాగివున్న సమయంలో తొలుత గుర్తించి గోమాత పాలుఇచ్చేలా ఈయన చేసినసేవలు నిదర్శనమన్నారు. దేశంలో అతిపెద్దకులమైన యాదవకులానికి న్యాయం చేయాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. ప్రధమంగా వేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం కలిగి వున్న యాదవ వంశంలో శరభైయాదవ్ సన్నిధి గొల్లఅని, ఈ మేరకు యాదవసంఘం తొలి సమావేశంలో దీన్ని ప్రతిపాదించి ప్రభుత్వానికి పంపారు. తిరుమలలో తరిగొండ వెంగమాంబ, అనంతాళ్వారు, తిరుమలనంబి,బావాజీ మహంతు స్వామిభక్తులకు మఠాలు, ఉద్యానవనాలు ఉన్నాయని, సన్నిధిగొల్లలకు ఎలాంటి జ్ఞాపకాలు లేవన్నారు. దీన్నిబట్టి తిరుమలలో నిజమైన భక్తుడు శరభైయాదవ్ విగ్రహం ఏర్పాటుకు చూడాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసి తమ విజ్ఞప్తి చేస్తామని నరసింహయాదవ్ తెలిపారు. ఈ విషయంపై యాదవసంఘం నాయకులు ఈతమాకుల హేమంత్‌కుమార్‌యాదవ్, చింతాభరణియాదవ్, మునస్వామి యాదవ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రపై ప్రజలను చైతన్యవంతులను చేద్దాం : డిఎఫ్‌ఎస్‌ఒ ఎ.రవీంద్రరావు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** పరిసరాలను పరిశుభ్రపరచడంతో పాటు ప్రజలను చైతన్యవంతులను చేయడం ద్వారా స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాలను చేరుకోగలుగుతామని జిల్లా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి ఎ.రవీంద్రరావు అన్నారు. స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో గల జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా కార్యక్రమంలో డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి ఎ.రవీంద్రరావు, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ జె.సుమన్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల డీసీవో ఎ.మురళీకృష్ణలు, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు. బీట్ ది హీట్ ఇతివృత్తంతో ఈ నెల స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జరుపుతున్న నేపథ్యంలో రవీంద్రరావు.. సహచర అధికారులతో కలిసి కార్యాలయ సందర్శకులకు చల్లని తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమిచ్చి, ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి మూడో శనివారం ప్రభుత్వ కార్యాలయాలు, ఆవరణల్లో ప్రత్యేకంగా స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి అధికారి, సిబ్బంది ఇందులో పాల్గొనడం బాధ్యతగా గుర్తెరగాలని అప్పుడే ప్రజలు చైతన్యవంతులై స్వచ్ఛందంగా స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కాగలుగుతారన్నారు. కార్యాలయానికి వచ్చే సందర్శకులకు పచ్చదనం, పరిశుభ్రత గురించి చాటిచెప్పే విధంగా నినాదాలతో కూడిన స్టిక్కర్లను ప్రదర్శించాలన్నారు.



జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా కార్యక్రమంలో డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు

# అసలైన లిక్కర్ స్కాం కూటమి ప్రభుత్వంలోనే ఉంది

## - వైఎస్సార్సీనేత అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, మే 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న కక్షసాధింపు రాజకీయాలకు భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజకీయ నాయకులపైనే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్‌లపై కూడా అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. కొందరు అధికారులకు పోస్టింగ్స్ కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల వాళ్లు కూడా విస్తుపోయే పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో స్కిల్ స్కాంలో చంద్రబాబును సాక్షాధారాలతో అరెస్ట్ చేశారని, ఈ ప్రభుత్వంలో ఏదో ఒక విధంగా జగన్‌పై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారన్నారు. సర్వీస్‌లో ఉన్న వారినే కాకుండా రిటైర్డ్ అయిన అధికారులను కూడా అరెస్ట్ చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ కార్యదర్శిగా పని చేసిన ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, ఓఎస్డీగా పని చేసిన కృష్ణమోహన్‌రెడ్డిని అరెస్ట్ చేయడం కక్షసాధింపు చర్యల్లో భాగమేనన్నారు. లిక్కర్ వ్యవహారంలో ఆధారాలు లేకపోయినా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. 2014 నుంచి 2019 వరకు ఏ డిస్టలరీ ద్వారా మద్యం సరఫరా జరిగిందో అవే డిస్టలరీల నుంచే వైఎస్ జగన్ హయాంలోనూ జరిగాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కూడా అవే డిస్టిలరీలు మద్యం సరఫరా చేస్తున్నాయని తెలిపారు. వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ ఎలాంటి ఆధారాలు లేకపోయినా..తప్పుడు కేసులు పెడుతూ, అందులో అందరి పేర్లు చేరుస్తూ, తప్పుడు సాక్షాలు సృష్టిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చర్యల కారణంగా భవిష్యత్‌లో రాష్ట్రంలో ఏ అధికారీ పనిచేయలేని పరిస్థితిని తీసుకొస్తున్నారన్నారు.

# 23లోగా ఆడిట్ రిపోర్ట్స్, నోడ్యూస్ సర్టిఫికెట్లు సమర్పించండి

## - రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు ఎన్నికల అధికారుల ఆదేశం

**గుంతకల్లు రైల్వే,మే 17,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలకమండలిలు తమ తమ ఇన్‌స్టిట్యూట్‌లకు సంబంధించిన ఆడిట్ రిపోర్ట్స్,విద్యుత్,వాటర్ బకాయిలకు సంబంధించిన నోడ్యూస్ సర్టిఫికేట్లను ఈ నెల 23లోగా రైల్వే యాజమాన్యానికి సమర్పించాలని సంబంధిత ఉత్తర్వులు జారీ చేశారు. కాలవ్యవధి పూర్తి అయిపోయిన రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు డివిజన్ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. రాయలసీమ,గుంతకల్లు రైల్వేడివిజన్ పరిధిలో పాకాల,గుత్తి,రేణిగుంట, నందలూరు, కడప,గుంతకల్లు,డోన్,రాయచూరులలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల నిర్ణీత కాలవ్యవధి పూర్తై మూడు నెలలు అవుతోంది. కాగా 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన తనిఖీ నివేదికలను (ఆడిట్ రిపోర్ట్స్), విద్యుత్, వాటర్ బకాయిలను సంబంధించిన నోడ్యూస్ పత్రాలను(సర్టిఫికేట్) ఈ నెల 23లోగా సమర్పించాలని, ఎన్నికలు అయి కొత్త కమిటీలు ఏర్పడే వరకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలకు పాల్పడరాదని ఎన్నికల అధికారులు తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రైల్వే యాజమాన్యం జూన్/జూలై మాసాల్లో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల పాలకమండలిలకు ఎన్నికలు నిర్వహించేందుకు రైల్వే ఎన్నికల అధికార వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి.

# రాకెట్ ప్రయోగాల రాచబాట.. దేశానికి రక్షణకోట



**శ్రీహరికోట (తడ), మే 17 ప్రభాతవార్త** శ్రీహరికోట అనే ఒక దీవి గత ఆరు దశాబ్దాలుగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు గుండెకాయలా మారింది. రాకెట్ ప్రయోగాల రాచబాటగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న శ్రీహరికోట ప్రస్తుతం దేశ రక్షణకు రక్షణ కోటగా ఎదిగింది. ఆదివారం ఉదయం జరుపుతున్న పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ద్వారా రక్షణ రంగానికి సేవలు అందించేందుకు ఇఒఎస్09 అనే ఉపయోగాత్మక ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇటీవల దేశ సరిహద్దుల్లో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణం నేపథ్యంలో మన రక్షణ రంగానికి సహాయపడే ఉపగ్రహాన్ని ఇక్కడి నుంచి ప్రయోగిస్తున్నారు. ఇప్పటికే వంద రాకెట్లు ప్రయోగించి చరిత్ర సృష్టించిన ఇస్రో ఆదివారం నాటి ఉపగ్రహంతో మరో చరిత్రకు శ్రీకారంచుట్టనుంది. శ్రీహరికోట పేరు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మార్మోగుతోంది. బుల్లి రాకెట్లతో మొదలై అతిపెద్ద జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్ల దాకా ఎదిగిన మన షార్ నేడు అంతరిక్షం నుంచి దేశానికి వివిధ సేవలు అందించే ఉపగ్రహాలతో పాటు ఉగ్రవాదుల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టే శక్తివంతమైన ఉపగ్రహం ప్రయోగానికి సిద్ధమైంది. ఇఒఎస్09 అనే ఉపగ్రహం రీశాట్ సిరీస్‌లో ఒకటి. సింథటిక్ అపర్చర్ రాడార్ ఇందులో కీలకమైన పరికరం. అత్యంత శక్తివంతమైన అధునాతన కెమెరాలను ఈ ఉపగ్రహంలో ఉంచి ప్రయోగిస్తున్నారు. 2.4 కిలోవాట్ల పవర్ కలిగిన ఈసుమారు 1700 కిలోల ఉపగ్రహం ఐదేళ్ల పాటు అంతరిక్షం నుంచి దేశానికి రక్షణ రంగ సేవలు అందించనుంది. శ్రీహరికోటలో ఇప్పటికే మొదటి, రెండవ ప్రయోగ వేదికలు ఉన్నాయి.

# సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ తో ఏపీఈపీడీసీఎల్ అవగాహన ఒప్పందం




**విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) డేటా ఆధారిత నిర్ణయాలను బలోపేతం చేసుకొనేందుకు సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ (సిపిఆర్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. శనివారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఆధ్వర్యంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం సీజీఎం పి శ్రీనివాస్, సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ ప్రెసిడెంట్ చొక్కాకుల శ్రీనివాస్ ఎంఓయూ పై సంతకాలు చేసారు. ఢిల్లీ కి చెందిన సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని కమర్షియల్ టాక్స్,

మిగతా 8లో..

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26





## మానవత్వం చాటుకున్న హోంమంత్రి అనిత

**- రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి స్వయంగా సపర్యలు**

**విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త**




ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మరోసారి మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి స్వయంగా సపర్యలు చేశారు. ఈ ఘటన విశాఖపట్నంలో చోటుచేసుకుంది. విశాఖ నగరంలోని తాడిచెట్లపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగి అచేతన స్థితిలో పడిన ఓ యువకుడిని చూసి హోం మంత్రి అనిత చలించిపోయారు. అటుగా ఎయిర్ పోర్ట్ కు వెళుతున్న ఆమె ఘటనను చూసి తక్షణమే కాన్వాయ్ ఆపి సహాయక చర్యలు చేపట్టారు. ఘటన స్థలానికి వెళ్లి గాయాలపాలైన ఓ వృద్ధురాలు సహా పలువురికి ఏం కాదమ్మా.. అంటూ ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించడం కోసం సమీప హాస్పిటల్‌కు తరలించాలని పోలీసులను ఆదేశించారు.

## డిప్యూటీ మేయర్ కోసం పట్టు..

# ఉత్కంఠకు త్వరలో తెర..

**- ఎవరికి వారే పావులు కదుపుతున్న కూటమి నేతలు**
**- డిప్యూటీ మేయర్ పదవీ కోసం పోటా పోటీ**
**- తమకే ఇవ్వాలంటూ పట్టుబడుతున్న జనసేన**
**- జనసేనకు పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తామంటూ మూర్తియాదవ్ బహిరంగ లేఖ**
**- టీడీపీ నుంచి గంధం శ్రీనివాస్.. జనసేన నుంచి ఉషశ్రీ, దల్లి గోవిందరెడ్డి పేర్లు పరిశీలన**
**- యాదవ సామాజిక వర్గం నుండి 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లీ హేమలత పేరు పరిశీలన**
**- ఏదేమైనా కాపు వర్గానికే పదవి? కాదు కాదు యాదవ వర్గానికి ?**
**- నిమ్మకి నీరు ఎత్తినట్టు అధినాయకులు**



**విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త**

జీవీఎంసీ డిప్యూటీ మేయర్ పదవిపై ఎవరికి వారే ఆశలు పెట్టుకుంటున్నారు. సోమవారం ఈ ఎదురు చూపులకు తెర పడనుంది. ఈ మేరకు కూటమి పెద్దలు అమరావతిలో కూర్చొని ఒక నిర్ణయానికి రానున్నారు. ఈ సమావేశంలోనే డిప్యూటీ మేయర్ ఎవరు అనేది తేలన ఉంది. అయితే కూటమి కార్పొరేటర్లు ఎవరి బలం బలగం చూపించుకుంటున్నారు. తమకు తెలిసిన అధినేతలతో నేరుగా మంతనాలే చేస్తున్నట్లు సమాచారం. డిప్యూటీ మేయర్ తమకే ఇవ్వాలని జనసేన గట్టిగా పట్టుబడుతోంది. కానీ టీడీపీ మాత్రం ఈ పోస్టులు వదులుకోడానికి సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. దీంతో ఇరు పార్టీల మధ్య ఈ పదవి చిచ్చు పెట్టేలా ఉంది. ఈ నెల 19వ తేదీన ఎన్నిక జరగనుండగా.. ఇప్పటి వరకు ఈ పదవి ఎవరికి ఇవ్వాలన్న పంచాతీయ మాత్రం తేలడం లేదు. మేయర్ పీఠాన్ని టీడీపీ ఎగరేసుకు పోవడంతో డిప్యూటీ మేయర్ తమకు కేటాయించాలని జనసేన కార్పొరేటర్లు డిమాండ్ చేస్తున్నారు. మొదట్లో అంత పట్టు లేకపోయినా ఎన్నిక సమయానికి డిప్యూటీ మేయర్ పై ఎవరికి వారే పావులు కదుపుతున్నారు. లేని పక్షంలో రాజీనామా చేస్తామని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తనకు కాకుండా జనసేనలో ఎవరికైనా కార్పొరేటర్కు డిప్యూటీ మేయర్ పదవి ఇప్పించాలని శుక్రవారం పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు లేఖ రాయడం సంచలనంగా మారింది. దీనిపై టీడీపీ, జనసేన అధినాయకులు స్థానిక సభ్యులను ఎలా బుజ్జగిస్తారన్నది చర్చనాయాంశమవుతోంది. ముందు జనసేనకే అని.. అవిశ్వాస తీర్మానం నెగ్గిన జనసేన కూడా పదవిపై కొంత పట్టు బిగిస్తున్నట్టే ఉంది. టీడీపీ నుంచి పెద్దగా వ్యతిరేకత కనిపించలేదు. పాలకవర్గ పదవీ కాలం కేవలం 11 నెలలు మాత్రమే ఉంది. ఈ సమయంలో ఈ పదవిని వదులుకోకూడదని టీడీపీ కార్పొరేటర్లు కూడా గట్టి పట్టుదలతో ఉన్నారు. దీంతో ఈ పదవిని జనసేనకు ఇవ్వొద్దని టీడీపీ పెద్దలపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. అవసరమైతే రెండో డిప్యూటీ మేయర్ పదవిని కేటాయించాలని పట్టుబడుతున్నారు. అయితే జనసేన కార్పొరేటర్లు మాత్రం అందుకు అంగీకరించడం లేదు. ముందు అనుకున్న ఒప్పందం ప్రకారం డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించాలని తెగేసి చెబుతున్నారు. ఆ పార్టీలో కూడా ఈ పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది. గంధం వర్సెస్ పెద్దిశెట్టి డిప్యూటీ మేయర్ పదవిపై పార్టీల అధినాయకులు తేల్చకపోవడంతో ఇరు పార్టీల్లోను ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇది టీడీపీ, జనసేన పార్టీలకు కొత్త చిక్కులు తెచ్చే పెట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. టీడీపీలో 10 మంది వరకు ఈ పదవి కోసం పోటీ పడుతుండగా.. జనసేనలో ఉన్న 14 మంది రేసులో ఉన్నారు. జీవీఎంసీ ఎన్నికల్లో జనసేన నుంచి గెలిచిన ముగ్గురితో పాటు వైసీపీ నుంచి వచ్చిన 11 మంది కూడా డిప్యూటీ మేయర్ పదవిని ఆశిస్తుండడం గమనార్హం. ఎవరికి వారు.. ఎవరి స్థాయిల్లో వారు.. సీనియర్ల ద్వారా అధినాయకుడి ఆశీస్సులు దక్కించుకోడానికి తెర వెనుక ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు. అయితే ప్రధానంగా ఇరుపార్టీల నుంచి ఇద్దరి పేర్లు గట్టిగా వినిపిస్తున్నారు. టీడీపీ నుంచి 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావుకు డిప్యూటీ మేయర్

మిగతా 8లో..

## మేయర్ పీలా శ్రీనివాస్‌కు సెక్యూరిటీ

**విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త**

విశాఖ మేయర్ పీలా శ్రీనివాస్‌కు ప్రభుత్వం సెక్యూరిటీ కల్పించింది. తనకు భద్రత కల్పించాలంటూ మేయర్ చేసిన అభ్యర్థనకు స్పందించిన ప్రభుత్వం ఆయనకు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మేయర్‌కు వన్ ప్లస్ వన్ 24గంటలు సెక్యూరిటీ కల్పించాలంటూ పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేసింది.

# అంతర్జాతీయ ప్రమాణాలతో స్కేట్ బోర్డింగ్ పార్క్ నిర్మాణం

**విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త**

వియంఆర్‌డిఎ పార్క్ ఆవరణలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్కేట్ బోర్డింగ్ పార్క్ నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని 2026 నేషనల్ గేమ్స్ నాటికి పనులను పూర్తి చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్, ఐఎఎస్‌లు పేర్కొన్నారు. వుడాపార్క్‌లో ఉన్న స్కేటింగ్ రింక్‌లను పరిశీలించి, కోచ్‌లతో మాట్లాడి వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు గురించి తెలుసుకుని ఇంజనీరింగ్ అధికారులకి తగు సూచనలిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ వచ్చే ఏడాది జరిగే జాతీయ ఆటల పోటీలకు జరిపేందుకు వీలుగా అన్ని సదుపాయాలతో రింక్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులకు సంబంధించిన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే వి.ఎం.ఆర్.డి.ఎ ద్వారా రింక్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, డిఎఫ్ఎ సుజాత శివానీ, కార్యనిర్వహక ఇంజనీర్ రామరాజు, దుర్గా ప్రసాద్ అధికారులు పాల్గొన్నారు



## పెన్‌స్టేట్ వర్సిటీతో గీతం అవగాహన ఒప్పందం

**విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త**

అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటైన పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శనివారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ డేవిడ్ ఎమ్. కెల్టిజో పెరేజ్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వహీద్‌మోటెవల్లి, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్సర్ ప్రో వైస్‌ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజా పి.పప్పు, రిజిస్ట్రార్



మిగతా 8లో..

## మెట్రో,ఇతర ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష

**విశాఖపట్టణం, మే 17, ప్రభాతవార్త**

మెట్రోతో పాటు, జిల్లాలో చేపట్టనున్న రైల్వే, హెచ్.పి.సి.ఎల్, ఇరిగేషన్, విద్యుత్, ఐవోసీఎల్, జాతీయ రహదారులు, అంతర్గత రోడ్ల విస్తరణ తదితర ప్రాజెక్టులపై జేసీ, డీఆర్వోలతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమీక్షిం చారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు

మిగతా 8లో..



## మే 19న డిప్యూటీ మేయర్ ఎన్నికకు ప్రత్యేక సమావేశం

**- విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్**

**విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికకు సంబంధించి ప్రత్యేక సమావేశం కొరకు చేస్తున్న ఏర్పాట్లలోఎటువంటి లోపాలు లేకుండా సర్వం సిద్ధం చేయాలని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ జివిఎంసి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు మే 19వ తేదీన జరుపబోవు డిప్యూటీ మేయర్ ఎన్నిక కు చేపడుతున్న ఏర్పాట్లను, తీసుకుంటున్న జాగ్రత్తల పై అధికారులకు పలు సూచనలను చేయడమైనదని శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికను మే 19వ ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నిక కు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు వివరిస్తూ డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రత్యేక సమావేశమునకు కౌన్సిల్ సభ్యులు , ఎక్స్ అఫీషియో సభ్యులు ఉదయం 11.00 గంటల లోగా తమ గుర్తింపు కార్డులతో హాజరు కావాలని, ఇతరులను ఎవరినీ కూడా సమావేశంలోనికి అనుమతించబడరని తెలిపారు. సభ్యులు తమ మొబైల్ ఫోన్‌లను ఫ్లైట్ మోడ్‌లో పెట్టుకోవాలని సూచించారు. డిప్యూటీ మేయర్ ఎన్నికకు సంబంధించిన జీవీఎంసీ అధికారిక లైవ్ టెలీకాస్ట్ లింకు అందుబాటులో ఉంచుతామన్నారు . ఎన్నిక సోమవారం జరుగబోతున్నందున ఆరోజు జీవీఎంసీలో ఫ్రీ వెహికిల్ జోన్ అయినప్పటికీ సభ్యులు, అధికారుల వాహనాలను భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోనికి అనుమతించడం జరుగునని ప్రిసైడింగ్ అధికారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.



## మన సైనికులు మన కుటుంబం కార్యక్రమానికి విశేష స్పందన

**- సైనికుల తల్లిదండ్రులను సన్మానించిన ఎమ్మెల్యే సుందరపు**

**ఎలమంచిలి, మే 17, ప్రభాతవార్త**

దేశ రక్షణ కోసం తమ పిల్లలను పంపించిన తల్లిదండ్రులకు శతకోటి వందనాలు అని స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమాకుమారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని

మిగతా 8లో..



## కేజీహెచ్‌లో నూతన వార్డు ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త**

కేజీహెచ్‌లో 40 పడకలతో నూతన వార్డును ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం కేజీహెచ్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు కేజీహెచ్ లో మెరుగైన వైద్య సేవలందించే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్వచ్ఛ్ ఆంధ్ర దివాస్ కార్యక్రమంలో పాల్గొని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో బీట్ ద హిట్ క్యాంపెయిన్ ప్రారంభించారు. అలాగే క్యాజువాలిటీ విభాగంలో సెంట్రల్ కండిషన్ సిస్టంను ప్రారంభించారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్య ప్రధాయని కేజీహెచ్ ప్రక్షాళన అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

మిగతా 8లో..






## నర్సీపట్నంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

8..లో



## సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ తో ఏపీఈపీడీసీఎల్ అవగాహన ఒప్పందం

**తరువాయిలు**

ఎక్సైజ్, మున్సిపల్ శాఖ వంటి అనేక శాఖలతో కలిసి పనిచేసిన అనుభవంతో ఇకపై ఏపీఈపీడీసీఎల్ తో పని చేయనుంది. యాక్సిస్ బ్యాంక్ మాజీ చీఫ్ ఎకనమిస్ట్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ ప్రస్తుత సభ్యుడు శౌగత భట్టాచార్య పర్యవేక్షణలో సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ సంస్థ ఏపీఈపీడీసీఎల్ కు సహకరించనుంది. విద్యుత్ పంపిణీ సామర్థ్యవృద్ధి, ఆదాయవృద్ధే లక్ష్యంగా సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ సంస్థ ఏపీఈపీడీసీఎల్ కు డేటా ఆధారిత విశ్లేషణలు చేయడంతో పాటు సంస్థ సిబ్బందికి అధ్యయనాలు, సూచనలు చేయనుంది. ఏపీఈపీడీసీఎల్ లో ఏర్పాటు చేసిన డేటా అనలిటిక్ యూనిట్ (డిఎయు) ను అభివృద్ధి పరచడం ద్వారా సంస్థ అంతర్గత వ్యవస్థ సామర్థ్యాలను పెంచడం, ఏపీఈపీడీసీఎల్ బిల్లింగ్ వ్యవస్థ లోని రెవిన్యూ నష్టాలను తగ్గించడం, క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడానికి డేటా విశ్లేషణలు, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో బలోపేతం చేయడంపై సిపిఆర్ సహకరిస్తుంది.

## ఉత్కంఠకు త్వరలో తెర..

పదవి కట్టబెట్టాలని టీడీపీలో కొందరు కార్పొరేటర్లు భావిస్తున్నారు. మేయర్ పీలా శ్రీనివాస్ కూడా గంధం వైపే గట్టిగా మొగ్గు చూపిస్తున్నారు. మేయర్ ఎన్నిక సమయంలో గంధం పీలా వెంటే ఉండి ఛాయా సహకారాలు అందించారు. అతడి పేరును ఇప్పటికే ప్రతిపాదించినట్లు సమాచారం. దీనిపై జనసేన ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్‌బాబు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మేయర్‌గా టీడీపీ నేత ఉండడంతో డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పదవిని వదులుకునే ప్రసక్తే లేదని తెగేసి చెబుతున్నారు. జనసేనలో భీశెట్టి వసంతలక్ష్మితో పాటు పీతలమూర్తి యాదవ్, వైసీపీ నుంచి వచ్చిన ఉషశ్రీ, కందుల నాగరాజు, ఇండిపెండెంట్‌గా గెలిచి జనసేనలో చేరిన మహ్మద్ షాదిక్‌లు గట్టి ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే జనసేన ఎమ్మెల్యేలు మాత్రం ఉషశ్రీ తోపాటు దల్లి గోవిందరెడ్డి పేరును ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం.యాదవులకే డిప్యూటీ మేయర్? యాదవులకే డిప్యూటీ మేయర్ కేటాయించినట్లయితే 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లీ హేమలత పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ మేయర్ పదవి విషయంలో జనసేన ఎమ్మెల్యేలు సామాజిక సమీకరణంతో పాటు మహిళా కార్డును సైతం తెరపైకి తీసుకువస్తున్నారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన మేయర్ ను అవిశ్వాస తీర్మానం పెట్టి దించే యడంతో అతడి స్థానంలో అదే వర్గానికి చెందిన వారికి పదవిని అప్పగించాలని పట్టుబడుతున్నారు. టీడీపీ నుంచి గంధం శ్రీనివాస్ కూడా అదే వర్గానికి చెందడంతో జనసేన నేతలు మహిళా కార్డును ఉపయోగిస్తున్నారు. వైసీపీ సమయంలో మేయర్‌గా మహిళ ఉన్నారని, ప్రస్తుతం డిప్యూటీ మేయర్‌గా మహిళకు అవకాశం కల్పించాలని, అప్పుడే సమీకరణాలు బ్యాలెన్స్ అవుతాయన్న లాజిక్‌ను తీస్తున్నారు. ఎవరికి వారు ఈ పదవి కోసం పోటీ పడుతుండడంతో టీడీపీ, జనసేన అధినాయకులు కూడా దీనిపై ఏటూ తెల్చడం లేదు. ఒకటి, రెండు రోజుల్లో అధినేతల జోక్యంతో తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. రెండో డిప్యూటీ మేయర్ కె.సతీష్‌పై జూలైలో అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. అప్పటికి కేవలం 8 నెలలు మాత్రమే పదవీ కాలం ఉండడంతో ఈ పోస్టు కోసం మరెంత రచ్చ జరుగుతుందో వేచి చూడాలి మరి.

## మన సైనికులు మన కుటుంబం కార్యక్రమానికి విశేషస్పందన



గ్రామాల్లోని ఆర్మీ నేవీ ఎయిర్‌ఫోర్స్ బిఎస్ఎఫ్ ఉద్యోగుల తల్లిదండ్రులకు ఘనంగా సత్కారాలు చేసి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామకుమారి. శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి తురంగలపాలెం గ్రామంలో గల సైనికులు ఇంటి వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు అనంతరం వారి ఇంటి మేడమీద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామకుమారి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ వారికి మనోధైర్యాన్ని నింపుతూ దేశ రక్షణ కోసం బిడ్డలను పంపినందుకు తమకి ఈ సత్కారం లభించిందని మీరు ఆనందంగా ఉంటే దేశ రక్షణలో ఉన్న మీ పిల్లలకు ఆశీర్వాదం అందుతుందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సుమారు 20083 మందికి ఈ సత్కారాలు చేసి వారి ఇంటి పై త్రివర్ణ ప్రతాకాన్ని ఎగరవేశారు. పట్టణంలోని కూటమి నాయకులు వి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, కర్రీ యూన్సీ, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, మున్సిపల్ అధికారులు, డి ఇ, ఏఈలు గణపతి సుబ్బారావు, నానాజీ, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు, మెప్మా అధికారులు పద్మావతి, బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర, ధర్మరాజు, రఘురాజు, సన్యాసినాయుడు, సతీష్, మైదానం రమేష్, ఎల్లపు శేషు తదితరులు పాల్గొన్నారు.

## పెన్‌స్టేట్ వర్సిటితో గీతం అవగాహన ఒప్పందం

ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, అకడమిక్ ఎఫైర్స్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ రాధికతో సమావేశం అయ్యారు. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. బోధనతో పాటు పరిశోధన అంశాలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నామని వంద కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేశామని వెల్లడించారు. గీతం లో ప్రస్తుతం 300 పరిశోధనా ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయని, గీతం విశ్వవిద్యాలయం పరిశ్రమల సహకారంతో పలు కోర్సులను నిర్వహిస్తోందన్నారు. పలు అంతర్జాతీయ విద్యా సంస్థలతో కలసి పనిచేస్తున్నామని తెలిపారు. పెన్ స్టేట్ విశ్వవిద్యాలయంతో ఉమ్మడిగా పిజి,యుజి కోర్సులను ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విభాగాలలో అందించడానికి ఈ అవగాహన ఒప్పందం ఉపయోగపడగలదని పేర్కొన్నారు. గీతం విద్యార్థులకు పెన్ స్టేట్ విశ్వవిద్యాలయం ప్రతిభ స్కాలర్ షిప్ లను అందించాలని కోరారు. అమెరికాలోని ప్రస్తుత ప్రభుత్వ ఆలోచనలు భారతీయ విద్యార్థుల పటల ఏవిధంగా ఉన్నాయె ఆడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన మూర్తి ప్రయోగశాలలను పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ సందర్శించి విశ్వవిద్యాలయాన్ని అభినందించారు. మూర్తి ప్రయోగశాలలలో జరుగుతున్న అధ్యయనాలను గీతం విశిష్ట ప్రొఫెసర్ జగదీష్ భరతమ్ వివరించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ నాగేంద్ర ప్రసాద్ , సి.ఎస్.ఇ.విభాగం అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ శాంతి, జిసిజిసి డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో,ఇతర ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష

హాలులో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన భవిష్యత్తు కార్యా చరణపై సుదీర్ఘంగా చర్చించారు. డీపీఆర్ కు అనుగుణంగా మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి తుది చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఇతర ప్రాజెక్టుల కొరకు నిర్దే శించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశం చారు. నిర్ణీత కాలంలో అవసరమైన భూములను సేకరించి నివేదించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాథుర్, ఎస్.డి.సి. సుధాసాగర్ పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లో నూతన వార్డు ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



తనదైన శైలిలో ముద్ర వేస్తున్నారు. నిరంతరం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా శనివారం కేజీహెచ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆయన శ్రీకారం చుట్టారు. 40 బెడ్ లతో కూడినటు వంటి క్యాజువాలిటీ డిపార్ట్మెంట్లో సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషన్ సిస్టంలో ప్రారంభించి రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే కమాండ్ కంట్రోల్ సిస్టంకు అనుసంధానిస్తూ పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంను ప్రారంభించారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉద్యోగులు ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేజీహెచ్ లో ఎన్నడూ లేని విధంగా అత్యాధునిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా, ఇటు ప్రభుత్వంతో అటు సిఎస్ఆర్ నిధులతో కేజీహెచ్ మరింత అద్భుతంగా తీర్చిదిద్దటమే తన లక్ష్యం అని చెప్పారు. రానున్న రోజులలో మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు ప్రణాళిక రూపొందించామని తెలియజేశారు. సూపరింటెంట్ శివానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంధ్యారాణి, డిప్యూటీ సూపరింటెంట్లు, సిఎస్ఆర్ ఎమ్ఓలు, అడ్మినిస్ట్రేటర్లు ఆర్ఎమ్ఓలు పాల్గొన్నారు.

## కేకే రాజును సత్కరించిన మహిళానేతలు



**విశాఖపట్నం, ప్రభాతవార్త**

విశాఖపట్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కేకే రాజు ను దుశాలువ తో సత్కరించి అభినందనలు తెలియజేసిన బెందాళం పద్మావతి, మంచా నాగమల్లేశ్వరి.

## విమ్స్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**ఆరిలోవ, మే 17, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం శనివారం విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే. రాంబాబు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు మేరకు ఆస్పత్రి లో ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు అయినా కంప్యూటర్లు, ఫ్యాన్లు, సర్జరీలు చేసే యంత్రాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులలో విష పదార్థాలు కలిగి ఉంటాయని కాబట్టి పనికిరాని విద్యుత్ పరికరాలను ఎక్కడపడితే అక్కడ పడి వేయడం ద్వారా మానవాళికి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చే రోగులకు ఆసుపత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా.. పరిశుభ్రంగా ఉంటే రోగం వేగంగా తగ్గటానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఎలక్ట్రానిక్ పరికరాలు వలన కలిగే అనర్థాలుపై వీడియో ప్రదర్శన చేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటామని సిబ్బంది చేత డైరెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఓబి పనులను పర్యవేక్షించిన విప్ గణబాబు

**గోపాలపట్నం, మే 17, ప్రభాతవార్త:**



స్థానిక ఎన్ఏడి కొత్త రోడ్డు పై ఓవర్ బ్రిడ్జి పనుల్లో భాగంగా ఎన్ఏడి నుంచి కాకాని నగర్ వరకు చేపడుతున్న ఆర్ఓబి పనులను శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పి గణబాబు పర్యవేక్షించారు. ఆయనతోపాటు వి ఎం ఆర్ డి ఏ కమిషనర్ విశ్వనాథం, ఇంజనీరింగ్ అధికారులు కూడా పనులు చేపడుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ఎన్ఏడి ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు మందకోడిగా సాగాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులను శరవేగంగా జరిపిస్తున్నామని, త్వరలోనే పూర్తి అయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు

## ఉప్పొంగిని దేశభక్తి.. ఎగసిన పతాక కీర్తి

**గాజువాక,మే 17,ప్రభాతవార్త**



కూటమి పార్టీల ఆధ్వర్యంలో పాత గాజువాక ప్రధాన జంక్షన్ వద్ద "తిరంగ యాత్ర" నిర్వహించారు. అమరులైన సైనికులకు ఘన నివాళులు అర్పించారు. పేహ్లగాం లో భారతీయులపై జరిపిన ఉగ్రదాడికి బదులుగా పాకిస్తాన్‌లో జరిపిన ఆపరేషన్ సింధూర్‌లో అమరులైన వీరులకు ఘనమైన నివాళులు అర్పించారు. గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన గాజువాక ఇన్చార్జ్ కోన తాతారావు, గాజువాక బిజెపి ఇన్చార్జ్ కరణం రెడ్డి నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ కులాలకు మతాలకు వర్గాలకు అతీతంగా దేశ సమైక్యత సమగ్రతలకు ప్రతి ప్రతీకులుగా ఇటువంటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనిక సోదరులకు నివాళులర్పించామన్నారు. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా తమ సింధూరం ఈ దేశం కోసం త్యాగం చేసిన ఘనత అమరులైన సైనిక సోదరుల సతీమణులు అమరులైన సైనిక సోదరుల తల్లిదండ్రులకు దక్కుతుందన్నారు. పాకిస్తాన్ దుచ్చర్యలను సమర్థవంతంగా తిప్పుకొట్టి భారత సైనికుల పోరాట పటిమను ప్రపంచానికి చాటిన త్రివిధ దళాల సైనిక సోదరులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ,జనసేన,తెదేపా శ్రేణులు దేశభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి పోలీసుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం విజయవంతం

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



పెందుర్తి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం పెందుర్తి మండలం చింతల గ్రహారం గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు పలు వైద్య విభాగాల సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బగ్చీ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభిం చారు. అలాగే జోన్ 2 లా అండ్ ఆర్డర్ డీసీపీ మేరీ ప్రశాంతి,సౌత్ ఏసీపీ త్రినాథ్, చింతలగ్రహారం సర్పంచ్ దాడి గోపి వెంకటలక్ష్మి , ఎక్స్ సర్పంచ్ ఆళ్ల తాతారావు, ఎక్స్ ఎంపీపీ కాళ్ల వరలక్ష్మి ముఖ్యులుగా హాజరయ్యారు.ఆరిలోవ వృందా క్యాన్సర్ హాస్పిటల్ డా. వంశీధర్ పుత్రేవు,అనిల్ నీరుకొండ హాస్పిటల్ నుండి గైనకాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్,పిల్లల వైద్యం, డెంటల్, కన్ను, ఈఎన్టీ విభాగాలకు చెందిన వైద్యులు వైద్య సేవల కోసం ఈ శిబిరంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి చింతలగ్రహారం, పరిసర గ్రామాల నుండి సుమారు 300 మంది ప్రజలు హాజరై వైద్య సేవలు పొందారు.ప్రజలు పోలీస్ విభాగం చేపట్టిన ఈ మానవతా కార్యక్రమాన్ని ఎంతగానో అభినందించారు. ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తున్న పోలీసు శాఖను అభినందిస్తూ, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పిఎం సూర్య ఘర్ యోజనపై అవగాహన ర్యాలీ

**మాధవధార, మే 17, ప్రభాతవార్త**



ఏపీఈపిడిసిఎల్ జోన్ 2 పరిధిలో గల ఎన్.ఎస్.టి.ఎల్ సెక్షన్ లో జోన్ 2 ఈఈ బి.కె నాయుడు ఆధ్వర్యంలో శనివారం పిఎం సూర్య ఘర్ యోజనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్.ఎస్.టి.ఎల్ జంక్షన్ నుంచి బిర్లా జంక్షన్ వరకు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ర్యాలీగా వెళ్లి పిఎం సూర్య ఘర్ యోజనపై ప్రజలకు అవగాహనా కల్పించారు.సౌర విద్యుత్తు వల్ల ప్రకృతికి నష్టం వాటిల్లదని, విద్యుత్తు బిల్లులు కూడా గణనీయంగా తగ్గుతాయన్నారు.ప్రతి ఇంటి రూఫ్ టాప్ మీద పిఎం సూర్య ఘర్ సోలార్ ను ఏర్పాటు చేసుకోవాలని వీటి ఏర్పాటుకు ప్రభుత్వ రాయితీ లభిస్తుందన్నారు.గతంతో పోల్చుకుంటే ఇప్పుడు విద్యుత్తు వినియోగం అనేక రెట్లు పెరిగిందని,దానికి తగ్గట్టు ఉత్పత్తి కూడా పెరగాలనే ఆలోచనతో పిఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని రూపకల్పన చేశారన్నారు.పర్యావరణానికి హాని చేయని సౌర శక్తి వాడకాన్ని ప్రజలంతా అలవాటుగా చేసుకోవాలనిపిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిఈ,ఏఈ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తిరంగర్యాలీ నిర్వహించిన గంటా శారదమ్మ

**భీమునిపట్నం, మే 17, ప్రభాతవార్త**

ఆపరేషన్ సింధూర సైనికులు కు నైతిక మద్దతుగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగ ర్యాలీలో భాగంగా శనివారం తగరపువలసలో కూటమి నాయకులు పిలుపుపై తిరంగా ర్యాలీకి జాతీయ జెండాలు చేత పట్టి భారీగా దేశభక్తులు తరలివచ్చారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు.సతీమణి గంటాశారదమ్మ గంటా రవితేజ ప్రారంభించారు. జడ్పిటిసి గాడు వెంకటప్పడు.రాష్ట్ర టిడిపి కార్యదర్శి గంటా నూకరాజు కార్పొరేటర్ చిన్ని కుమారి లక్ష్మి జనసేన నాయకులు పరిమి భువనేశ్వరి, బిజెపి కే సునీత మూడవ వార్డుఅధ్యక్షుడు గొలగాని నరేంద్రకుమార్ మాజీ సైనికులు సంఘం అధ్యక్షుడు కొయ్యి గురయ్య రెడ్డి ఎస్సీ సెల్ దిండి వెంకటేష్ గాడు తాతినాయుడు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని భారీ జెండాతో తగరపువలస అంబేద్కర్ జంక్షన్ నుండి బైపాస్ రోడ్డు వరకు జరిగిన ర్యాలీలో జాతీయ జెండాతో జరిగిన ర్యాలీ ఆకర్షించింది. మాజీ సైనికులు భారీగా పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**నర్సీపట్నం, ప్రభాతవార్త**

"బీట్ ది హీట్"పై అవగాహన నర్సీపట్నం మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దినోత్సవ కార్యక్రమం ప్రతినెల మూడో శనివారం నిర్వహించబడుతోంది. ఈ నెల నిర్వహించిన కార్యక్రమంలో 28వ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. ఐదు రోడ్ జంక్షన్‌లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై కౌన్సిలర్ పద్మావతి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అక్కడ నుండి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై "బీట్ ది హీట్" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో చింతకాయల పద్మావతి మాట్లాడుతూ వేసవి కాలంలో దాహార్తికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు మజ్జిగ, నీరు, నిమ్మరసం వంటి పానీయాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఎండలో ప్రయాణాలు తగ్గించి, తలపై తడి గుడ్డలు ఉంచుకోవాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో ఆరోగ్యపరమైన జాగృతిని పెంచడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, డాక్టర్లు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## విద్య వ్యాపారం కాకూడదు ..

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



శ్రీకృష్ణ విద్యా మందిర్ పదోతరగతి సిబిఎస్‌సి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి నెంబర్ వన్ గా నిలిచారని స్కూల్ కార్యదర్శి వి ఆర్ సత్యనారాయణ తెలిపారు. ద్వారకా నగర్ శ్రీకృష్ణ విద్యా మందిర్ స్కూల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరై 60 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో కే సాయి చైత్ర 500/486 మార్కులు సాధించగా 28 మంది విద్యార్థులు 90 శాతం, మిగిలిన విద్యార్థులు ఫస్ట్ క్లాసులో పాస్ అయ్యారని తెలిపారు. విద్య వ్యాపారం కాకూడదన్న ఉద్దేశంతో తమ విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను నేర్పిస్తున్నామన్నారు. చైర్మన్, ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతీయులకు దేశ సాంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడంతో పాటు భారతీయ విద్య అందించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసింది భారతీయ విద్యా కేంద్రం అన్నారు. దేశవ్యాప్తంగా 27 వేల స్కూల్స్ ఉండగా లక్షన్నరమంది టీచర్లతో 30 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంతోపాటు ట్రైబల్ ఏరియా ఫిషర్ మెన్ ఏరియాలో సేవా ప్రాజెక్టు కింద ఫ్రీ సింగిల్ టీచర్ స్కూల్స్ ను కూడా నడుపుతున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో స్కూల్ డైరెక్టర్లు బి లక్ష్మీనారాయణ, అంజలి ప్రసాద్, స్వర్ణలత, కోశాధికారి వై శ్రీధర్, కరస్పాండెంట్ సి. సుబ్బారావు, స్కూల్ ప్రిన్సిపాల్ వి. నర్మద, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏవీఎస్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ రద్దు

**- విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాలలో యధాతథంగా కార్యక్రమం నిర్వాహ విశాఖ జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, మే 17 ప్రభాతవార్త**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పదవికి 2025 మే 19వ తేదిన సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఎన్నికకు సంబంధించి ప్రత్యేక సమావేశం జరుగనున్న నేపథ్యంలో పోలీసు వారు చేపట్టబోయే రక్షణ చర్యల కారణంగా, సోమవారం నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జివిఎంసి ప్రధాన కార్యాలయం లో మాత్రమే రద్దు చేయడమైనదని, విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాలలో సోమవారం అనగా మే 19వ తేదిన ఉ.గం.11.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధాతథంగా నిర్వహించడం జరుగునని విశాఖ జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జీవీఎంసీ జోనల్ కార్యాలయాలలో, అలాగే కలెక్టర్ కార్యాలయంలో జరుగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు మే 19వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు అర్జీలు/వినతులు ద్వారా సమస్యలను తెలియపరుచు కోవచ్చునని నగర ప్రజలకు విశాఖ జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ తెలియచేశారు.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: విప్ గణబాబు

**గోపాలపట్నం, మే 17, ప్రభాతవార్త:**



మహావిశాఖ 91 వ వార్డు పరిధి నార్త్ రైల్వే క్వార్టర్స్ లో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ ఇంటితోపాటు పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటేనే నిలకడైన ఆరోగ్యం ప్రాప్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి, వేసవి ఎద్దడి కారణంగా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను తెలుపుతూ ప్రతి ఒక్కరూ బీట్ ద హీట్ కార్యక్రమాన్ని తప్పకుండా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమలత, డి ఈ వీరయ్య, ఏ ఈ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు పిడిఎఫ్ కమిటీతో ఐటీడీఏ పీవో సమావేశం

**- ఆర్ అండ్ ఆర్ సమస్యలపై చర్చ**

**చింతూరు, మే 15, ప్రభాతవార్త**



చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ పోలవరం నిర్వాసితులైన చింతూరు పిడిఎఫ్ కమిటీతో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ ఆర్ సమస్యలు వాటి పరిష్కారాలతో పాటు, పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వం ఇంటి స్థలం గృహ నిర్మాణం చేపట్టి ఇవ్వాల్సి ఉంటుంది. గిరిజనులకు గిరిజన ప్రాంతాల్లో ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణాన్ని చేపట్టి ఇవ్వటానికి ఇప్పటికే ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసింది. గిరిజ నేతరులకు మైదాన ప్రాంతాల్లో స్థలాన్ని కేటాయించడానికి రెండు ప్రాంతాలను ఎప్పటికీ ఎంపిక చేసి ఉన్నారు. వాటిలో ఒకటి తడ్వాయి కాగా రెండవది గోకవరం. చింతూరు పిడిఎఫ్ లో ఉన్న 1800మందికి ఒక్కో పిడిఎఫ్ సభ్యులకి ఐదు సెంట్స్ చొప్పున స్థలాన్ని ఇవ్వాల్సి ఉంటుంది దానికోసం స్థల సేకరణ ప్రభుత్వానికి అధికారులకు కాస్త ఇబ్బందికరంగా మారడంతో నిర్వాసితుల కోరిక మేరకు స్థలానికి,ఇంటి నిర్మాణానికి, డబ్బు రూపెనా చెల్లించటానికి ప్రభుత్వం సైతం సుముఖంగా ఉంది. అయితే నిర్వాసితుల అభిప్రాయం మేరకు వారి వారి ఇష్టా ఇష్టాల ప్రకారం కొందరు స్థలము చూపించాలని ఇంటి నిర్మాణాన్ని తమే చేపట్టుకుంటామని, ఇంటి నిర్మాణానికి కావలసిన సొమ్ములను చెల్లించాలని సూచించారు, కొందరు మాకు స్థలము వద్దు ఇల్లు వద్దు డబ్బులు మాత్రమే కావాలి అనే కుటుంబాలకు కూడా ఉన్నాయి. ఇటువంటి నేపథ్యంలో మొత్తం పిడిఎఫ్ సభ్యులు సమావేశమై తమ తమ అభిప్రాయాలని అండ్ అర్ అధికారులకు పూర్తిస్థాయిలో తెలియచేసి ఆమోద పత్రాన్ని అందించగలిగితే వారి యొక్క సమస్యను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ పిడిఎఫ్ కమిటీ సభ్యులకు మీడియా సభ్యులకు తెలియజేశారు. దీనిపై ఇంటి నిర్మాణానికి ఎంత సొమ్మును చెల్లిస్తారు స్థలానికి ఎంత సొమ్మును కేటాయిస్తారు అనే వివరాలను త్వరలో వెల్లడిస్తామని ప్రాజెక్టు అధికారి పేర్కొన్నారు.


CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BOJARAJU SEETA RATHNAM W/O BOJARAJU SATYANARAYANA previously called BOJARAJU SEETHA RATHNAM R/O 2-52, JAMI, VIZIANAGARAM now changed my name from BOJARAJU SEETHA RATHNAM to BOJARAJU SEETA RATHNAM Henceforth I will be called as BOJARAJU SEETA RATHNAM for all purposes. (Ro.No.6349)

★ I, THANUBUDDI MURALI MANOHAR S/O THANUBUDDI VENKATA KRISHNA APPA RAO previously called THANUBUDDHI MURALI MANOHAR R/O 14-532, SIMHADRI NAGAR, VEPAGUNTA, VIZAG now changed my name from THANUBUDDHI MURALI MANOHAR to THANUBUDDI MURALI MANOHAR Henceforth I will be called as THANUBUDDI MURALI MANOHAR for all purposes (Ro.No.6370)

★ I, BOJARAJU SEETA RATHNAM W/O BOJARAJU SATYANARAYANA previously called BOJARAJU SEETHA RATNAM R/O FNO 201, RK TOWERS, ASHOK NAGAR, DUVVADA, VIZAG now changed my name from BOJARAJU SEETHA RATNAM to BOJARAJU SEETA RATHNAM Henceforth I will be called as BOJARAJU SEETA RATHNAM for all purposes. (Ro.No.6373)

LOST AND FOUND

★ I lost my PASSPORT (N 7196502) in the JAGADAMBA JN area on May 9, 2025. If found, please get in touch with Maradpudi Abhiman Aaron at 8179165305. (Ro.No.6328)

గమనిక




# నక్కపల్లిలో అట్టహాసంగా తిరంగా ర్యాలీ..





నక్కపల్లి, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి కేంద్రంగా శుక్రవారం సాయంత్రం పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు కూటమి నాయకులు మండల స్థాయి అధికారులతో అట్టహాసంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఉపమాక ఆర్చ్ నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు జరిగిన ఈ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత అగ్ర బాగా నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత జాతీయ జెండాను పట్టుకొని "భారతమాతకీ జై, వందేమా తరం" నినాదాలు చేసి జాతిపట్ల తన గౌరవాన్ని వ్యక్తం చేశారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులర్పిస్తూ, ఇటీవల విజయవంతమైన ఆపరేషన్ సింధూర్ పై మంత్రి భారత సైన్యానికి సెల్యూట్ చేశారు.ఈ సందర్భంగా నక్కపల్లి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ సైనికులు వీరోచితంగా దేశ రక్షణ కోసం పోరాడుతున్నారన్నారు. పిఎం, సీఎం, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పహల్గామ్ లో తెలుగువారు ఇద్దరు సహా పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన బాధాకర మన్నారు. ఆపరేషన్ సింధూర్‌కు ఇద్దరు మహిళలు నాయకత్వం వహించడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. మన దేశ ఐక్య తను దెబ్బతీయాలనే ఉగ్రవాదుల ప్రయత్నాలను ఎదుర్కోవాల్సిన అవసరం ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉందని మంత్రి అన్నారు.

**- భారీగా తరలివచ్చిన కూటమి నాయకులు**

23 ఏళ్ల మురళీ నాయక్ దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆయన తల్లికి సెల్యూట్ చేయాలన్నారు. వారి కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖమంత్రి నారా లోకేష్ తను కలసి ప్రభుత్వం అండగా మీకు ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. భారతదేశం రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిలబడుతున్న ప్రతి ఒక్క సైనికుడికి అండగా నిలబడాలని దేశం కోసం పోరాడుతున్న వారికి ధైర్యం కల్పించాలని ఆమె అన్నారు. మత విద్వేషాలు రేకెత్తించే వారిపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాజీ సైనికులను ఘనంగా సత్కరించారు వారి సేవలను ప్రశంసించారు. నక్కపల్లి మండలానికి చెందిన గొట్టుముక్కల శ్రీహరి రాజును ఆమె ప్రశంసించారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో ఒక చేతిని కోల్పోయిన వాడ చీపురుపల్లికి చెందిన వీరజవాన్‌ను చూసిన మంత్రి అనిత కన్నీరు పెట్టుకున్నారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జనసేన నాయకులు తోట నగేష్, జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, కూటమి నాయకులు కురం దాసు నూకరాజు, గుర్రం రామకృష్ణ, కోన అప్పలరాజు, వెలగ సుధాకర్, కోన నరసింహ మూర్తి, కోసూరి శ్రీనివాసరావు, పోలినాటి నానాజీ, గింజల లక్ష్మణరావు, విలియం కేరి, గుటూరు శ్రీనివాసరావు, రమా కుమారి, కొప్పిశెట్టి బుజ్జి, మీగడ సత్యనారాయణమూర్తి, గొనగాల రామకృష్ణ, కాశీ విశ్వనాథ్, చించెలుపు పద్దు, వరహాలు ,రెడ్డివరహాలు, పాము గణేష్, కురం దాసు అప్పలరాజు, గొట్టివాడ బాబ్జి, మాజీ జెడ్పిటిసి లు కొప్పిశెట్టి కొండబాబు, జి శాంతమ్మ, పిక్కి శ్రీనివాసరావు, కోదండరావ్, ప్రగడ వీరబాబు, గుద్దడి సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ, అయినంపూడి అప్పలరాజు, పళ్ళ రాంబాబు, అద్దూరి భూషణం, లోవ రాజు, మీసాల ఉమామహేశ్వరరావు, కర్రి వెంకట సత్యనారాయణ, అల్లాడ సన్యాసిరావు, తాతారావు, కొప్పిశెట్టి వీరబాబు, కక్కిరాల సురేష్, ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు, తాసిల్దార్ ఆర్‌నరసింహమూర్తి, ఏపిఎంలు శ్రీనివాసరావు, ప్రసాద్, ఎంఈఓ నరేష్ జేఈ నాగభూషణం, అంగన్వాడిలు,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది,పాల్గొనగా ర్యాలీలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా సిఐలు కే కుమారస్వామి, అప్పన్న రామకృష్ణ, ఎస్సైలు సన్నిబాబులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎలమంచిలి పట్టణ టిడిపి అధ్యక్షుడిగా గొర్రెల శివన్నారాయణ మూర్తి ఎన్నిక

ఎలమంచిలి, మే 17, ప్రభాతవార్త



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ,నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు నిర్వహించారు. 25 వార్డుల ప్రెసిడెంట్ సెక్రటరీలు అభిప్రాయ సేకరణ చేశారు. అనంతరం గొర్లె శివన్నారాయణమూర్తి (నానాజీ)ని పట్టణ అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబు ప్రకటించారు. సెక్రెటరీగా ఆడారి ఆదిమూర్తిని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ప్రకటించారు.



ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తాతబ్బాయి మాట్లాడుతూ ఈ ఎన్నికలు కాదని కుటుంబం లాంటిదని తెలుగుదేశం పార్టీ లోనే ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందని కార్యకర్తలు విస్మరించే పార్టీ తెలుగుదేశం పార్టీ కాదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గొర్ల నానాజీని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందించారు.ఈ కార్యక్రమంలో 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ భవాని భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ,కరణం రవికుమార్ , ఆడారి రమణబాబు, బాబురావు, శ్రీనివాసరావు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైనికుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించిన నాయకులు ప్రజలు

ఎలమంచిలి, మే 17, ప్రభాతవార్త




మున్సిపాలిటీ పరిధిలోని నా సైనికుడు నా కుటుంబం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో సైనికులు విధులు నిర్వహిస్తున్న వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా ఈ మధ్యకాలంలోనే ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపుమేరకు ఎలమంచిలి



మున్సిపాలిటీ పరిధిలో సైనికుల విధులు నిర్వహిస్తున్న వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వారిని సన్మానించి ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేయడం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, ఎల్లపు శేషు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పైపులైన్లు తొలగించిన వారిపై చర్య తీసుకోండి - బాధితులు వినతి

నక్కపల్లి, ప్రభాతవార్త



జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి నిర్మించిన మంచినీటి కుళాయిలు అర్ధాంతరంగా నీరు రాకుండా పైపులైను తొలగించడం దారుణమని ఆ పైపులైను నరికిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తికి బాధితులు శనివారం ఫిర్యాదు చేశారు. మండలంలోని ఉద్దండ పురం గ్రామానికి చెందిన జనసేన నాయకులు పేకేటి రాజారావు నాయకత్వంలో పొడగట్ల గోవింద రావు తన ఇంటికి సంబంధించిన పైపులైన్లు అక్రమంగా నరికి వేయడం వలన నీరు ఆగిపోయిందని తాసిల్దార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి పైపులైను తొలగించిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు కొలనాటి అప్పారావు ఉన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ ప్రధాన పరీక్షలు ప్రశాంతం

పాడేరు, మే17, ప్రభాతవార్త

ఇంటర్ సప్లిమెంటరీ ప్రధాన పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిసింది.సోమవారంతో వొకేషనల్ పరీక్షలు కూడా ముగుస్తుంది. అల్లూరి జిల్లా లో 18 సెంటర్స్ లో పరీక్షలు జరిగింది.మొదటి సంవత్సరం జనరల్ కోర్సుల్లో 3075 మందికి గాను 416 మంది గైర్హాజరయ్యారు.వొకేషనల్ కోర్సుల్లో 515 మందికి గాను 154..మంది గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం జనరల్ కోర్సుల్లో 1564 మందికి గాను 112...మంది గైర్హాజరయ్యారని, వొకేషనల్ 143 మందికి 70 మంది గైర్హాజరయ్యారు .ఎటువంటి మ(ల్ప్రాక్టీసు కేసులు లేవని అల్లూరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి .సొంటేన భీమ శంకర్ రావు తెలిపారు. ప్రతి సెంటర్‌లో సీసీ కెమెరా నిఘా లో పరీక్షలు జరిగాయన్నారు.త్రాగునీరు , మెడికల్ ఎయిడ్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని...144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని,అలాగే నాతో పాటు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అన్ని సెంటర్స్ పర్యవేక్షించడం జరిగిందని, పాడేరులో కంట్రోల్ రూమ్ ఇంచార్జిని నియమించి పర్యవేక్షించడం జరిగిందని కన్వీనర్ మరియు అల్లూరి జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి శ్రీ. సొంటేన భీమ శంకర రావు తెలిపారు... మోద కొండమ్మతల్లి జాతర 3 రోజులు పాడేరు సెంటర్ లో పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. బోర్డు ఆదేశాల ప్రకారం ప్రశ్న పత్రాలు అవసరమైన సెంటర్స్ కి డిస్ట్రిక్ట్ బల్క్ నుంచి ప్రత్యేక సిబ్బందితో పంపించి ముందు రోజు పోలీస్ స్టేషన్ లో డిపాజిట్ చేసారు.

## పరిసరాలు పరిశుభ్రతతోనే దోమలు నివారణ

రాజవొమ్మంగి, మే 17, ప్రభాతవార్త



పరిసరాలు పరిశుభ్రత తోనే దోమలు నియంత్రణ జరుగుతుందని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మీ అన్నారు. కింద్ర గ్రామంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సంద ర్భంగా ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ దోమలు మందు పిచికారీ సమయంలో ప్రతీ ఇంటి లోపల, బయట కూడా పిచికారీ చేయించుకోవా లన్నారు. ఇళ్ల మధ్య నీటి. నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, యం. దుర్గాప్రసాద్ పంచాయతీ సెక్రటరీ రవికుమార్, మెడికల్ సిబ్బంది జి.డి.కృపా నందం, యం.సోమినాయుడు, సి. హెచ్. రామిరెడ్డి, సచివాలయం సిబ్బంది, మెడికల్ ఆశ వర్క ర్స్ పాల్గొన్నారు. జడ్డంగి గ్రామంలో పి.హెచ్. సి డా. నాగార్జున ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో యం.పి.హెచ్.ఇ. ఓ కోసూరి లక్ష్మణ రావు, హెచ్.వి.లు చిన్నయ్యమ్మ, బి. వి. రమణ, హెల్త్ అసిస్టెంట్స్ గోవిందరాజు, పద్దరాజు, శ్యామ్యూ ల్, రాజు, ఏఎన్.యంలు నూకరత్నం, మంగయ్యమ్మ, మల్లేశ్వరి, లీలావతి, కుమారి, రాజులమ్మ, నూకాలమ్మ, శేషారత్నం, లక్ష్మీ, సింహాద్రి, నర్స్ సత్యవేణి, పాప, రమణమ్మ, దుర్గ పాల్గొన్నారు.

## అట్టహాసంగా గ్రామాల్లో బీట్ ది హిట్..

### - తరలి వచ్చిన ప్రజలు

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో మూడో శనివారం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞతో పాటు బీట్ ది హిట్ కార్యక్రమాన్ని అట్టహా సంగా నిర్వహించారు. ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు ఆధ్వర్యంలో మండల పంచాయతీ అధికారి మజ్జి శ్రీనివాసరావు సారధ్యంలో వేంపాడు గ్రామం తో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారి బి. ప్రసాద్ పర్యవేక్షణలో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలతో పాటు నీటిని ఏ విధంగా పొదుపు చేసుకోవాలి, మార్కెట్ బస్ స్టాప్ మందిరాల ప్రదేశాల్లో ఎటువంటి షెడ్లు ఏర్పాటు చేయాలి, భవనాలపై ఎండ వేడిని తగ్గించడానికి



మొక్కల్ని ఏ విధంగా పెంచుకో వాలి, ఎటువంటి రంగులు ఇళ్లకు వేసుకోవాలి, చలివేంద్రా లు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలి, నీటిని ఏ విధంగా సేకరించాలి, ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలి అనే విషయాల పైన పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. పశువులకు పక్షులకు నీటి నిల్వ చేసేందుకు మట్టి తో గిన్నెలను ఏర్పాటు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత ను దృష్టిలో ఉంచుకొని తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త సంపద కేంద్రానికి ఏ విధంగా తరలించాలి అనేది తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, అయినంపూడి సురేష్ రాజు, పల్లా రాంబాబు, బుజ్జి లతోపాటు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, సిహెచ్ జయప్రకాష్, నర్సింగరావు లతోపాటు పలువురు సచివాలయ సిబ్బంది ఉన్నారు.



## బాలిక కిడ్నాప్ కేసును 24 గంటల్లో ఛేధించిన పోలీసులు

అనకాపల్లి, మే 17, ప్రభాతవార్త



నకాపల్లిలో సంచలనం సృష్టించిన బాలిక కిడ్నాప్ కేసును జిల్లా పోలీసులు 24 గంటలలో ఛేదించి నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. శనివారం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15 సాయం త్రం 7 గంటల సమయంలో కోలు లలిత, భర్త భీశెట్టీ హరీష్ గవర కులానికి చెందినవారు. కూలీగా పని చేస్తూ, అనకాపల్లి లోకవారి వీధిలో నివసిస్తున్నారు. వారి స్వగ్రామం కశిం కోట మండలంలోని గవరపేట వీధిగా పేర్కొంటూ ఒక ఫిర్యాదు సమర్పించా రని తెలిపారు. ఆమె ఫిర్యాదులో, తన చిన్న కుమార్తె రోహిత (4 ), ఈనెల 14 ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్యలో ఇంటి వద్ద నుంచి కనిపించకుండా పోయిందని తెలిపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా, అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడిందని తెలిపారు. కేసు నమోదు చేసిన వెంటనే సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలమైన లోకవారి వీధిని సందర్శించి, పరిసర ప్రాంతాలలో నివాసితులను విచారించారు. అదేవిధంగా, పోలీసులు బాలిక ఫోటో లను సేకరించి, బాలికకు సంబంధించిన వివరాలతో లుక్ అవుట్ నోటీసులు తయారు చేసి వాట్సాప్ గ్రూపులు,జిల్లా పోలీస్ అధికారుల గ్రూపుల్లో వాటిని షేర్ చేశామన్నారు. అలాగే బాలిక కనిపించకుండా పోయిన వార్తను అన్ని పత్రికలలో ప్రచురించామని, బాలికను గుర్తించేందుకు 6 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. స్థానిక, పెరుగుబజార్ సీసీ కెమెరాలను పరిశీలించగా, ఒక మహిళ బాలికతో కలిసి సాయంత్రం 17:50 గంటలకు పెరుగుబజార్ వద్ద బస్సు ఎక్కినట్లు గుర్తించామని అన్నారు. ఈ మహిళ ఫోటోను స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి ఆమెను టొంటోని లక్ష్మి భర్త అప్పలస్వామి, పెదగంట్యాడ, గాజువాక నివాసిగా గుర్తించామని అన్నారు. పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో, నిందితులు టొంటోని లక్ష్మీ ఆమె భర్త అప్పలస్వామి బాలికతో కలిసి బొలెరో వాహనం లో బోనాలా దేవి ని కలవడానికి అనకాపల్లికి వస్తుండగా, జలగలమదుం జంక్షన్ వద్ద అనకాపల్లి టౌన్ పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. విచారణలో నిందితులు ఎ1 టి.లక్ష్మి, ఎ2 బి.దేవి బాలికను 14 న కిడ్నాప్ చేసి, గాజువాక మరియు ఇతర ప్రాంతాలకు తరలించి, ఆమెను విక్రయించడం లేదా బానిసగా ఉపయోగించేందుకు ప్రయత్నించినట్లు అంగీకరించారని తెలి పారు. కేసుకు సంబంధించి మిగతా విచారణ కొనసాగుతుందని,కిడ్నాప్ వెనుక అసలైన ఉద్దేశం మరియు దీనిలో ఇంకెవరైనాపాత్రధారులు ఉన్నారేమో అనేదిమరింతగా తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోం దని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, అనకాపల్లి సబ్ డివిజన్ ఇన్చార్జి డిఎస్పీ బి.మోహనరావు,అనకాపల్లి టౌన్ ఎస్.హెచ్.ఓ టీ.వీ.విజయ్ కుమార్, ఎస్సై లు సత్యనారాయణ, ఈశ్వరరావు, వెంకటేశ్వరరావు, సిసిఎస్ ఎస్ఐ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్లు అప్పలరాజు, స్వామి నాయుడు, అశోక్ కుమార్, మరియు ఐ.టీ కోర్ టీం, అనకాపల్లి టౌన్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రశంసించి నగదు రివార్డు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## మహిళ ఆత్మహత్య

నక్కపల్లి, ప్రభాతవార్త

మనస్థాపానికి గురైన ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎస్. రాయవరం మండలం రేవు పోలవరం గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై విభీషణరావు అందించిన వివరాలు ఎలా ఉన్నాయి. ధోని మాధవి (25) ఇటీవల గ్రామంలో జరిగిన పండగకు భర్త నాగార్జున్ రాకపోవ డంతో మనస్థాపాన గురై ఇంట్లో ఉన్న ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం గమనించిన తన సోదరుడు, భర్త కలసి తలుపులు తీయగా ఫ్యానుకు వేలాడి ఉన్న మాధవి నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా






ఎలమంచిలి, మే 17, ప్రభాతవార్త

**- జాతీయ రహదారిపై వాహనాలను నిలుపుదల లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి...**

**- మహిళలకు,బాలికలకు శక్తి యాప్‌పై అవగాహన కలిగించాలి... ఎస్పీ తూహి సిన్హా...**

ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయమును జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్లోని పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించారు. దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేసి చార్జిషీట్లు వేయాలని ఆదేశించారు. పలు కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, ఎన్ . బి. డబ్ల్యూలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. చెడు నడత కలిగిన వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రమాదాలను, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఎంఫోర్స్మెంట్ కేసులు నమోదు చేసి నేరాలు అరికట్టే దిశగా ముందడుగు వేయాలని సూచించారు. నేషనల్ హైవేపై వాహనాలు నిలపకుండా చూడాలని స్పష్టం చేశారు. మహిళలకు బాలికలకు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించడంతోపాటు, అత్యవసర సమయంలో ఈ యాప్ ను ఉపయోగించే విధంగా ప్రజలకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళ రక్షణ చట్టాలు, ఫోక్సో యాక్ట్, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఇతర అంశాలపై ప్రజలలో అవగాహన పెంచేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ సర్కిల్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డిఎస్పి విష్ణ స్వరూప్, ట్రైనీ డీఎస్పీ కృష్ణ చైతన్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు, రూరల్ ఎస్సై ఉపేంద్ర, టౌన్ ఎస్ఐ సావిత్రి, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, మునగపాక ఎస్సై ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.




## 19న అరకు రైల్ రోకోను జయప్రదం చేయండి

**- ఆదివాసీ స్పెషల్ డిఏస్సి కో కన్వీనర్స్ రెయ్యల నాగభూషన్, వెంగడ జగన్.**



**ముంచంగిపుట్టు, మే 17( ప్రభాతవార్త)**

ఆదివాసీ స్పెషల్ డిఎస్సి తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న నిర్వహించబోతున్న అరుకు రైల్ రోకు జయప్రదం చేయాలని ఆదివాసీ స్పెషల్ డీఎస్సి కో కన్వీనర్స్ రెయ్యల నాగభూషన్, వెంగడ జగన్ లు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో శనివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్సి నోటిఫికేషన్ వలన ఆదివాసీ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అందుకు మెగా డిఎస్సి నోటిఫికేషన్ నుండి 5వ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాలను మినహాయించాలని, మెగా డీఎస్సీలో నూటికి నూరు శాతం ఆదివాసీ ప్రాంతంలో ఉద్యోగాలన్నీ ఆదివాసులకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత 2,3 తేదిలలో ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిరవధిక బంద్ చేపట్టామన్నారు. మండలంలో ఉన్న నిరుద్యోగులు, విద్య వంతులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన నాయకులు ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఇచ్చిన పిలుపుని అందుకొని ఈనెల 19వ తేదిన ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధకై జరుగుతున్న అరకు రైల్ రోకో ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు పాంగి సత్తి తదితరులు పాల్గొన్నారు.

## 14 లక్షల వ్యయంతో ఎల్ఈడి బల్బులు పంపిణీ

**- నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత: అరకు ఎంపీ తనుజరాణి**



**డుంబ్రిగుడరూరల్, మే 17ప్రభాతవార్త**

ఎంపీ నిధుల నుంచి 11 లక్షల వ్యయంతో ఎల్ఈడి బల్బులు పంపిణీ చేస్తున్నట్లు అరకు ఎంపీ తనుజరాని అన్నారు. మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం 18 పంచాయితీల సర్పంచులు, ఎంపిటిసి లకు, కార్యదర్శులకు ఎల్ఈడి బల్బులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు . మండల వ్యాప్తంగా 280వీధి. దీపాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రతి మారుమూల గిరిజన గ్రామాలకు వెలుగులు కల్పించాలని మండల ప్రజా ప్రతినిధులకు ఆమె సూచించారు. పంపిణీ చేసిన బల్బులు ప్రతి గ్రామాల గిరిజనలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఈశ్వరి, జడ్పిటిసి జానకమ్మ, వైస్ ఎంపీపీ లలిత, ఆనందరావు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్,సర్పంచ్ లు గుమ్మా నాగేశ్వరరావు, వెంకటరావు,శాసద తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



**అరకు రూరల్, మే 17, ప్రభాతవార్త**

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా బీట్ ది హిట్ అనే కార్యక్రమాన్ని మండలం లోని పానిరంగిని గ్రామంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేసవి నుండి ప్రతిఒక్కరు ఉపశమనం పొందేందుకు తీసుకోవలసిన చర్యల పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చల్లని మజ్జిగ ను ఏర్పాటు చేశారు. ప్రతిఒక్కరు ఈ వేసవిలో చల్లని ప్రదేశాలలో ఉంటూ వడ దెబ్బ నుండి బయట పడేందుకు విధిగా చల్లని మజ్జిగను ప్రతి గంటగంట కూ తీసుకోవాలని, అలాగే సురక్షిత తాగునీరు తాగాలని, వృద్ధులకు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చల్లని మజ్జిగను సరఫరా చేశారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ద్వారా రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమా లను చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ స్వర్ణలత, లక్ష్మీ,ప్రసాద్, సుందర్, చంటి, రీచా, గ్రామపెద్దలు చిన్నారావు, విద్యార్థినులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి

**- హెచ్ఆర్ఏసిపిఏ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో కృష్ణకుమారి**



**అరకులోయ, మే 17, ప్రభాతవార్త**

అరకులోయ మండలంలోని చొంపి పంచాయతీ కేంద్రంలోని చొంపి, కొత్తవలస గ్రామాల్లో శనివారం మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఏ సి ఏ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారి పాల్గొని, బాల్యవివాహాలు, గంజాయి, నాటు సారా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని చెప్పారు. అలాగే యువత గంజాయి, నాటు సారా బారిన పడకుండా ఉండాలన్నారు. బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో హెచ్ ఆర్ ఎ సి ఎ అరకులోయ మండలం ఉపాధ్యాయులు కే సింహాచలం పాల్గొన్నారు.

## లోతుగెడ్డ జంక్షన్‌లో మంచినీటి సమస్య తీరనుంది: ఎంపీడీవో



**చింతపల్లి మే 17 ప్రభాతవార్త**

లోతుగడ్డ జంక్షన్ ప్రాంతంలో నెలకొన్న తీవ్రమైన త్రాగునీటి సమస్యకు త్వరలోనే పరిష్కారం లభించనుంది. స్థానిక ప్రజల ఇబ్బందులను గుర్తించిన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీనివాసు స్వయంగా రంగంలోకి దిగారు. తక్షణమే స్పందించి, పాడైపోయిన కొళాయిలు, మోటర్లను బాగు చేయించి, ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరందించే ఏర్పాట్లు చేస్తామని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. దీంతో ఎన్నో రోజులుగా నీటి కోసం ఎదురుచూస్తున్న లోతుగడ్డ జంక్షన్ వాసులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో చొరవ తీసుకోవడంతో మంచినీటి సమస్య తీరి,త్వరలోనే తమ ఇళ్లకు స్వచ్ఛమైన నీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో లోతు గడ్డ జంక్షన్ ప్రాంతంలో తాగునీటి కష్టాలు తీరనున్నాయని స్థానికులు ఎంపీడీవో శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పౌష్టికాహారం పక్కాగా అమలు చేయాలి: పీడీ సూర్యలక్ష్మీ



**అనంతగిరి, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల జీనబాడు పంచాయితీ కొరపర్తి, పినకోట అంగన్వాడీ కేంద్రాలను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.. కేంద్రాలు ద్వారా అమలవుతున్న పౌష్టికాహారం పై బాలింతలు, గర్భిణులు, చిన్నారులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలుపై వివరించారు.. ముఖ్యంగా గర్భిణీ, బాలింతలు, మరియు చిన్నపిల్లలు తల్లులు తీసుకోవలిసిన జాగ్రత్తలు,పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర గూర్చి ప్రతిజ్ఞ చేయడం చేశారు.. అంగన్వాడి కేంద్రాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించి, ఆవశ్యకత గూర్చి వివరించారు. ఆమె వెంట అనంతగిరి సీడీపీవో సంతోషికుమారి ఉన్నారు.

## కూటమి ఆధ్వర్యంలో పాడేరులో

# ఆపరేషన్ తిరంగా యాత్ర భారీ ర్యాలీ




**పాడేరు, మే 17, ప్రభాతవార్త**

భారత్ బలం, శక్తి, యుక్తి సాటి చెప్పిన త్రివిధ దళాలకు, (ఇండియన్ ఆర్మీకి) భారత ప్రభుత్వానికి భారతావని అనుక్షణం నిరంతరం అండగా నిలుస్తుందని, దానికి నిదర్శనం "తిరంగా యాత్ర ర్యాలీ" భారతావని పాడేరులో భారత మువ్వన్నెల జెండాతో ఆకాశమే హద్దుగా నిలవడం మెరవడ మే నిదర్శ నమని "ఆపరేషన్ సింధూర్" ద్వారా" మరోమారు భారతీయుల ఐక్యతను ప్రపంచ దేశాలకు చాటిచెప్పి నభారత ప్రధాని నరేంద్ర మోదీకి", అభినందనలు తెలుపుతూ యావత్తు "ఇండియన్ ఆర్మీ కు సెల్యూట్ చేస్తున్నామని" బీజేపీ, టీడీపీ,జనసేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు, పాడేరు తలారిసింగి నుండి ఆర్టిసి కాంప్లెక్స్ మీదుగా సినిమాహాల్ సెంటర్,పాత పెట్రోల్ బంకు, అంబెద్కర్ సెంటర్, పాడేరు మెయిన్ బజార్ సాయిబాబా గుడి వరకు ర్యాలీ 75 మీటర్ల భారీ జాతీయ త్రివర్ణ పతాకం చేతబట్టి ర్యాలీ సాగింది, పాకిస్థాన్ ఖబడ్దార్, వందేమాతరం అంటూ, వీర జవానులు కు జోహార్లు అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. గత నెల 22న పెహల్గాం లో 26 మంది యాత్రికులపై పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద మూకలు విచక్షణ రహితంగా మానవత్వం మరిచి దాడి చేసి వారి ప్రాణాలు తీసిన ఘోర ఘటనకు ప్రతీకారంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ భారత ప్రభుత్వం నాయ కత్వంలో యావత్ సైన్యం దృఢసంకల్పంతో, బలమైన ఆత్మ విశ్వాసంతో అకుంఠిత దీక్షతో నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ నిర్వహించి పాకిస్థాన్ కు గట్టి బుద్ధి చెప్పారన్నారు, పహల్గంలో మృతి చెందిన యాత్రికులకు ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి, మాజీ మంత్రి మణికుమారి, ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, తెలుగు యువత నియోజక వర్గ అధ్యక్షులు డప్పోడు వెంకటరమణ(బుజ్జి) జనసేన పార్లమెంట్ ఇంచార్జీ డా.వంపూరు గంగులయ్య, అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత,బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహే శ్వరరావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ జిల్లా ఇంచార్జ్ పుట్టా గంగయ్య,బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాంగి రాజారావు, రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కుడా కృష్ణారావు, జీ సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు,బొర్రా విజయరాణి, దారెల సర్పంచ్ పాంగి పాండు రంగస్వామి, సర్పంచ్ బాకూరు వెంకటరమణ,బీజేపీ సీనియర్ నాయకుడు లకే అబ్బాయి దొర,చిన్ని, రిటైర్డ్ ఆర్మీ ఇంజనీరు,కుడుముల వెంకట రమణ, బీజేపీ యువ మోర్చా జోనల్ ఇంచార్జీ లకే భాస్కర్,మినుముల గోపాల పాత్రుడు,పాంగి మత్యకొండబాబు, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాస పాపిడీ రాజు,కాఫీ బోర్డు డైరెక్టర్ జైతే ప్రభాకర్,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు కాకరపల్లి సుబ్రహ్మణ్యం, పాడేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బచ్చుల మంగతల్లి,జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, రిటైర్డు ఆర్మీ ఉద్యోగి ప్రత్యేక ఆకర్ష గా నిలిచారు, టీడీపీ,బీజేపీ ,జనసేన క్రియాశీలక సభ్యులు కార్యకర్తలు, ఎబివిపి,విశ్వహిందూ పరిషత్, డ్వాక్రా మహిళలకు,ఉద్యోగులు,మహిళా సంఘాలు నాయకులు, తదితరులు హాజరయ్యారు.

# వాతావరణ సమతుల్యానికి కృషి చేయండి: కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు, మే 17, ప్రభాతవార్త**

జిల్లాలో వాతావరణ సమతుల్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాడేరు జిల్లా గ్రామీణ నీటి సరఫరా కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీట్ ది హీట్ స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వేసవిలో ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, పశువులకు నీటి తొట్టెలు, పక్షులకు మేడ పైన నీటి కుండలు, గింజలు వేయాలని సూచించారు. అదేవిధంగా వైద్య, పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, నీటి వనరులు మెరుగుపరచే చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్ డబ్ల్యుఎస్ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ అక్కడ, నీటి ట్యాంకులలో క్లోరినేషన్ పరిశీలించారు. అదేవిధంగా రూఫ్ రైన్ హార్వెస్టింగ్ కట్టడాలను పరిశీలించారు. సోక్ పిట్లను పరిశీలించి ప్రతి ఇంటికి సోక్ పిట్లు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మానవ హారం ఏర్పాటు చేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు.



ప్రత్యేక వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

ఆర్టిసి కాంప్లెక్స్ ఆవరణలో ఆరోగ్య రథం వ్యానును ప్రారం భిస్తూ ఈ వాహనం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను అవసర మైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరాలలో అవసరమైన పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులు కూడాఉచితంగా అందిస్తారని తెలిపారు. పాత బస్ స్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం స్థానిక పాత బస్ స్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద వేసవి చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. అదేవిధంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర లో భామానవ హారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంధ్ర సాధనకు తద్వారా స్వర్ణాంధ్ర ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సబ్‌కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా ఆర్ డబ్ల్యు ఎస్ అధికారి కె. జవహర్ కుమార్, వారి సిబ్బంది, డిపిఓ లవరాజు,డివిజినల్ పిఓ పిఎస్ కుమార్, స్థానిక తహసి ల్దార్ త్రినాధా రావు నాయుడు, ఎపిడి ఎల్ సీతయ్య, డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషా, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, పలువురు ప్రజా ప్రతినిధులు,డాక్టర్లు పాల్గొన్నారు.

## విశాఖపట్నం కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బిఎం మొయిద్దీన్ దివాన్ పాడేరులో పర్యటన

**పాడేరు,మే17, ప్రభాతవార్త**



విశాఖపట్నం కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బి ఎం మొయిద్దీన్ దివాన్ శనివారం పాడేరు అటవీ డివిజన్ పర్యట్నిచారు. ఈ పర్యటనలో భాగంగా స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా పాడేరు అటవీ డివిజనల్ కార్యాలయం ఆవరణలో కన్జర్వేటర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పాడేరు డివిజనల్ అటవీ అధికారిపీవీ సందీప్ రెడ్డి, వి లావణ్య, అటవీ పరిధి అధికారి పాడేరు, ఆర్ అప్పల నాయుడు, వి వెంకయ్య చౌదరి, ఆర్ రాజేశ్వర రావు రేంజ్ అధికారులు మరియు టీ.విజయ్ కుమార్ సూపరెంటెంట్ మరియు అటవీ సిబ్బంది అందరూ పాల్గొన్నారు. పాడేరు,జి.మాడుగుల రేంజ్‌నందు జరుగు ప్లాంటేషన్ పనులను కన్జర్వే టర్ఆఫ్ ఫారెస్ట్ తనిఖీ నిర్వహించారు.

## గిరిజనుల కన్నీటి ప్రయాణం..

**- అనారోగ్యంతో బాధపడుతున్న అవ్వను డోలీలో నాలుగు కిలోమీటర్లు తరలింపు**



**చింతపల్లి, మే 17, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల నిమ్మలపాలెం గ్రామం మరోసారి కనీస మౌలిక సదుపాయాల లేమితో మగ్గిపోతుంది. రహదారి లేకపోవడంతో నిత్యం నరకయాతన అనుభవిస్తున్న గిరిజనుల దీనస్థితి తాజాగా మరోసారి కంటతడి పెట్టించింది. తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న 58 ఏళ్ల తాంబేలి జంబోను ఆ గ్రామస్తులు డోలీలో మోసుకుంటూ సుమారు నాలుగు కిలోమీటర్ల కాలిబాట గుండా పులిగొంది వరకు తీసుకువెళ్లారు. వాగులు, వంకలు దాటుకుంటూ, కొండలు, మెట్టలో లేదుఎక్కుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సాగిన వారి ప్రయాణం అత్యంత విషాదకరంగా సాగింది. పులిగొంది చేరుకు న్నాక, అక్కడి నుంచి ఓ ప్రైవేటు వాహనంలో తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే అంబులెన్స్ ద్వారా చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం జంబో ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ హృదయ విదారక సంఘటన నిమ్మలపాలెం గ్రామంతో పాటు చుట్టుపక్కల గిరి జన గ్రామాల్లో నెలకొన్న దయనీయమైన పరిస్థి తులకు అద్దంపడుతోంది. సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో గర్భిణీలు, వృద్ధులు, పసిపిల్లలు అనారోగ్యంతో బాధపడుతున్నవారు నిత్యం ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. అత్యవసర సమయాల్లో సరైన వైద్యం అందక ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతు న్నాయి. "మా గ్రామానికి కనీసం రోడ్డు కూడా లేదు. ఎవరికైనా అస్వస్థత కలిగితే డోలీలోనే మోసుకువెళ్లాలి. గర్భిణీలు, వృద్ధులు పడే కష్టం వర్ణనాతీతం," అంటూ నిమ్మలపాలెం గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిమ్మలపాలెం నుండి పులిగొంది వరకు తక్షణమే రహదారి నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ గిరిజన గ్రామాల ఆర్తనాదాలు ప్రభు త్వానికి వినిపిస్తాయా? మౌలిక వసతులు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతారనీ గిరి పుత్రుడు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డుసౌకర్యంలేక.. కోల్పోయిన పసిప్రాణం...!

**కొయ్యూరు మే 17 ప్రభాతవార్త**



కేవలం రోడ్డు సౌకర్యం లేక, జ్వరంతో బాధపడు తున్న బాలుడిని సకాలం లో ఆసుపత్రికి చేర్చలేక మృతిచెందిన అరుదైన సం ఘటన ఇది.మండలంలోని అంతాడ పంచాయతీలోని మారుమూల గరుడ గ్రామం మరొకసారి విషాదంతో పాటు ఆవేద నలోమునిగిపోయింది.గ్రామానికి చెందిన గెమ్మె లి సోమేశ్వరరావు, రాజులమ్మ దంపతుల కుమా రుడు గెమ్మెలి అఖిల్ (9) అనారోగ్యంతో బాధ పడుతూ ఆస్పత్రికి తరలిస్తుండగా, రోడ్డులేని మార్గంలో తల్లిదండ్రుల కళ్ళ ముందు మార్గ మధ్యలోనే శ్వాస విడిచాడు.అంతాడ పంచాయ తీ కేంద్రం నుంచి ఈ గ్రామం దాదాపు 12 కి.మీ. దూరంలో ఉన్నా, కనీస రహదారి లేక, రోగులను ఆసుపత్రికి చేర్చలేక మరణాలు సంభ వించిన చవటనలు గతంలో కూడా ఉన్నాయి. గతంలో అనేకమంది బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్డుఅందుబాటులో లేనందున వైద్యం అందకప్రాణాలు కోల్పోయారు. మరలా తాజాగా మరొకబాలుడు మృతిచెందాడంటూ గ్రామస్తులు, సర్పంచ్ సుర్ల చంద్రరావు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా,తమ తలరా తలుమారలేదంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు వినతులు పెట్టినా స్పందన లేదని ఆవేదన చెందుతున్నారు. మృతుడు అఖిల్ ఇంటికి వెళ్లిన సర్పంచ్ సుర్ల చంద్రరావు మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారు లు స్పందించి గరుడ గ్రామానికి రోడ్డు నిర్మించకపోతే, గ్రామస్తులతో కలిసి రోడ్డెక్కి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# గిరిజన ప్రాంతాల్లో వెలుగులు అందివ్వాలన్నదే లక్ష్యం

**- ఎల్ఈడి వీధి దీపాలను పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ గుమ్మా తనుజారాణి**



**అరుకు రూరల్, మే 17 ప్రభాతవార్త**

గిరిజన ప్రాంతంలో వెలుగులు అంది ఇవ్వాలన్న ఉద్దేశంతో అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజ రాణి తన నిధులనుండి ప్రత్యేకంగా ఎల్ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలా ల్లో సుమారు కోటి 54 లక్షల రూపాయల ఎంపీ నిధులతో 50 లెడ్ వీధి దీపాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా శనివా రం అరకులోయ లో అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం తో కలిసి అరకులోయ మండలంలోని పంచాయతీల వారీగా వీధి దీపాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో విద్యుత్ వెలుగు లు నింపడం కోసం తన నిధులనుండి వీది దీపాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పాడేరు డివిజన్ పరిధిలోని ఒక్కో మండలానికి 13 లక్షల 94 వేల రూపాయలు విలువ చేసే 280 వీధి దీపాలను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. అలాగే గిరిజన ప్రాంతాలకు ఏ ఏ సౌకర్యాలు అవసరమో వాటిని గుర్తించి, ఒక్కొక్కటిగా పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని చెప్పారు. గిరిజన సంక్షేమమే వైసిపి లక్ష్యమని, ఆ దిశగానే తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ ఎంపీ నిధుల నుండి గిరిజన గ్రామాలకు అవసరమైన వీధి దీపాలను అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనుజా రాణి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గిరిజన అభివృద్ధికి ఏం పి చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి వినయ్, మండల వైస్ ఎంపీపీ రామన్న, సర్పంచులు బొజ్జన్న, పెట్టలే సుస్మిత, రాధిక, ఎంపీట ీసీలు రామ్మూర్తి, శత్రుఘ్న, వైసిపి నాయకులు కామిడీ అశోక్, శెట్టి అప్పాలు, గాసి, పాంగి చిన్నారావ్, తిరుపతి, నర్సింగ్, కిరణ్ కుమార్, రమేష్, ము ఖి సాంబయ్య, ఈవో, పంచాయతీ కార్యదర్శి రాజకుమార్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌తో ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ చర్చలు

**- ప్రభుత్వం మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత పోస్టులపై మినహాయించి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఉద్యమం ఉధృతం చేస్తాం**

**పాడేరు, మే 17, ప్రభాతవార్త**

మెగా డిఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్స్ మినహాయించి ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ లో ఆదివాసీ లకు అనుకూల నిర్ణయం చేయాలని కోరుతూ మే 19 న అరకు రైలు రోకో కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభ్యత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ వల్ల రూల్ అఫ్ రిజర్వేషన్ అమలు చేయడం వల్లఏజెన్సీ ప్రాంత స్థానిక ఆదివాసీ లకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. 5 వ షెడ్యూల్డ్ ఏరియాలో స్థానిక ఆదివాసీలకు నూరు శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్య మంత్రి ప్రకటించారు. కానీ మెగా డిఎస్సీలో పేరుకున్న ఏజెన్సీ ప్రాంతలో సుమారు 4వేల టీచర్స్ పోస్టులు స్థానిక ఆదివాసీ నిరుద్యోగులు, ఉపాధ్యా యలు కోల్పోతున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని స్థాయి లో విజ్ఞప్తి చేసాం. కానీ ప్రభ్యత్వం నుండి మెగా డిఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు మినహాయింపు గూర్చి ప్రభుత్వం నుండి స్పందన లేదు. ఇప్పటికైనా మే 20 న రాష్ట్ర ప్రభ్యత్వ నిర్వహించే క్యాబినెట్ లో ఆదివాసీలకు అనుకూల నిర్ణయం చేయాలని కోరుతున్నాం.ఈ నేపథ్యంలో ఆదివాసీ సమస్యలు పరిస్కారం కోసం మే 19 న అరకు రైలు రోకో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కుడుమల కాంతారావు జిల్లా కన్వీనర్ సాగిన ధర్మాన పడాల్ కో కన్వీనర్స్ కూడా రాధాకృష్ణ వంతల నాగేశ్వరరావు భాను చిన్ని,సాధన కమిటీ సలహాదారులు పి. అప్పలనరస, ఎస్. మాణిక్యం కేకే జయప్రసాద్, కూడా సుబ్రహ్మణ్యం, పల్లుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావు

**పాడేరు,మే17, ప్రభాతవార్త**

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు శనివారం దర్శించుకు న్నారు. అమ్మవారి గర్భగుడిలో మాజీ మంత్రి పేరిట ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజ లు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.



# వీర జవాన్‌లకు ఒక గుర్తింపు ఇవ్వాలి

## - ప్రాణాలు కోల్పోయిన జవాన్‌లకు రూ. 5 కోట్లు ఇవ్వాలి



**కోవూరు (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ ఉగ్రవాదుల మూలంగా 26 మంది ప్రాణాలు కోల్పోవడం, అందులో పాకిస్తాన్ పాత్ర పూర్తిగా ఉందని తేటతెల్లమైందని మాజీ మంత్రి , రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఉగ్రవాద దాడులకు ప్రధానమంత్రి మోడీ ఆపరేషన్ సింధూర్‌ను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసి కేవలం 25 నిమిషాల్లోనే ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడమే కాకుండా వంద మందిపైగా ఉగ్రవాదులను నాశనం చేశారన్నారు. ఇద్దరు మహిళలు ఈ సైనిక పోరాటానికి సారథ్యం వహించడం మహిళా లోకానికే తలమానికం అన్నారు. యావత్ ప్రపంచం ఈ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతదేశానికి ఒక గుర్తింపు వచ్చిందన్నారు. భారత సైన్యం మట్టుపెట్టిన వంద మంది ఉగ్రవాదుల్లో ఐదు మంది ఉన్నారా లేక పరారీ అయ్యారా అనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తేటతెల్లం చేయాలన్నారు. భారతదేశంలో యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు ఒక గుర్తింపు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన పేనర్కొన్నారు. కేవలం 50 లక్షలు ఇచ్చి సరిపెట్టుకోవడం కాదని, కేంద్ర ప్రభుత్వం మూడు కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు యుద్ధంలో మరణించిన సైనిక కుటుంబానికి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన సైనికులకు గుర్తింపు ఇవ్వడమే కాకుండా వారి కుటుంబాలకు ఆసరాగా ఉండాలన్నారు. భారతదేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆపరేషన్ సింధూర్ ద్వారా గుర్తింపు పొందిన ప్రధానమంత్రి మోడీ 20 సంవత్సరాల పాటు ఈ దేశానికి ప్రధానమంత్రిగా ఉండాలని ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని ఈ సందర్భగంత పేర్కొన్నారు. కేవలం 25 నిమిషాల్లోనే ఉగ్రవాదుల స్థావరాలను మట్టుపెట్టడంలో మోడీ చూపిన ముందు చూపు ప్రపంచ దేశాలకు వణుకు పుట్టిస్తుందన్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ, వైసీపీతో పొత్తు పెట్టుకోవాలని ఉండిందని అనే సమాచారం తనకు వచ్చిందన్నారు. 2019 నుంచి 24 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి పార్లమెంట్‌లోనూ,

రాజ్యసభలోనూ ఆ బిల్లులు పాసయ్యేలా చర్యలు తీసుకున్నారన్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో బీజేపీతో వైసీపీ పొత్తు పెట్టుకుని ఉంటే పరిస్థితి వేరే విధంగా ఉండేదన్నారు. త్వరలో జరగనున్న జమ్లీ ఎన్నికల్లో గానీ, సాధరణ ఎన్నికల్లో గానీ బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని, ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి వద్దకు కూడా తీసుకెళ్తనన్నారు.

# కుప్పంలో 70కోట్లతో ఆధునిక బస్‌స్టేషన్

## - ఆర్టీసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం - 15 నూతన బస్సులు ప్రారంభం - త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు రాక !



ఆర్టీసీ నూతన బస్సుల్ని ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మే 17 ప్రభాతవార్త** కుప్పంలో రూ. 70 కోట్లతో ఆధునిక బస్‌స్టేషన్ నిర్మాణాలకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం ఆర్టీసీ సంస్థ ద్వారా కుప్పం డిపోకు వచ్చిన 15 నూతన బస్సులను ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ కుప్పం డిపోను దేశంలోనే ఆదర్శంగా చేయాలనేది సిఎం చంద్రబాబు కోరిక అన్నారు. అందుకు గాను తగు ప్రణాళికలు రూపొందించామన్నారు. అతిత్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. కుప్పం నుంచి వివిధ నగరాలు, పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు సైతం అవసరమైన చోట్ల ఆర్టీసీ సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ గత వైఎస్సార్సీ హయాంలో కుప్పం డిపో బస్సుల్ని పుంగనూరు, ఇతర ప్రాంతాలకు తరలించి డిపోను భ్రష్టు పట్టించారన్నారు. మరలా సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టడంతో డిపోకు పూర్వవైభవం వస్తోందన్నారు. కుప్పం డిపోలో ఉన్న డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో తెచ్చేలా సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. కుప్పం ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా అందరూ సహకరించాలన్నారు. కుప్పంలో అభివృద్ధి అంటే 2024కు ముందు ఆ తర్వాత అని చెప్పేలా సిఎం చంద్రబాబు కుప్పం ప్రాంత అభివృద్ధికోసం మాస్టర్ ప్లాన్‌కు ఆదేశించారన్నారు. అనంతరం వారు స్వయంగా బస్సుల్ని నడిపి ప్రారంభించారు. కార్యక్రమంలో కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, డా॥ వెంకటేష్, కాణిపాకం వెంకటేష్, జిఎం రాజు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఆనందరెడ్డి, మాజీ ఎంపిపి సాంబశివ ం,కార్పొరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, జాకీర్, సురేష్, వేలు, నేతలు సత్యేంద్రశేఖర్, కన్నన్, మంజు, చెక్కునత్తం మణి, కనకరాజు, డిఎం గోపీనాథ్, జనసేన నరేష్, యూనియన్ల నేతలు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను కాపాడుకోవడం మనందరి బాధ్యత!

## - వైద్య, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులపై కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆగ్రహం



కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన పిసిపిఎన్‌డిటి యాక్ట్-1994 జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం

**చిత్తూరురూరల్, మే 17 ప్రభాతవార్త:** చిత్తూరు నగర నడిబొడ్డున లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతుంటే ఇటు వైద్యశాఖ, అటు స్త్రీ శిశు సంక్షేమశాఖ, ఇతర శాఖల అధికారులు ఏం చేస్తున్నారు! జిల్లాలో అసలు ఏం జరుగుతుందనే సమాచారం అధికారుల వద్ద వుందా! ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయలోపం స్పష్టంగా కనిపిస్తోందని కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన పిసిపిఎన్‌డిటి యాక్ట్-1994 జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొదటి జిల్లా అదనపు జడ్జి ఎస్.రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తమిళనాడు, కర్నాటక రాష్ట్ర సరిహద్దులో చిత్తూరు జిల్లా వుండటం, జిల్లా కేంద్రం చిత్తూరులో చాలా కాలంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ ఇందుకు సంబంధించిన సమాచారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ దృష్టికి రాకపోవడంతో అసలు ఆ శాఖ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారా! లేదా! అని ప్రశ్నించారు. వైద్య ఆరోగ్యశాఖకు క్షేత్ర స్థాయిలో ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు అందు బాటులో వున్న ప్పటికీ మొది, రెండు సంతానాల్లో ఆడపిల్లలు వుండి మూడవ సారి ఆ మహిళ గర్భం దాల్చితే ఆ విషయంను ఎందుకు తెలుసుకోలేకపోతున్నారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశుసంక్షేమశాఖలు కలిసి సిడిపిఒలు, మెడికల్ ఆఫీసర్లతో గత పదేళ్ళుగా ఎప్పుడైనా సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించారా! గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీ కార్యకర్తలు అందించే పౌష్టికాహారంను సైతం వారు వచ్చి తీసుకెళ్ళకుంటే వారి ఆరోగ్య పరిస్థితి తెలుస్తోందని, ఈ విషయంలో రెండు శాఖల మధ్య సమన్వయలోపం స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అక్రమ అబార్షన్ల ద్వారా గర్భంలోనే ఆడపిల్లలు మృతి చెందితే సమాజంలో ఆడపిల్లల నిష్పత్తి మరింత తగ్గుతుందన్నారు. జిల్లాలో 2024 జనాభా లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మంది పురుషులకు 947 స్త్రీలు వున్నారని, ఈ నిష్పత్తి ఇతర జిల్లాలతో పోల్చితే చాలా తక్కువగా వుందన్నారు. జిల్లాలో ప్రధానంగా ఇతర రాష్ట్రాలకు సరిహద్దుగా వున్న నగరి, పలమనేరు, పుంగనూరు, వి.కోట మండలాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో అనుమతి లేకుండా జరుగుతున్న అబార్షన్‌ల శాతం మిగిలిన మండలాలతో పోల్చితే ఎక్కువ వుందన్నారు. డివిజన్ల వారీగా ఆర్‌ఎంపి డాక్టర్లతో సమావేశాలు నిర్వహించాలని డిఎంహెచ్‌ఓ డాక్టర్ సుధారాణిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే మెడికల్ షాపుల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు ఇవ్వరాదని స్పష్టం చేయాలని డ్రగ్ ఇన్స్‌పెక్టర్లను ఆదేశించారు. అలాగే స్కానింగ్ సెంటర్లను అనధికారికంగా నిర్వహిస్తున్న వారిపై నిఘా వుంచాలని, స్కానింగ్ సెంటర్ల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని మహిళా పోలీసులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ సుధారాణి, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు, జిల్లా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కీర్తన, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, ఎస్ఐ నాగసౌజన్య, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతి పరిధిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా చేపట్టిన రెండోదశ పూలింగు ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇందుకు సంబంధించి సిఆర్‌డిఏ ఆధ్వర్యంలో గామసభలను అధికారులు పూర్తి చేస్తున్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో గ్రామాల రైతులు స్వల్ప అభ్యంతరాల నడుమ పూలింగుకు అంగీకారం తెలుపుతున్నారు ఎటువంటి అడ్డంకులూ లేకుండా భూసమీకరణ ముందుకు సాగాలంటే గతంలో అనుభవం ఉన్న అధికారులను సిఆర్‌డిఏ జిల్లాల పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉన్నతాధికారులతోపాటు 50 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల(ఎస్‌డిసి) అవసరం ఉందని సీఆర్‌డీఏ తెలిపింది. ఈ విషయంలో సీఆర్‌డిఏ నివేదికను అనుసరించి 30 మంది తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీరే పూలింగు సమయంలో కాంపిటెంట్ అథారిగా వ్యవహరించనున్నారు. తొలిగా గతంలో సిఆర్‌డిఏ భూపరిపాలన విభాగం డైరెక్టర్‌గా విశేష అనుభవం ఉన్న చెన్నకేశవులునుడైరెక్టర్‌గా తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం ఆలోచనల్లో ఉన్నట్లు కొందరు సీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే చెన్నకేశవులు సిఆర్‌డిఏలో పూలింగు ప్రక్రియకు సంబంధించి కార్యాచరణలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఆయన నియామకంపై స్పష్టమైన ప్రకటన రానున్నట్లు తెలిసింది. గతంలో పనిచేసిన సామర్థం, రైతులకు అర్దమయ్యే రీతిలో చెప్పి ఒప్పించగల నేర్పు, ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్‌గా చేసిన అనుభవంఉన్న ఐఏఎస్ అధికారి శ్రీధర్‌ను గుంటూరు జిల్లాకు రప్పించే అవకాశం ఉంది. గతంలో ఆయనకు ల్యాండ్‌పూలింగ్ అనుభవం ఉండటంతో తిరిగి సిఆర్‌డిఏ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.

# కుమ్మరకొండూరులో టపాసులు పేలి పూరిల్లు దగ్ధం

**కలిగిరి (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** కలిగిరి మండలం కుమ్మరకొండూరులో టపాసులు పేలి పూరిల్లు కాలిపోయిన సంఘటను జరిగింది. బాదితుడు నోటిసుబ్బారెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామంలో శ్రీపోలేరమ్మతల్లి పొంగళ్ళ జరిగాయంటున్నారు. ఈక్రమంలో బక్తులు ఎవరో టపాసులు కాలుస్తుండగా పొరపాటున నిప్పుపడి తమపూరిల్లు కాలిపోయిందన్నారు. ఆసమయంలో తాను ఇంటిలో లేనని గ్రామస్తులే అగ్నిమాపక శిబ్బందికి తెలుపగా మంటలను అదుపు చేయడం జరిగిందన్నారు. ఈప్రమాదంలో వరిదాన్యం, మిర్చి సుమారు రు. 5లోలకు పైగా నష్టంవాటెల్లినట్లు బాదితుడు తెలిపారు. ప్రభుత్వం పరిశీలించి తమను ఆదుకోవాలని బాదితుడు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం

## - టిడిపి జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 17, ప్రభాతవార్త :** ఉగ్రవాదులపై కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దిగ్విజయం కావటం, ప్రపంచ దేశాలకు భారత్ సత్తా తెలియటం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం జరిగిన తిరంగా ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తిని వృద్ధి చేసేందుకు చేపట్టిన ఈ యాత్రకు అద్భుతమైన స్పందన లభిస్తోందన్నారు. దేశభద్రతను త్రివిధ దళాలు కాపాడాయని ఈ విజయం మనందరికి అందించిన సైనికులకు రుణపడ్డామన్నారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తి మరింతగా విస్తరించిందని, కూటమి ప్రభుత్వం ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందని అన్నారు. కార్యక్రమంలో వీరమరణం పొందిన జవానులకు ఘనంగా నివాళులర్పించారు. కాగా కార్యక్రమంలో నేతలు శ్రీరాం ధనుంజయ, నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధా, ధూళిపాళ లక్ష్మణరావు, కానూరి కిషోర్, బొల్లేపల్లి భోజరాజు, సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకట్రావు, ఇర్రి నరసింహారావు, నకిరికంటి వెంకట్, కీసర రాంబాబు, మన్నె శ్రీనివాసరావు, మల్లెల కొండ, వేదులాపురి సైదా, కాటగాని నరసింహారావు, రావూరి విశ్వనాథం, కారుపాటి డేవిడ్, రమణ, నాగరాజు, కృష్ణ, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రాజు, వెంకటేశ్వరరావు, సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ బీట్ ది హీట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత, నీటి కొరతను నివారించుకోవటం, పర్యావరణాన్ని కాపాడుకోవటం గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తూ మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు.

# జెఎన్‌టియూలో డాక్టరేట్ అందుకున్న లారెస్ ల్యాబ్ అధినేత సత్యనారాయణ చావాకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు



**అనంతపురం, మే 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త, లారస్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ సత్యనారాయణ చావాకు అర్బన్ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవానికి ఛాన్సిలర్ హోదాలో గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. జేఎన్టీయూ స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా లారస్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ సత్యనారాయణ చావా డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన్ని ప్రత్యేకంగా కలిశారు. లారస్ ల్యాబ్స్‌తో పాటు పారిశ్రామిక వేత్తగా సత్యనారాయణ చావా అనేక సేవలందించారని కొనియాడారు. ఆయనందించిన సేవలకు అనంతపురం జేఎన్టీయూ తగిన గుర్తింపునిచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. డాక్టరేట్ అందుకున్న తర్వాత ఆయన్ని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం వంటి ప్రాంతంలో కూడా మీ సేవల్ని విస్తరించాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై సత్యనారాయణ చావా సానుకూలంగా స్పందించారు.

# దుర్గమ్మ ఆలయంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ



**ఇంద్రకీలాద్రి, మే 17, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో శనివారం స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించారు. దుర్గమ్మవారి ఆలయం, ఆలయ పరిసరాలు స్వచ్ఛంగా వుంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి దేవస్థానం రాజగోపురం వద్ద స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ఆలయ కార్యనిర్వహక ఇంజనీర్ కోటేశ్వరరావు, ఏఇఓ ఎన్ రమేష్ బాబులు ఆలయ ఇతరాధికారులు, సిబ్బందితో చేయించారు. అనంతరం ఆలయంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే విఐపి ప్రోటోకాల్ దర్శనాలను క్రమబద్ధీకరిస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. తాజాగా దేవస్థానం రూపొందించిన ఫార్మాట్‌లో పూర్తి వివరాలతో ముందుగా దేవస్థానంకు అందిస్తే అధికారులు పరిశీలించి అనుమతిస్తారన్నారు. పూర్తి పారదర్శకత, ఆలయ భద్రత రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నామని, తప్పక అందరూ అమలు చేయాలన్నారు.

# రాపూరులో చిరు వ్యాపారి దారుణ హత్య

**రాపూరు (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పట్టణంలో చిరు వ్యాపారం చేసుకునే షేక్ షపి (50),అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం జరిగింది. రాపూరులోని ఫీర్లఛావిడి వీదిలో వున్న షేక్ షపి వృత్తిరిత్యా కూల్ డ్రింక్స్ దుకాణాన్ని నిర్వహిస్తూంటాడు. శుక్రవారం రాత్రి ఆయన రోజులానే దుకాణం మూసుకోని ఇంటికి రాకపోవడంతో వారి కుటుంబసభ్యులు, స్నేహితులు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే శనివారం ఉదయం మండలంలోని కండలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాతిపల్లి గ్రామ సమీపంలో మృతదేహం వుందన్న సమాచారం అందుకున్న ఎస్ఐ డి.రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకోని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహంపై కత్తి గాట్లు వుండటంతో పాటు, మెడ కోసి వేసి వుండటం చూసి ఎవరో హత్య చేసి ఇక్కడ పడవేసినట్లు పోలిసులు అభిప్రాయ పడుతున్నారు. అయితే మృతుడు రాపూరుకు చెందిన చిరు వ్యాపారి షేక్ షపి అని గుర్తించిన పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్,రాపూరు సిఐ సత్యనారాయణలు సంఘటనా స్థలానికి చేరుకోని పరిశీలనలు నిర్వహించారు. పోలీస్ క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విదంగా ఎటువంటి వివాదాలకు వెల్లకుండా తన పని తాను చూసుకునే షపిని హత్య చేసారు అని తెలుసుకున్న రాపూరు పట్టణ ప్రజలు భయాందోళనలకు గురైతున్నారు.

# వైద్యఆరోగ్య శాఖ మంత్రి, సత్యకుమార్‌కు నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్ బెడద

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వైద్యరోగ్య శాఖ మంత్రి, బీజేపీ నేత సత్య కుమార్‌ను నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్ బెడద వేధిస్తోంది. సత్యకాలం పేరుతో ఎఫ్‌బీ అకౌంట్‌లో అసభ్య పోస్టింగ్‌లు ఉండటంతో మంత్రి కార్యాలయ సిబ్బంది అప్రమత్తమయ్యారు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు విచారించగా ప్రస్తుతం ఆ అకౌంట్ ఇన్ యాక్టివ్‌గా ఉన్నట్లు గుర్తించారు. మంత్రి సత్యకుమార్ పేరుతో కొంత మంది ఫేస్‌బుక్ అకౌంట్‌ను క్రియేట్ చేశారు. ఈ అకౌంట్‌లో గత కొంత కాలంగా బీజేపీకి సంబంధించిన, మంత్రి పాల్గొన్న కార్యక్రమాలకు సంబంధించిన పోస్టింగ్‌లు పెడుతూ వచ్చారు. అయితే ఇప్పుడు మాత్రం అసభ్యకరమైన ఓ ఫోటోను ఆ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. దీన్ని గుర్తించిన మంత్రి కార్యాలయం వెంటనే అలెర్ట్ అయ్యింది. ఈ అకౌంట్‌పై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ అకౌంట్‌ను అప్పర్ తిరుపతి నుంచి రన్ చేస్తున్నట్లు అకౌంట్లో పేర్కొన్నారు. ఒక ఫోన్ నెంబర్‌ను కూడా అకౌంట్‌లో ఇవ్వడం జరిగింది. అకౌంట్ విషయంపై మంత్రి కార్యాలయానికి సమాచారం వెళ్లగా.. వెంటనే రీచెక్ చేసుకున్న సిబ్బంది.. అకౌంట్‌పై అప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంత్రులకు ఉన్న మంచి పేరును డీమోర్‌లైక్ చేయడానికి కొంత మంది ఇలా ఫేస్‌బుక్ అకౌంట్, సోషల్ మీడియా అకౌంట్లను నకిలీవి సృష్టించి వారికి చెడ్డ పేరు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. అయితే ఈ నకిలీ అకౌంట్ ప్రస్తుతం ఇన్‌యాక్టివేట్‌లో ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. ఇకపై ఎవరైనా ఇలా నకిలీ అకౌంట్ సృష్టించి సమాజంలో గౌరవ ప్రదమైన హోదాలో ఉన్న వారిని ఇబ్బందులు పెట్టకుండా పోలీసులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి పేషీ అధికారులు కోరుతున్నారు.

# విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాల నుండి అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచండి

## - ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాల నుండి అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచాలని ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్టీ ఫెడరేషన్ (ఎపి ఛాంబర్స్) కోరింది. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడుకు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్లూరి భాస్కరరావు, బి రాజశేఖర్ శనివారం లేఖ రాశారు. ఎపిలోని మూడు విమానాశ్రయాల్లో అంతర్జాతీయ హోదా ఉందని, పెద్ద విమానాలు దిగగలిగే సదుపాయాలున్నా వాటికి నేరుగా కనెక్టివిటీ కల్పించలేదని పేర్కొన్నారు. ఎపిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడ ఆర్థిక కార్యకలాపాలు, వ్యాపారాలు, పర్యాటక రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం మొదలైన నేపథ్యంలో అంతర్జాతీయ ప్రయాణాలు పెరిగాయని పేర్కొన్నారు. దుబారు అన్ని గమ్యస్థానాలకు కేంద్రంగా మారిందని, ఈ నేపథ్యంలో విజయవాడ నుండి దుబారుకు నేరుగా విమాన సర్వీసు ఏర్పాటు చేయాలని కోరారు.



ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్టీ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్లూరి భాస్కరరావు, బి రాజశేఖర్

# మంత్రివర్గ విస్తరణ ముఖ్యమంత్రి అడ్డుకొంటున్నారనడం అవివేకం

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** బిజెపి శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, మంత్రులకు మధ్య పూర్తిస్థాయిలో సమన్వయం ఉందని నాగం కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి వర్గ విస్తరణను సిఎం అడ్డుకుంటున్నారని అనడం ఆయన అవివేకం అని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అద్భుతమైన ప్రగతి తెలంగాణ సాధిస్తుండడం తో వాళ్లకు ఏమి మాట్లాడాలో తెలియక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపి రాష్ట్రాల్లో ఎక్కడైనా మహిళకు ఉచిత బస్ సౌకర్యాలు ఉన్నాయా అని నిలదీశారు. బిజెపి పాలకులు సన్న బియ్యం ఇస్తున్నారా?, ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నారా?. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నారా.? 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నారా? ఇవేమీ ఇవ్వడానికి బీజేపీ నాయకులకు చేతకాదు అని ఆయన నిష్ఠూరాలు పలికారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి యువత కు ఉద్యోగాలు ఇప్పిస్తున్నాము ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పెడుతున్న, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్న కూడా బీజేపీ నాయకులకు అవన్నీ కనిపించడం లేదని ఆవేదన చెందారు. మంత్రి వర్గం విడిపోతే ఇవన్నీ ఇలా అభివృద్ధి,

సంక్షేమ పథకాలు ఎలా సాధ్యమో బీజేపీ నాయకులు చెప్పగలరా అని సవాల్ విసిరారు. బిజెపి పార్టీ లో తీవ్రమైన వర్గపోరు ఉంది. అందుకే చాలా కాలంగా బిజెపి అధ్యక్షుల ఎంపిక వాయిదా పడుతుంది అని భాష్యంచెప్పారు. రోజు మీడియాలో ఉండాలంటే కాంగ్రెస్ పైన, ప్రభుత్వంపైన ఏదో ఒక అబద్ధాల ప్రచారం చేయాలన్నది బిజెపి ఎత్తుగడ అని మల్లురవి అభిప్రాయం వ్యక్తం చేశారు.. బీజేపీ నాయకులు గోబెల్స్ వారసులన్నారు. వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై, మంత్రివర్గంపై ఎన్ని అవాకులు, చెవాకులు మాట్లాడినా ప్రజలు నమ్మరని మల్లు రవి అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అక్రమాలు ఎదుర్కోండి - వైకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతోందని, వైకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించించారు. ఎన్డీఏ ఇప్పుడు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. దాంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతుందని, దొడ్డిద్రోవన గెలిచేందుకు అరాచకాలు చేస్తుందన్నారు. వాటన్నిటినీ ధీటుగా ఎదుర్కోవాలనితెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయం నుంచి ఆయన టెలీ కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో శనివారం మాట్లాడారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని, పేపర్స్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. స్థానిక పరిస్థితులపై సూచనలు, సలహాలపై రీజనల్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు.

## స్టీల్ ఎక్స్ఛేంజి ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద్ర స్వర్ణ ఆంధ్రలో మజ్జిగ పంపిణీ



లక్కవరపుకోట మే 17, ప్రభాతవార్త

మండలంలోని శ్రీరాంపురం గ్రామ పరిధిలో గల స్టీల్ ఎక్స్ఛేంజి ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మిట్ ది హీట్ వేడి వీటి నుంచి ఉపశమనం అనే కార్యక్రమం నిర్వహించి గోల్డ్ స్టార్ జంక్షన్‌లో మజ్జిగ పంపిణీ చేసారు. జంక్షన్‌లో గల ప్రజలతో పాటు అటుగా ప్రయించే బాటసారు లకు వాహన దారులుకు మజ్జిగ పంపుణీ చేసారు. ఈ కార్యక్రమం కంపెనీ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ మేనేజర్ లు సంతోష్ రెడ్డి కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల అభివృద్ధికి ఉపాధి నిధులు మంజూరు



గరుగుబిల్లి, మే 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని సాగునీటి చెరువుల అభివృద్ధి నిమిత్తం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు అయ్యాయని మండల ఇరిగేషన్ శాఖ ఏఈ అంబటి ప్రవీణ్ సాగర్ వెల్లడించారు. ఈ మేరకు ప్రస్తుతం మంజూరు అయిన సాగునీటి చెరువుల వివరాలను శుక్రవారం విలేకరులకు తెలియజేశారు. ఉద్ద వోలు గ్రామంలోని మల్లినాయుడు చెరువు అభివృద్ధి నిమిత్తం ఐదు లక్షల రూపాయలు, తామర చెరువు అభివృద్ధి నిమిత్తం ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయన్నారు.

## ఉపాధి హామీతో సాగునీటి పనులకు ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



గరుగుబిల్లి, మే 17, ప్రభాతవార్త

జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు బహుళ ప్రయోజ నాలైన పనులకు ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొంకిడి వరంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు ఫీడర్ నిర్మాణ పనులకు శనివారం జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం వేతనదారులతో ముఖా ముఖి ముచ్చటించారు. గత నెల వరకు ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు సంబంధించిన వేతనాలను మంజూరు చేసినందున వేతన దారులకు అందినది లేనిది ఆరా తీశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ అల్లు అప్పలనాయుడు, డుమా పి డి కె. రామచంద్రరావు, జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు రావాడ అప్పలనాయుడు, ఉదయభాస్కర్, ఎంపీడీఓ జి. పైడితల్లి, మండల ఇరిగేషన్ శాఖ ఏ ఈ అంబటి ప్రవీణ్ సాగర్, మండల ఇంచార్జ్ ఈఓపి ఆర్డి చింతల వెంకటకురిమి నాయుడు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో మూడు పెంకిటిల్లు దగ్ధం



గరుగుబిల్లి 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చినగుడబ గ్రామంలో శని వారం ప్రమాదవశాత్తు సంభవించిన అగ్ని ప్రమాదంలో మూడు పెంకు టిల్లు అగ్నికి ఆహుత య్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన ముడిల కళావతి, ముడిల మోహనరావు, ముడిల భాస్కరరావులకు చెందిన పెంకిటిల్లు దగ్ధమయ్యాయి.మంటలు వ్యాపించడంతో ఇంటిలో ఉన్న సామాగ్రిని ఏమి తీయలేక పోయా మని అగ్ని ప్రమాద బాధితులు ముడిల మోహనరావు, ముడిల భాస్కరరావులు తెలిపారు. పార్వతీపురం అగ్ని మాపక శాఖ అధికారు లకు అగ్ని ప్రమాద వార్త తెలియ జేసిన వెంటనే హుటా హుటిన వచ్చి మంటలను అదుపు చేశారు. అదే విధంగా చినగుడబ గ్రామంలో సంభ వించిన అగ్ని ప్రమాద వివరాలను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీను వాసరావు, వి ఆర్ ఓ బుచ్చిబాబు, తెలుసు కోవడంతో పాటు ఆస్తి నష్టం వివరాలను అంచనా వేశారు.

## గ్రీష్మ తాపంపై అప్రమత్తంగా ఉండాలి



గరివిడి మే,17 ప్రభాతవార్త

వేసవి గ్రీష్మ తాపంపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గరివిడి ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం అన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వేసవిలో వడ దెబ్బ తగలు కుండా జాగ్రత్తలు పాటించాలి సూచించారు. అలాగే పక్షులకు నీరు అందివ్వాలని పేర్కొన్నారు. ఉష్ణ తీవ్రత తగ్గించేందుకు మొక్కలు నాటాలన్నారు. వేసవి శిక్షణ లో భాగంగా విద్యార్థులకు బీట్ ద హీట్ కార్యక్రమం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పోలుబోతు రామారావు, విశ్రాంతి ఉపాధ్యాయులు కల్యాణం పాపారావు, శాఖా గ్రంథాలయ అధికారి ఎం.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక తత్వాన్ని అలవరచుకోవాలి : చీపురుపల్లి శాసనసభ్యులు కళా వెంకటరావు



గరివిడి మే,17 ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక తత్వాన్ని అలవరచు కోవాలని, తద్వారా ఉత్తమ సమాజం,విలువ తోకూడిన కుటుంబ వ్యవస్థ ఆవిష్కృతమవుతుందని అన్నారు. గరివిడి పట్టణం రామేశ్వరి కాలనీ లోగల సత్య సాయిబాబా ఆలయంలో ముందస్తుగా సాయిబాబా శత జయంతి ఉత్సవాలు నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కళా మాట్లాడుతూ సుందర కాండ విశిష్టతను వివరించారు. భజన మండలి కన్వీనర్ రాము మాస్టారు, సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు వాండ్రంగి సత్యారావు,రాము, నాయుడు గరివిడి మండల సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ ఎంపిపి పైల బలరాం,మాజీ వైస్ ఎంపిపి బలగం వెంకట రావు,మండల టీడీపీ అధ్యక్షుడు సారేపాక సురేష్,తూట శ్రీను,వెంపడావు రమణ మూర్తి,రెడ్డి గోవింద్ ,ఎం ఈ.ఓ. పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్థాన్‌కు ముచ్చెమటలు :ఎమ్మెల్యే



శృంగవరపుకోట, మే,17 ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్ దేశానికి ముచ్చెమట లు పట్టాయని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు ఎస్.కోట దేవీబొమ్మ జంక్షన్ నుంచి ఎన్డీయే కూటమి పార్టీల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ,ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు,రాష్ట్ర టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, మండల టీడీపీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు,పలువురు సర్పంచ్, ఎంపీటీసీలు కూటమి నాయకులు,కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గజపతినగరంలో తిరంగా ర్యాలీ

గజపతినగరం, మే 17, ప్రభాతవార్త

పెహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన నేపథ్యంలో ఆదివారం గజపతినగరంలో భారీ తిరంగా ర్యాలీ చేపట్టనున్నట్లు మాజీ జెడ్పీటీసీ సభ్యులు మక్కువ శ్రీధర్ శనివారం తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు గజపతినగరం చంపావతి బ్రిడ్జి నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు వీర సైనికులకు సంఘీ భావం తెలుపుతూ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఆపరేషన్ సింధూరతో ఉగ్రవాదులకు తగిన శాస్తి : ఎమ్మెల్యే కళా వెంకట్రావు




చీపురుపల్లి, మే 17, ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూరతో ఉగ్ర సంస్థలకు తగిన శాస్తి జరిగిందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శనివారం మధ్యాహ్నం జాతీయ జెండాతో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి చీపురుపల్లి మెయిన్ రోడ్డు మీదుగా గాంధీ బొమ్మ సెంటర్ వరకు భారీగా ర్యాలీని నిర్వహించారు సింధూరతో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళ లర్పిస్తూ భారత జెన్యత్వాన్ని చాటి చెప్పే విధంగా నినాదాలు చేశారు. మాజీ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గదే బాబురావు, తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామునాయుడు ధర్మాన రామచంద్రుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, మహిళా ప్రతినిధులు అర్తి సాహా సబ్బి సోనియా, కోట్ల మోహిలాల్ నాయుడు పైల బలరాం తాడి సన్యాసినాయుడు. వెన్నె సన్యాసినాయుడు సరే పాక సురేష్ మహంతి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బంగారయ్య మాస్టారి ఉదారత

### ఉపాధి వేతన దారులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

నెల్లిమర్ల, మే 17, ప్రభాతవార్త



అతను ఒక సాధారణ ఉపాధ్యాయుడు. కాని అతను సేవలు అమోఘం. అసలే మే నెల ఎండలు మెండుగా కాస్తున్న వేళ పాఠశాలలకు వేసవి సెలవులు. ఈ సెలవుల్లో ఎండవేడికి బయటకు రాలేక ఇంటిపట్టునే సేద తీరుతున్న ఉపాధ్యాయులు కొందరైతే, తీర్థయాత్రలు చేస్తున్నవారు మరికొందరు. కానీ మండలంలోని తెంటి సెలవులు ఇచ్చిందే తడవుగా సమాజానికి తన వంతు తగినంత సేవ చేద్దామని దృఢ సంకల్పంతో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలు ,ప్రజాప్రతినిధులు ,అధికారుల నుండి మన్ననలు పొందుతున్నారు బంగారయ్య మాస్టారు. అతనే నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు. ఇతను ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఉపాధ్యాయ వృత్తిని నిబద్దతతో చేస్తూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిడం గణితంలో శతశాతం ఫలితాలను సాధిస్తూ విద్యార్థులకు మెరుగైన ముందుకు తీసుకు వెళ్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిలోపాటు ఇటు సామాజిక స్పృహ తో సేవా కార్యక్రమాలు చేయడం కూడా అలవాటుగా చేసుకున్నారు. మానవసేనే -మాధవసేవ అని, అందరూ బాగుండాలి -అందులో నేనుండాలి అంటూ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే శనివారం తంగుడుబిల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న 360 మంది కి విశాఖ డైరీ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి గ్రామస్తుల మన్ననలు అందుకున్నారు.

## ప్రయివేటు పాఠశాల్లో పిల్లలకు 25శాతం సీట్లు కేటాయించాలి: ఎంఈఓ..



శృంగవరపుకోట, మే,17 ప్రభాతవార్త

ఏపీ ప్రభుత్వం విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ-ఏక్ట్ -2009)ప్రకారం ప్రయివేటు, అన్ ఎయిడెడ్ పాఠశాల్లో పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశాలు కోసం 25శాతం సీట్లను కేటాయించాలని ఎంఈఓ బి.నరసింగ రావు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలు ఒకటవ తరగతిలో ప్రవేశాలకు అర్హులన్నారు.ఇక లాటరీ ద్వారా పిల్లలకు సీట్లను కేటాయిస్తామని ఆయన తెలిపారు.ఈమేరకు ప్రయివేటు, అన్ ఎయిడెడ్ స్కూల్ యాజమాన్యం గ్రహించాలని ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని ఎంఈఓ నరసింగరావు తెలిపారు.

## నేడు మినీ మహానాడు

గజపతినగరం,మే 17, ప్రభాతవార్త

స్థానిక పార్టీ కార్యాలయంలో 18వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు గజపతినగరం నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏఎంసి చైర్మన్ పి.వి.వి గోపాలరాజు శనివారం తెలిపారు.మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆయన ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గస్థాయి, మండలస్థాయి, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు

## అక్రమ మద్యం రవాణాపై ఐదు చెక్ పోస్టులు : ఎక్సైజ్ సీఐ



సాలూరు, మే 17, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో శ్రీ శ్యామలాంబ పండగ ఉత్సవాలు మూడు రోజులు జరుగుతున్న నేపథ్యంలో అక్రమ మద్యం రవాణా జరగకుండా టౌన్ లిమిట్స్ లో ఐదు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని ఎక్సైజ్ సీఐ దాస్ తెలిపారు. శనివారం ఆయన తెలియజేసిన వివరాలు ప్రకారం ఎటువంటి అక్రమ మద్యం రవణా జరగ కుండా కొట్టక్కి నుండి వచ్చే బైపాస్ రోడ్, జీగీరాం,దండిగాం జంక్షన్ అలాగే ఎండిఓ ఆఫీస్, బంగారమ్మ కాలనీ దగ్గర ఐదు చెక్ పోస్టులు ఉంటాయన్నారు. ఇందులో రెండు జిల్లాల నుండి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ 40 మంది స్టాఫ్ అమ్మవారి పండుగలో విధులు నిర్వహిస్తారని సీఐ దాస్ తెలిపారు.

## పచ్చని చెట్లు- ప్రగతికే మెట్లు : చింతల రామకృష్ణ



రామభద్రపురం, మే 17, ప్రభాతవార్త

రామభద్రపురం మండలం లో ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా కార్యక్రమం లో పాల్గొని చెట్లు నాటలని పచ్చదనం పెంచాలి అని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి సోపానం అని ఎంపిడివో రత్న అన్నారు. ఎంపీడీవో అధ్యక్షతన స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం రామభద్రపురం మం డలం రామభద్ర పురం గ్రామపంచాయతీలో ఎంపిపి స్కూల్లో జరిగినది రామభద్రపురం మండలం ప్రజా ప్రతినిధులు చింతల రామకృష్ణ, సర్పంచ్ రవ్వ ఈశ్వర్ రావు పాల్గొన్నారు తహసీల్దార్ ఎ సులోచన రాణి, ఈవోపీ ఆర్‌డి, ఏవో, ఈవో శ్రీనివాస్ రావు మేజర్ పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్.కోట మేజర్ పంచాయితీలో మొక్కలు నాటిన సర్పంచ్

లక్కవరపుకోట, మే 17, ప్రభాతవార్త



లకవరపుకోట మేజర్ పంచాయతీ లో ప్రతి మూడవ శనివారంలో భాగంగా అన్ని ప్రభుత్వ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహించే స్వర్ణంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం ఎల్ కోట గ్రామ పంచాయతీ కార్యదర్శి జానకి స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించగా సర్పంచ్ కేర్రు పార్వతి వార్డ్ మెంబర్స్ పాల్గొని పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఐ సి డి ఎస్ సూపర్ వై సర్ భాగ్య లక్ష్మి వార్డ్ మెంబర్ కొత్యాడ శ్రీను సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సత్యవేణి ఫిషరీస్ అసిస్టెంట్ విజయ అంగన్వాడీసిబ్బంది ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు జమ్మదేవీపేట మహాత్మా జ్యోతి బాపూలె పాఠశాలలో కూడా స్వచంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ప్రిన్సిపాల్ యూ విజయ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## మెదడకు పదును.. పుస్తక పఠనం : లైబ్రేరియన్ వాణి

రామభద్రపురం, మే 17, ప్రభాతవార్త



రామభద్రపురంలో వేసవి విజ్ఞాన తరగతుల కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థినీ విద్యా ర్థులు పుస్తక పఠనం చేయడం జరిగింది. తదుపరి లైబ్రేరి యన్ విద్యార్థులకు మానవ శరీరంలోని వివిధ భాగాలు, వాటి పని తీరు గురించి, సైన్స్‌లో గమ్మత్తులు గురించి వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థుల మెదడుకు పదును పెట్టే కారమ్స్, లూడో, వైకుంఠ పాళీ వంటి ఆటలను ఆడించడం జరిగింది.

## ఎమ్మెల్యే కళాను కలిసిన ఏజిపి సూర్యనారాయణ

చీపురుపల్లి, మే 17, ప్రభాతవార్త



చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేయటం గాను నూతనంగా ప్రభుత్వం నియమించబడిన మండల సూర్య నారాయణ దంపతులు చీపురుపల్లి శాసన సభ్యుడు మాజీ మంత్రి పోలీస్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంక ట్రావును తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉంచిన గురుతర బాధ్యతను నిష్పక్షపాతంగా అకుంఠిత శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తూ ప్రభుత్వానికి పేరు తీసుకువస్తానని మండల సూర్యనారాయణ తెలిపారు. సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా నియామకం అయినా మండల సూర్యనారాయణను ప్రభుత్వ నిబంధనలకు లాబడి పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు సూచించారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం : విప్ జగదేశ్వరి



కురుపాం, మే 17, ప్రభాతవార్త

ఉగ్రవాదం పై ఉక్కు పాదం మోపి ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన దేశ సైనికులకు మద్దతుగా నిలవవలసిన బాధ్యత అందరిపై ఉందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కురుపాంలో సంఘీభావ తిరంగా ర్యాలీ ని మండుటెండలో సాయి బాబా మందిరం నుండి రావాడ రామభద్రపురం కూడలి వరకు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగ్రవాదులను తుద ముట్టించిన భారతదేశ సైనికుల పోరాటం ఎనలేని దని ఆమె అన్నారు. కురుపాం ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి, మహిళ సాదిరిక అధ్యక్షులు వెంపటాపు భారతి రాష్ట్ర యువజన నాయకులు కోలా రంజిత్ కుమార్, రాష్ట్ర డైరెక్టర్‌లు శేఖర్ పాత్రుడు, డొంకడ రామకృష్ణ, పద్మావతి, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, పార్లమెంట్, నియోజవర్గ స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, యువత, పాల్గొన్నారు.

## గజపతినగరంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర



గజపతినగరం, మే 17, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి 3వ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం గజపతినగరం మండల పరిషత్ కార్యాలయంలో ఉత్సాహంగా చేపట్టారు. మం డల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్ర మాన్ని ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, నియోజవర్గ ప్రత్యేక అధికారిని ప్రమీల గాంధీ, మండల ప్రత్యేక అధికారి రమేష్ చేతుల మీదుగా చేపట్టారు. అలాగే చలివేంద్రం ఏర్పాటు చేశారు. గ్రీన్ అంబాసిడర్లను సన్మానించారు. గజపతినగరం నందు ఉదయం గం.10.30నిలకు మొక్కలు నాటడం, చలివేంద్రం ఏర్పాటు చేయుట జరిగింది. ఎంపీడీవో బి.కళ్యాణి, తహశీల్దార్ బి.రత్నకుమార్, ఈఓపిఆర్డి సి.హెచ్.సుగుణాకర్ రావు, వ్యవసాయ అధికారిని సి.హెచ్. ధనలక్ష్మి, ఏపీవో కృష్ణవేణి, పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రతో స్వర్ణాంధ్ర సాధ్యం



దత్తిరాజేరు, మే 17, ప్రభాతవార్త

ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం దత్తిలో ఘనంగా చేపట్టారు మండల ప్రత్యేక అధికారి సుల్తాన్ రిక్షానా బేగం మండల అభివృద్ధి అధికారి వై.వి రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదగా చలివేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం ర్యాలీ చేసి ప్రతిజ్ఞ చేశారు తదుపరి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఆరోగ్య శిబిరం వద్ద హరితరాయబార్లకు సన్మానం చేసి 25 కేజీల బియ్యం కూరగాయలు పంపిణీ చేశారు. సిడిపిఓ నాగమణి పంచాయతీ అధికారి వాణిశ్రీ రీ సర్వే డిటి రత్నకుమారి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రతే ప్రభుత్వ లక్ష్యం: ప్రత్యేక అధికారి

మక్కువ మే 17 ప్రభాతవార్త:



ప్రతి పంచాయితీలో పరిశుభ్ర వాతావరణం ఏర్పడా లనే లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి బి శ్యామల అన్నారు. మండలంలోని వెంకట బైరిపురం, కాశీపట్నం పంచాయతీలలో మూడవ శని వారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని బీట్ టీం తో కలిసి నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ వెంకటరత్నం ఆధ్వర్యంలో గ్రామములో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. వెంకటభరపురం గ్రామానికి చెందిన గ్రీన్ అంబాసిడర్ ఏనుగుల గణపతిని సన్మా నించారు. గోపాల మిత్రా భవనం వద్ద పశువులు తొట్టి మరియు బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని డి.డి. స్వరూపా రాణి, ఏపీవో ఈశ్వరమ్మ సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years

## వేసవి వేడి నుండి రక్షణ పొందే మార్గాలు



పార్వతీపురం రూరల్,మే17, ప్రభాతవార్త

వేసవి వేడి నుండి ఉపశమనం పొందే మార్గాలను పాటించడంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా బీట్ ది హీట్ ఈనెల శీర్షిక ననుసరించి వెంకంపేట గ్రామంలో తామర చెరువు వద్ద ఉపాదిహామీ వేతనదారులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను, నీడ కోసం వేసిన టెంట్ లు పరిశీలించారు. వేతనదారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డిపిఎంఓ డాక్టర్ పిఎల్. రఘుకుమార్, వైద్యాధికారి డాక్టర్ ఎంఎన్.కె తిరుమలప్రసాద్, ఎన్ఆర్జిఈఎస్ ఉద్యోగ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేసిన న్యాయమూర్తి కనకలక్ష్మి

శృంగవరపుకోట, మే17, ప్రభాతవార్త



జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ బి.కనకలక్ష్మి శనివారం పట్టణంలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహం,ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతిగృహం, ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహం, బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను సంబంధిత వసతి గృహ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## కురుపాం నియోజకవర్గంలో సమర్థతకే పెద్దపీట..



కురుపాం, మే17, ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల దృష్ట్యా మండల కన్వీనర్ ఎన్నిక ప్రక్రియ లో సమర్థతకే పెద్ద పీట వేస్తాంని కురుపాం నియోజకవర్గ పరిశీలకులు ఆరేటి మహేష్ బాబు అన్నారు. రాష్ట్ర నాయకులు ఆదేశాలు మేరకు మండల పార్టీ కన్వీనర్లుగా వ్యవహరించిన వారిని ప్రస్తుతా నికి అడహాక్ కన్వీనర్లుగా నియమించి వారి ద్వారా తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియకు సంబం ధించిన విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ సమావేశానికి హాజరైన గ్రామస్థాయి మండల స్థాయి బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు, ఎంపీటీసీలునాయకుల సమక్షంలో మండల పార్టీ కన్వీనర్ల ప్రతిపాదనలను ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ క్రమశిక్షణ నియమావళికి అనుగుణంగా స్వీకరించడం జరిగింద న్నారు. పార్టీ ఆదేశానుసారం ఐవీఆర్ఎస్ ద్వారా స్క్రూటిని నిర్వహించి మండల కన్వీనర్లను ఎంపిక చేయడం జరుగుతుంది.

## బైరిపురంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర .. పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన

మెరకముడిదాం, మే17, ప్రభాతవార్త



మండలంలో బైరిపురం గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. గ్రామంలో సచివాలయ ఆవరణ లో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని మాజీ సర్పంచ్ కెంగువ ధనంజయ అన్నారు. ఈ కార్యక్రమంలో బైరిపురం ఎంపీటీసీ పప్పల కృష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాచిపెంటలో ర్యాలీ



పాచిపెంట, మే17, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంటలో మండల పరిషత్ అధికారి ప్రసాద్, స్పెషలాఫీసర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 3వ శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీ ప్రారం భించి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ వేసవి తాపం నుండి ఉపశ మనం పొందే మార్గాలను పాటించడంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపీడీవో ఏవో జనార్ధన్ పాత్రో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని అనంతలక్ష్మి మండల వ్యవసాయ అధికారి తిరుపతిరావు ఈఓపిఆర్‌డి మల్లేశ్వరరావు మండల టిడిపి సీనియర్ నాయకులు పూసర్ల నర్సింగరావు, పాచిపెంట ఎంపీటీసీ సభ్యులు పళ్ళాడ ఉమామహేశ్వరరావు ఐ సి డి ఎస్ అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.

## జిల్లాలో ఒక్కరోజే లక్ష మొక్కలు నాటడం జరుగుతుంది..

గుర్ల, మే17, ప్రభాతవార్త



జిల్లాలో 25 మండలలో లక్ష మొక్కలను శనివారం ఒక్కరోజే నాటడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బిఆర్ అంబెద్కర్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గుర్ల ప్రాథమిక పాఠశాలలో మొక్కలను నాటారు. ముందుగా మండల కేంద్రంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. జడ్పిటిసి సీర అప్పల నాయుడు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జడ్పిసిఈఓ.సత్యనారాయణ, డిపిఓ వెంకటేశ్వరవు, ఎంపిడిఓ శేషు బాబు, తహసీల్దార్ పై.ఆదిలక్ష్మి, మండలస్థాయి అధికారులు, సర్పంచ్, ఎంపీటీసీ ప్రతినిధులు ప్రసాద్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



చీపురుపలి, మే17, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ ఆంధ్ర కార్యక్రమం లో వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శ్రీనివాస్, ఉప సర్పంచ్ బెల్లాన శ్రీదేవి, నియోజకవర్గం వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీ కృష్ణ మండల అధికారులు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీపురుపల్లి జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శ్రీనివాస్, ఉప సర్పంచ్ బెల్లాన శ్రీదేవి, నియోజకవర్గం వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ స్పెషల్ అధికారి రాజేశ్వరి, ఎంపీడీఓ యల్. త్రినాధ్ రావు, తహసీల్దార్ పి. రాజారావు, ఈఓపిఆర్డి ఐ. సురేష్, పంచాయతీ కార్యదర్శి ఝాన్సీరాణి, వైస్సార్సీపీ నాయకులు బాణాన శ్రీను, ఇప్పిలి తిరుమల, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, పొడుమిటీవలస గణేష్, నాగచైతన్య, దన్నాన సత్యం, కుర్మాకిరణ్, కంచుపల్లి రమేష్, డి.జే. వార్డు మెంబెర్స్, నాయకులు, ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సమన్వయంతో అభివృద్ధిని సాధించాలి : ఎంపిపీ అంబళ్ల సుధారాణి

నెల్లిమర్ల, మే17, ప్రభాతవార్త



అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధిని సాదించాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ సుధారాణి అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమన్న విషయం తెలుసుకోవాలని అన్నారు. ఇంచార్జ్ ఎంపీడీవో సుదర్శనం హెచ్ డి టి రవిశంకర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ శ్యామలాంబ ఉత్సవ ఏర్పాట్ల పై రివ్యూ : సబ్ కలెక్టర్



సాలూరు, మే17 ప్రభాతవార్త

సాలూరు ప్రజల ఆరాధ్య దేవత శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా శనివారం జిల్లా సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ్ పట్టణానికి వచ్చారు. అందులో భాగంగా శ్రీ శ్యామలంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మార్వో ఎన్వీ రమణ, కమీషనర్ కృష్ణారావు, టౌన్ సి.ఐ.అప్పలనాయుడు, రూరల్ సీఐ రామకృష్ణ,ఏఈ నాగేశ్వరరావు, నిమ్మాది చిట్టి,అక్కాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



వేపాడ,మే17 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. అరిగిపాలెం గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు పెంచడం వలన ఎండ నుండి ఉపశమనం కలిగిస్తుందని, ఇంటిపైకప్పు భాగంలో సోలార్ రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్లు వేయించి రూములు చల్లగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు.



## బండిపాలేంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

రణస్థలం, మే 17ప్రభాతవార్త

మండలంలోని రణస్థలం పంచాయతీ పరిధిలో గల బండిపాలేం గ్రామంలో రణస్థలం ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి రమేష్ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ చలివేంద్రా న్ని ఏర్పాటు చేశారు. మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభిస్తూ వేసవి దాహార్తిని తీర్చేందుకు ఎంతో ఉపయోగపడుతోందని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలన్నారు. వార్డు మెంబర్ చందక రమణ, చందక సురేష్, వాలి సురేష్, వాలి రమణ, లుకలాపు గోవింద, వాకాడ అప్పారావు, మండల గురువులు, వాకాడ భవాని, మీసాల గొల్ల, రమణ, అప్పారావు, లుకలాపు దుర్గారావు, సన్యాని శంకరరావు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి -ఎంపీడీఓ జయంత్ ప్రసాద్

సంతబొమ్మాళి, మే 17 ప్రభాతవార్త:



మన చుట్టూ ఉన్న పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయంత్ ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు మండల కేంద్రం సంతబొమ్మాలిలో సర్పంచ్ కళింగ పట్నం లక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం ఆయన నిర్వహించారు. ముందుగా ఉపాధి వేతనదారులతో స్థానిక సచివాలయం నుంచి బస్టాండ్ వరకు రహదారి కిరువైపులా పారిశుద్యం చేయించారు. రెయ్యిపేటలో ఉపాధి వేతనదారు లకు, గ్రామస్తులకు ఈ వేసవి ఉష్ణోగ్రతలు పట్ల జాగ్రత్తలు పాటించి వడదెబ్బకు గురికాకుండా చూడాలని ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి పద్మజ, పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాస్, పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో కొనసాగుతున్న విజ్ఞాన శిబిరం

సంతబొమ్మాళి, మే 17 ప్రభాతవార్త:



మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతుంది. ఈ శిబిరంలో భాగంగా శనివారం గ్రంథాల యంలో విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయ అధికారి కే.రామకృష్ణ ఆధ్వర్యంలో న్యూస్ పేపర్ రీడింగ్ వల్ల ఉపయోగాలు వివరించారు. అలాగే కెమిస్ట్రీ ఫార్ములాస్‌ను కే.సాత్విక్ అనే రీడర్ విద్యార్థు లకు బోధించారు. 18 మంది విద్యార్థిని విద్యార్థులు, సహాయకులు బాబురావు పాల్గొన్నారు.

## మూలపేటలో ప్రత్యేక పారిశుద్ధ్యం

సంతబొమ్మాళి, మే 17 ప్రభాతవార్త:



మండలంలోని తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న మూలపేట గ్రామంలో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాలువలు, వీధులను శుభ్రం చేయించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగించారు. వీధులను శుభ్రపరిచి మురికి కాలువల్లో చెత్తను తొలగించారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లారు. చెత్తను వీధులలో పార వేయవద్దని గ్రామస్తులకు కార్యదర్శి సూచించారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ; ఐటిడిఎ పీవో సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి

సీతంపేట, మే 17 ప్రభాతవార్త:



మన చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సీతంపేట ఐటిడిఏలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను పీవోతో పాటు అధికారులు పరి శుభ్రం చేశారు. ఏపీవో జి.చినబాబు, ఏవో వి.సునీల్, పీహెచ్‌వో వెంకట గణేష్, గిరిజన ఇంజనీరింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం, ఉపాధిహామీ ఏపీడీ శ్రీహరిరావు, అకౌంట్స్ ఆఫీసర్ విజయరాణి, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ కె.దేశ్, ఏఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రలో అందరి భాగస్వామ్యం అవసరం

### -పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ 'కూన'

ఆముదాలవలస, మే 17, ప్రభాతవార్త



స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగ స్వామ్యం కావాలని ఆమదాల వలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవి కుమార్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యా లయంలో శనివారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై పట్టణ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమదాలవలస పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు ప్రయత్నాన్ని చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులను విడుదల చేసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకారాన్ని అందజేస్తు న్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో చెత్తకు పన్ను వేసే జీవోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్తపై పన్నును తొలగిస్తూ జీవోను విడుదల చేసినట్లు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రతి ఒక్కరూ భావించి పరిసరాల పరిశుభ్రతకు నాంది పలకాలన్నారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం వలన పారిశుద్ధ్యం మెరుగుపరచడం వలన పరిసరాల పరిశుభ్రత జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, ఆర్ఐ గోవిందరావు, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత , తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, సిమ్మ మాధవి, నాగళ్ళ మురళీధర్, కూన ఆంజనేయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం

నరసన్నపేట, మే 17 ప్రభాతవార్త:



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామివారి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా లోక కళ్యాణార్థమై ప్రపంచవ్యాప్తంగా జరుగు ప్రేమ ప్రవాహిని రథోత్సవంలో భాగంగా శనివారం నరసన్నపేటకు సత్యసాయి ప్రేమ రథం రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా మహిళలు పూర్ణ కలశాలతో, సన్నాయి మేళంతో స్వామివారికి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు ఎస్.రామచంద్రరావు, జిల్లా ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ అనాధ గుప్త, జిల్లా సేవాదళ్ కన్వీనర్ పప్పల నాగేశ్వరరావు, నరసన్నపేట జోనల్ కన్వీనర్ వివిఎస్ఎన్ మూర్తి, అల్లాడ రమణ, సమితి కన్వీనర్లు ఎమ్.ఎల్.నాయుడు, నాగేశ్వరరావు, ఆర్.అప్పలస్వామి, ఎం.అమ్మాయమ్మ, పి.అన్నపూర్ణ, ఆర్.నిర్మల, తదితర సత్యసాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం

### -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, మే 17 ప్రభాతవార్త:



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. తాగు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. ప్రజల నుంచి వచ్చిన వినతులు మంత్రి పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాలుగు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధా లేక సామంత రాజా ?

### కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన చిన్న శ్రీను

విజయనగరం, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి



పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర ఆ నియోజకవర్గానికి ప్రజా ప్రతినిధా లేక సామంత రాజా అని విజయనగరం వైసీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు ( చిన్న శ్రీను ) ప్రశ్నించారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల- పార్వతీపురం తహసీల్దార్ జయలక్ష్మి వివాదం పై చిన్న శ్రీను తీవ్రంగా స్పందించారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఒక మహిళా అధికారికి రాత్రి పద పృుడు వాట్సాప్ కాల్ చెయ్యాల్సిన అవసరం ఏంటని నిలదీశారు. పదే పదే ఫోన్ చేసినా ఆవిడ రెస్పాండ్ అవకపోతే పై అధికారులకు ఫిర్యాదు చెయ్యాలన్నా రు. రైతుల దగ్గర ఆవిడ లంచం తీసుకుందని చెబుతున్న బోనెల ఈ విషయం రైతులు తనకు చెప్పలేదని అనడం హాస్యా స్పద మని చిన్న శ్రీను ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే తీరు " గుమ్మడికాయ " చందంగా ఉందని ఆక్షేపించారు. అధికారులని భయపెట్టడం ద్వారా ప్రజలకు ఏం సంకేతం ఇస్తున్నారని , ఇంత జరుగుతుంటే మంత్రి సంధ్యా రాణి, ఇంచార్జ్ మంత్రి అచ్చెన్న, విప్ జగదీశ్వరి ఎందుకు స్పందించడం లేదని చిన్న శ్రీను ప్రశ్నించారు. ఈ వివాదం పై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## చిన్నకొజ్జిరియాలో గ్రామస్థాయి కెపిపి అవగాహన సదస్సు



కంచిలి, మే 17 ప్రభాతవార్త

కంచిలి మండలంలో గల శ్రీకాంచమ్మ వివోలో ఖరీఫ్ ప్రణాళిక మరియు నవధాన్యాలు సాగుపై మరియు పలుపంటల విధానం కోసం ఏఓ ధనుంజయ రైతుల సమక్షంలో మండల యాంకర్ శివానందం వివరించటం జరిగింది. అదే విధంగా మార్కెటింగ్ సర్టిఫికేషన్ కోసం నాటు ఆవుల కొనుగోలు కోసం మాట్లాడడం జరిగింది. గ్రామంలోని ఆదర్శ రైతులు గొనప పద్మనాభం, పూడి సుధాకర్, మదన్ మోహన్‌లకు సన్మానం చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం కోసం ఏఓ, సీసీలు మాట్లాడడం జరిగింది. రైతులతో ఖరీఫ్ ప్రణాళిక కోసం మరియు నవధాన్యాలు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించటం జరిగింది. రమణమూర్తి, సీసీ, తెంబురు, ప్రమీల, వైస్ సర్పంచ్, చెత్త మధన్ మోహన్, వీఓఏ, చెత్త మోహనరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మీనా, పుష్ప రోహిణి, భవానీ, విజయలక్ష్మి, రేవతి, శ్రీదేవి, రైతులు, లీడ్ ఫార్మర్స్ హాజరయ్యారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వపు విద్యార్థులు ఆర్థిక సహాయం

కోటబొమ్మాళి, మే 17 ప్రభాతవార్త:



స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 1989-90 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మిత్ర బృందం తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి నిమిత్తం రూ.44,612ల చెక్కును శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.తిరుమల చైతన్య చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావుకు అందజేశారు. 2023 సంవత్సరంలో పాఠశాల ఆవరణలో మట్టి నింపుటకు రూ.10వేలు అందజేశామని, ఇప్పుడు 44,612 రూపాయలను చెక్కు రూపంలో అందజేయడం జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని పాఠశాలలో సైన్స్ ల్యాబ్ అభివృద్ధికి, ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటుకు వినియోగించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ మాస్టర్, రెయ్యి అర్జున్, ఎంజేఎం పట్నాయక్, ఆనంద్, రమేష్, రామన్న, స్థానిక గ్రామపెద్దలు బోయిన గోవిందరాజులు, మేమున్నాం సంస్థ ప్రతినిధులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శత్రువుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించాం

### -రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, మే 17 ప్రభాతవార్త:



ఆపరేషన్ సిందూర్‌తో శత్రువుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించామని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన శనివారం స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఆలయం నుంచి రైతు బజారు వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, వందలాది మంది ప్రజలతో కలిసి తిరంగ యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదో ప్రజా ఉద్యమం, మన ఆడబిడ్డల కుంకుమ చెరిపేసిన వాళ్ళపై ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకున్నామని, తీవ్రవాదులందరికీ ఇదో హెచ్చరికని, దేశంలోకి ఏ తీవ్రవాది అడుగుపెట్టినా వారికి అదే చివరి రోజు అని, ఉగ్రమూకలు ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వారికి అంతం చేయాలన్నదే మోదీ సంకల్పమని ఆయన సంకల్పానికి మనమంతా సంపూర్ణ మద్దతు ఇద్దామన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణాలు కోల్పోయిన మురళీనాయక్‌కు జోహార్లు అని, తన త్యాగంతో చిరంజీవిగా మిగిలిపోయిన అమరజీవి మురళీనాయక్ అని, అతడి స్ఫూర్తిని మనం ఎప్పటికీ గుర్తుపెట్టుకుందామన్నారు. మనల్ని, దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలు అర్పిస్తున్న జవాన్లు అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నామన్నారు. వాళ్ళ పోరాటం వల్లే మనం క్షేమంగా ఉంటున్నామని, మన దేశ గౌరవం, బలం, బలగం మన సాయుధ దళాలేనని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు బోయిన గోవిందరాజులు, రమేష్, విజయలక్ష్మి, కామేశ్వరరావు, నంబాళ శ్రీనివాస్, ఎల్ఎల్‌నాయుడు, బగాది శేషు, జనసేన నాయకులు కణితి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి ఆదరణతోనే ఎమ్మెల్సీ : నర్తు

కంచిలి, మే 18 ప్రభాతవార్త:



ఇచ్ఛాపురం నియోజకవర్గం ప్రజలు అందరి ఆదరణతోనే వైఎస్ఆర్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఆదుకున్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శనివారం తన జన్మదినం సందర్భంగా స్థానిక రాధాకృష్ణ మందిరంలో కంచిలి మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నర్తు రామారావు దంపతులకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీ అభివృద్ధి కోసం నర్తు రామారావు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. నియోజవర్గంలో ఏ కార్యకర్తకు ఏ ఇబ్బంది ఎదురైనా వెంటనే స్పందించే వ్యక్తి నర్తు రామారావు అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, సోంపేట జడ్పిటిసి ప్రతినిధి తడక జోగారావు, కంచిలి మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రానైట్ క్వారీలో పేలుడు వల్ల ముగ్గురు కార్మికులు మృతి

మెళియాపుట్టి, మే 7 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం దీనబంధుపురం వీఆర్టీ గ్రానైట్ క్వారీలో శనివారం పేలుడు సంభవించడంతో ముగ్గురు కార్మికులు మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంలో చనిపోయిన కార్మికులు తెర్లంగి రామారావు, బడబంద అప్పన్న, తమిళనాడుకు చెందిన వంగ వేణు ఆర్మగంగా గుర్తించారు. క్వారీలో భారీ పేలుడు సంభవించిందని, ఆపై పిడుగుపడినట్లు వీఆర్టీ గ్రానైట్ క్వారీ యాజమాన్యం తెలిపింది. అయితే ఈ ప్రమాదంపై కార్మికుల కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో కార్మికుల మృతదేహాలు ఛిద్రమయ్యాయి. ఇది సాధారణ ప్రమాదం కాదని పేలుడు కారణంగానే కార్మికులు మృతి చెందారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఘటన జరిగిన స్థలానికి పోలీసులు వెళ్లి విచారణ ప్రారంభించారు. కార్మికుల మృతిపై అనుమానాలు వ్యక్తం అవుతుండటంతో పోలీసులు ఈ కేసు దర్యాప్తులో వేగం పెంచారు. ఈ ప్రమాదానికి కారణమైన వారిని శిక్షించాలని కార్మికుల కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తు పూర్తి అయిన తర్వాత కార్మికుల మృతిపై అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కలెక్టర్, ఎస్పీ సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు తగిన న్యాయం చేస్తామని తెలియజేయడంతో పోస్టుమార్టానికి బాధ్యత కుటుంబాల వ్యక్తులు ఒప్పుకున్నారు. దీంతో కేసు నమోదు చేసి మృతదేహాలను టెక్కలి జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## జమేదారుపుట్టుగలో క్రికెట్ టోర్నమెంట్

కవిటి, మే 17 ప్రభాతవార్త:



రాపాకపుట్టుగ శ్రీశ్రీశ్రీశ్యామానమ్మ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జమేదారుపుట్టుగ గ్రామం వద్ద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో బారువ, ద్వితీయ స్థానంలో బి.గొనపపుట్టుగ నిలిచాయి. ఎమ్మెల్సీ ఇరుజట్లకు విన్నర్‌కు 25,000, షీల్డ్, రన్నర్‌కు 15,000 ప్లస్ షీల్డ్ బహుమతులను అందజేశారు. అనంతరం శ్రీశ్యామలమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఆడిట్లను వాయిదా వేయాలి



జలుమూరు, మే 17 ప్రభాతవార్త

మండల పరిషత్ జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఆడిట్ల పేరుతో మండు వేసవిలో ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేయడం సరైన పద్ధతి కాదని ఆడిట్లను వాయిదా వేయాలని శ్రీకాకుళం జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లండ బాబురావు, బమ్మిడి శ్రీరామమూర్తిలు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు రకరకాల పనులతో సుదూర ప్రాంతాల్లో ఉంటారు. రికార్డులన్నీ పాఠశాలలో ఉంటాయి. వీటిని సేకరించి ఇప్పటికిప్పుడు ఆడిట్ చేయమనడం సరైన పద్ధతి కాదు ఇంకోపక్క బదిలీలు రేషనలైజేషన్ బిజీలో ఉన్నారు. కావున సర్వ శిక్ష అభియాన్ వారు ఈ ఆడిట్లను పాఠశాలలు తెరిచిన తరువాత నిర్వహించవలసిందిగా యుటిఎఫ్ శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఇంకో పక్క ఆడిట్ల పేరుతో ప్రధానోపాధ్యాయుల వద్ద వసూలు చేయడం విరమించుకోవాలని కోరడమైనది. టెక్కలిలో ఈ మధ్యనే సోషల్ ఆడిట్ పేరుతో ఉపాధ్యాయులందరిని రప్పించారు. అమోంట్ కూడా కలెక్షన్ చేశారు. 15 రోజుల తర్వాత మళ్లీ ఇప్పుడు ఆడిట్ల పేర్లతో రప్పిస్తున్నారు. సెలవులు ఇచ్చేది రెస్ట్ లేకుండా చేయడానికి కాదు కావున వెంటనే ఆడిట్‌లను వాయిదా వేయాలని జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దమయంతి పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## శ్రీభగవాన్ సత్యసాయిబాబా పాలరాతి విగ్రహా ఆవిష్కరణ

రాజాం, మే 17 ప్రభాతవార్త:



రాజాంలో సహిత యంత్ర ఉత్సవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు చిలుకూరి చంటి శర్మ ఆధ్వర్యంలో శ్రీవిద్యోపాసకులు బంకుపల్లి వెంకట భాస్కర శర్మ బ్రహ్మత్వంలో విగ్రహ దాతలు గ్రంధి మల్లికార్జునరావు వరలక్ష్మి జిఎంఆర్ దంపతులు, సత్యసాయిబాబా వారి రజిత యంత్ర దాతలు గట్టి పద్మావతి పాపారావు దంపతులు సత్యసాయిబాబా మందిర కన్వీనర్ సమితి సభ్యుల సమక్షంలో శనివారం ప్రతిష్ట మహోత్సవాలు 11 మంది రుత్వికులతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చంటి శర్మ, వెంకట భాస్కర శర్మలు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ రాజాం కంచరవీధిలో శ్రీ భగవాన్ సత్యసాయిబాబా పాలరాతి విగ్రహ ఆవిష్కరణ సహిత యంత్ర ఉత్సవ విగ్రహ ప్రతిష్ట మహోత్స వములు శనివారం ఉదయం నుండి ఘనంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ప్రతిష్ట మహోత్సవాలు ముగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు జన్మదిన వేడుకలు



ఇచ్ఛాపురం, మే 17 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆల యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. రామారావు చామంతి దంపతులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిం చారు. పేదలకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, నర్తు నరేంద్రయాదవ్, పరపటి మంజులత, పరపటి దానయ్య, సంతోష్ మండలో, సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, చాట్ల తిరుపతి, ఆశి శ్రీనివాస్‌రెడ్డి, రెయ్యి నారాయణ, పరపటి కోటిరెడ్డి, నీలాపు ఢిల్లీ, పిలక సంతు, కడియాల ప్రకాష్, పిలక విజయ భాస్కర్‌రెడ్డి, చల్ల దేవరాజు, రాంజీ పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రను సాధిద్దాం : నగర పంచాయతీ చైర్పర్సన్ సరోజినీ

నెల్లిమర్ల, మే 17, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయితీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా 'వేడిని జయంచడం' అంశంపై శనివారం అవగాహన ర్యాలీ .నిర్వహించారు. ఈ ర్యాలీని నగర పంచాయితీ చైర్పర్సన్ బంగారు సరోజిని జెండా ఊపి ప్రారంబించారు. పలు నినాదాలతో ఈ ర్యాలీ సాగింది. స్తానిక మొయిద జంక్షన్ వద్ద మానవ హారం ఏర్పాటుచేశారు. ఆమెమాట్లాడుతూ వేడిని జయంచే మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని అన్నారు మొక్కలు నాటడానికిప్రతి ఒక్కరు. ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎ.తారక్ నాద్ , మైపాడ ప్రసాద్, ముడమంచి లక్ష్మణరావు, బంగారు శంకరరావు, కార్యాలయ సిబ్బంది మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, ఆర్పిలు పాల్గొన్నారు.



## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విజయనగరం, మే 17, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయ నగరం నగరపా లక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద నుండి కోట జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని ముఖ్య అతిధిగా హాజరైన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రారంభించారు. అనంతరం కోట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాజులరేగలో ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని సందర్శించిన నాయకులు

విజయనగరం, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం కోసం గాజులరేగలో ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని శనివారం పొలిట్ బ్యూరో సభ్యుడు, పూసపాటి అశోక్ గజపతి రాజు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పలువురు పార్టీ నాయకులు సందర్శించారు.

## గ్రామాల పరిశుభ్రతే ప్రభుత్వ లక్ష్యం: ప్రత్యేక అధికారి



మక్కువ మే 17 ప్రభాతవార్త:

ప్రతి పంచాయితీలో పరిశుభ్ర వాతావరణము ఏర్పడాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి బి శ్యామల అన్నారు. మండలంలోని వెంకట బైరిపురం, కాశీపట్నం పంచా యతీలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని బీట్ టీం తో కలిసి నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ వెంకటరత్నం ఆధ్వర్యంలో గ్రామములో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. వెంకటభరపురం గ్రామానికి చెందిన గ్రీన్ అంబాసిడర్ ఏనుగుల గణపతిని సన్మా నించారు. గోపాల మిత్రా భవనం వద్ద పశువులు తొట్టి మరియు బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని డి.డి. స్వరూపా రాణి, ఏపీవో ఈశ్వరమ్మ సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రాంభించిన తహశీల్దారు

బొండపల్లి, మే 17 ప్రభాతవార్త:



మండలంల సముదాయం జాతీయ రహదారి సమీపంలో శనివారం చలివేంద్రాన్ని తహసీల్దారు డి.రాజేశ్వరరావు ప్రాంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆదేసాలుకనుగునంగా మండల ప్రత్యేక అధికారి సాల్మన్ రాజు పర్యవేక్షణలోఈ చలివేంద్రాన్నిఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉప తహసీల్దారు రాజేశ్వరరావు, ఆర్.ఐ హరికృష్ణ, పలువురు వి ఆర్ ఓ లు పాల్గొన్నారు .

## ప్రభుత్వ ఆసుపత్రిని ఉన్న చోటనే కొనసాగించడానికి గల అవకాశాలను పరిశీలించాలి

### రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి



ప్రస్తుతం ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిని మెడికల్ కాలేజి కి తరలించకుండా ఆసుపత్రిని అక్కడే కొనసాగించడానికి గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న ఆసుపత్రి నగరం మధ్య లో ఉంటూ, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని, అనేక మంది ప్రజలు ఇక్కడే ఆసుపత్రి కొనసాగించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి వైద్యాధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిజిహెచ్ భవనాల మాస్టర్ ప్లాన్ తీసుకొని భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి చేయడానికి ఎటువంటి అవకాశాలు ఉన్నాయో అంచనాలను తయారు చేయాలన్నారు. సుమారు 4 ఎకరాల వరకు జిజిహెచ్ లో వినియోగం లో లేకుండా ఖాళీగా ఉన్నట్లు గుర్తించడం జరిగి0దని, ఈ స్థలం లో బెడ్స్ సంఖ్య పెంచడం, ఇతర స్పెషలిటీ లను ఏర్పాటు చేయవచ్చు నని అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే 15 రోజుల్లో ప్రస్తుత ఆసుపత్రి వివరాలను మాస్టర్ ప్లాన్‌తో సహా అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎం.పి కలిశెట్టి అప్పల నాయుడు, స్థానిక శాసన సభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.అప్పలనాయుడు, మెడికల్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.ఎం.శివ శ్రీధర్, ఏపీ ఎం ఎస్ ఐ డి సి ఈ ఈ ఎం.శ్రీనివాస మూర్తి , డిఈ ఈ కుమార్, హెచ్ ఓ డి లు, అసోసియేట్ ప్రొఫెషర్స్ తదితరులు పాల్గొన్నారు.



జగతి గ్రామంలో హోమియో వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ పట్నాయక్ శనివారం చలివేంద్రం ప్రారంభించారు.
(ప్రభాతవార్త-కవిటి)

# మేకప్ మరకలా?



వేడుకలన్నాక కాస్త మేకప్ టచ్ లేకపోతే ఎలా? సమస్యల్లా ఆ సందడిలోపడి ఆదమరిచినప్పుడే! గమనించుకోకుండా కాటుకో, లిప్‌స్టిక్కో దుస్తులకు అంటిందో.. వదిలించడం పెద్ద తలనొప్పి. సులువుగా పోగొట్టే మార్గాలు కావాలా.. అయితే చదివేయండి.

♦ హైనెక్ కాలర్ డ్రెస్ వేడుకున్నారా? మనం ప్రత్యేకంగా అంటించుకోనక్కర్లేదు. మెడకు వేసిన ఫౌండేషన్, కాంపాక్ట్ చక్కగా దుస్తులకు అతుక్కుపోతుంది. లేత దుస్తులైతే మరకలు మరింత బాగా కనిపిస్తాయి. ఇలాంటప్పుడు ఒక చిన్న గిన్నెలో గోరువెచ్చని నీటిని తీసుకొని దానికి కొద్దిగా లిక్విడ్ డిషవాష్‌ను కలపాలి. దూదిని ఆ నీటిలో ముంచి, నెమ్మదిగా మరక ఉన్నప్రాంతంలో రుద్దకుండా సున్నితంగా అద్దాలి. దూదితోపాటుగా మేకప్ వచ్చేస్తుంది. అవసరమైతే దూదిని మార్చుకుంటే సరిపోతుంది.

♦. చూసుకోకుండా లిప్‌స్టిక్, మస్కారా, ఐ లైనర్ పూసేసుకున్నారా? ఇంట్లో షేవింగ్ ఫోమ్ ఉంటే సమస్య తీరినట్లే. షేవింగ్ ఫోమ్‌ని మరక ఉన్నచోట రాసి, పావుగంట వదిలేయండి. తరవాత దూదితోగానీ శుభ్రమైన వస్త్రంతోగానీ ఫోమ్‌ని తుడిచేయాలి. ఆపై చల్లని నీటితో కడిగేస్తే సరిపోతుంది. ఇంకా ఆనవాళ్లు కనిపిస్తోంటే మరోసారి ఈ ప్రక్రియను అనుసరిస్తే సరి.

♦ నెయిల్ పాలిష్ అంటితే.. రెండు దూది ఉండలను తీసుకొని నెయిల్ పాలిష్ రిమూవర్‌లో ముంచాలి. మరక ఉన్న ప్రాంతంలో వస్త్రానికి ఇరువైపులా వాటిని ఉంచి కొద్ది సేపు అద్దితే చాలు. అదే ఊడొస్తుంది.

♦ ముదురు రంగు దుస్తులు వేసుకుని అలా అలా పౌడర్ ఫౌండేషన్‌తో టచప్ ఇద్దామను కున్నామనుకోండి. అది పొరపాటున వాటిపై పడితే తిప్పలు మామూలుగా ఉండవు. దుస్తులపై తెల్లని పొరలా ఎంతసేపటికీ వదలదు. అలాంటప్పుడు చేతులకు కాకుండా హెయిర్ డ్రైయ్యర్‌కి పనిచెప్పండి. దాంతో బ్లో చేస్తే.. ఆనవాళ్లు లేకుండా పౌడర్ వదిలిపోతుంది. కావాలంటే చూడండి. ★

# న్యాయ నిర్ణేతలుగా లక్ష్యాన్ని చేరుకుని..

ఒకే ఒక్క మార్కుతో గురి తప్పారామె, అయినా, దాని గురించి బాధపడకుండా, ఆ అనుభవంతో ఈ సారి పక్కాగా సన్నద్ధమయ్యారు. లక్ష్యాన్ని చేరుకుని... ఇంట్లో మూడో జడ్జిగా నిలిచారు హైదరాబాద్‌కు చెందిన నిఖీషా.



**బిటెక్ తర్వాత 'లా' ...**

బిటెక్ చదివి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పనిచేశారు నిఖీషా తండ్రి కె. ఖుషా న్యాయమూర్తి ప్రస్తుతం హైదరాబాద్‌లో సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జర్జిగా పనిచేస్తున్నారు. ఆయన స్ఫూర్తితో న్యాయమూర్తి కావాలనుకున్నారు నిఖీషా. తాజాగా విడుదలైన తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ సర్వేసెస్ పరీక్ష ఫలితాల్లో ఆమె ప్రతిభ కనబరిచి కలను నిజం చేసుకున్నారు. నిఖీషాకు 2019లో న్యాయవాది శాంతికుమార్‌తో వెళ్లింది. ఆ తర్వాత చదువు కొనసాగుతుంది. ఎల్.ఎల్.బి. పూర్తిచేసి 2020లో న్యాయవాదిగా పట్టా పొందారు. 2022లో జ్యుడీషియల్ సర్వీసెస్ పరీక్ష రాయగా, ఒక్క మార్కుతో ప్రిలిమ్స్ తప్పారు. అప్పటికి నిఖీషా ఎనిమిది నెలల గర్భిణి. ఆ పరీక్షల్లో ఆమె సోదరి భావన ఎంపికయ్యారు. ఆమె ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో 4వ ఆదనపు జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2024లో మరోసారి నోటిఫికేషన్ రావడంతో ఈసారి ఎలాగైనా లక్ష్యం సాధించాలని పట్టుదలతో పరీక్షకు సిద్ధమయ్యారు నిఖీషా. 2024 జూన్‌లో ప్రిలిమ్స్ నవంబర్‌లో మెయిన్స్ పూర్తిచేసి, ఏప్రిల్ 2025లో జరిగిన ఇంటర్వ్యూనూ విజయవంతంగా పూర్తిచేసి 44 మందిలో స్థానం సంపాదించారు. రెండేళ్ల వయసున్న కవల కుమార్తెల బాధ్యతను చూసుకుంటూనే కఠినమైన పరీక్షకు సన్నద్ధమయ్యారు. మెయిన్స్‌కు పది రోజుల ముందు తల్లికి సర్జరీ అయింది. భర్త సహకారంతో పిల్లల్నీ, తల్లినీ చూసుకుంటూనే ప్రణాళిక తప్పకుండా చదివారు. తండ్రి ఇద్దరు కుమార్తెలు ఒకేసారి న్యాయ మూర్తులుగా సేవలందించడం చాలా అరుదు. ఈ విజయం ఆమె కృషి, పట్టుదలనే కాదు, కుటుంబ మద్దతుని ప్రతిబింబిస్తోంది.



తేజస్విని

**డాక్టర్ అవ్వాలనుకుని..**

సెలవులకు హైదరాబాద్‌లో ఉండే పెదనాన్న ఇంటికి వెళ్లేవారమే. ఆయన ప్రభుత్వ ప్లీడర్. అతని కుమారుడు జడ్జి ఇద్దరూ నల్లకోటు వేసుకుని విధులకు వెళ్లడం చూసి తానూ న్యాయమూర్తి కావాలని కలలుకన్నారు. సివిల్ జడ్జిగా ఎంపికై దాన్ని నిజం చేసుకున్నారు. తేజస్విని.

ఈమెది మహబూబ్‌నగర్. తండ్రి నాగ్యానాయక్ నవాబ్‌పేట మండల విద్యాధికారి. తల్లి సరోజ జడ్చర్ల మండల పంచాయతీ అధికారి. ఈమెకో తమ్ముడు. పదో తరగతి వరకూ ఉన్న న్యూ రిషి ఉన్నత పాఠశాలలో చదివిన తేజస్విని... హైదరాబాద్‌లో ఇంటర్ బైపీసీ చదివారు. 978 మార్కులు సాధించారు. ఆపై హైదరాబాద్‌లోని మహాత్మాగాంధీ లా కళాశాలలో ఐదేళ్ల న్యాయవాద కోర్సులో చేరారు. 2022లో ఎల్ఎల్‌బీ, ఆపై 2024లో ఉస్మానియా నుంచి ఎల్ఎల్ఎం పూర్తిచేశారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. డాక్టర్ కావాలనుకున్నా. కానీ పెదనాన్న సాయి చక్రవర్తి(మాజీ ప్రభుత్వ ప్లీడర్), అన్నయ్య రాధాకృష్ణ చౌహాన్(హుజూర్‌నగర్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి)లను చూశాక పేదలకు వైద్యం చేయడం ద్వారా న్యాయం అందించడాన్ని లక్ష్యంగా మార్చుకున్నా. వాళ్ల మార్గ నిర్దేశంలోనే న్యాయవాద విద్యను అభ్యసించా. పోటీ పరీక్షల కోసం హైదరాబాద్‌లో శిక్షణ తీసుకున్నా. రోజుకు 12-13 గంటలు చదివేదాన్ని. స్నేహితులతో బృంద చర్చలు, పాత ప్రశ్న పత్రాల సాధనతోపాటు. న్యాయవాద విద్యకు సంబంధించిన అనేక పుస్తకాలు చదివి సొంతంగా నోట్స్ రాసుకునేదాన్ని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు విడివిడిగా నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలను రాసి, రెండు చోట్ల ఎంపికయ్యా. పేదలకు చట్టాలపై అవగాహన కల్పించి, తమ హక్కులను కాపాడుకునేలా చైతన్యం తీసుకొస్తాను అని తేజస్విని చెబుతున్నారు. ★

# గుండె పదిలంగా ఉండాలా..



శారీరక ఆరోగ్యానికి నడక, యోగా.. ఇలా నచ్చిన వ్యాయామాలను చేస్తుంటాం కదా! వాటిలో శ్వాస వ్యాయామాలకీ చోటివ్వండి వీటితో మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు అంటున్నారు నిపుణులు.

- నేలమీద కూర్చొని దీర్ఘంగా శ్వాస తీసుకోవాలి. తరవాత నెమ్మదిగా నోటితో ఆ గాలిని వదిలేయాలి. లేదా ముక్కు ఒక రంధ్రంతో దీర్ఘశ్వాస తీసుకొని మరోదాని నుంచి వదలాలి. వీటిలో నచ్చినదాన్ని రోజుకు కనీసం 2 నిమిషాలైనా ప్రయత్నించాలి.
- రోజులో ఇంటిపని, ఆఫీసుపని అంటూ పరుగులు పెడుతుంటాం. ఈ క్రమంలో ఒత్తిడి బారిన పడతాం. దాన్నుంచి బయటపడటానికి శ్వాస వ్యాయామాలు ఉత్తమ పరిష్కారం.ఇవి నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచి ఒత్తిడి, ఆందోళలను తగ్గిస్తాయి.
- ప్రతిరోజూ వీటిని జీవనశైలి భాగం చేసుకుంటే ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడుతుంది. అంతేకాదు, ఆస్తమా మొదలైన దీర్ఘకాలిక వ్యాధులకూ ఇది ప్రయోజనకరం.
- లోతుగా ఊపిరి పీల్చుకుని వదలటం వల్ల శరీరానికి రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దాంతో అవయవాల పనితీరు మెరుగుపడుతుంది. రక్తపోటును తగ్గించడానికీ ఇది ఉత్తమ సాధనం. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ★

# ఆడిద్దామా... స్పడ్ !



ముందుగా పిల్లల్లో ఎవరో ఒకరు బంతిని గాల్లోకి ఎగరవేయాలి. ఎగరవేసిన వెంటనే ఇతర పిల్లల్లో ఎవరో ఒకరి పేరుని గట్టి అరవాలి. అలా ఎవరి పేరు చెప్పారో వాళ్లు ఆ బాల్‌ని కిందపడే లోగా పట్టుకోవాలి. వెంటనే ఎస్‌పియూడి (స్పడ్) అని అరవాలి. దీంతో మిగతా పిల్లలు ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే కదలకుండా ఉండిపోవాలి. బాల్ పట్టుకున్న పిల్లవాడు నిల్చున్న చోటునుంచే దాన్ని ఎవరో ఒకరి మీదకు విసరాలి. బాల్ తగిలిన వాళ్లకు ఒక 'ఎస్' అక్షరం వచ్చినట్లు. తర్వాత వాళ్లే బాల్‌ను కూడా పైకి విసరాల్సి ఉంటుంది. అలా ఎవరికైతే ముందుగా ఎస్‌పియూడి అక్షరాలు వస్తాయో వాళ్లు ఓడిపోయినట్లు మిగిలిన వాళ్లు ఆటను కొనసాగిస్తారు! ఈ ఆటవల్ల పిలల్లో మెంటల్ అలర్జ్‌నెస్ అలవడుతుంది. ★

# యోనా మనకు నేర్పించే పాఠం..

అంతర్వాణి

'నేను హెబ్రీయుడను, సముద్రమునకును భూమికిని సృష్టికర్తయై ఆకాశమందుండే దేవుడైయున్న యెహోవాయందు నేను భయభక్తులు గలవాడనైయున్నాను.. (యోనా (1:9)..'ఇది చూడగా ఆ మనుష్యులు యెహోవాకు మిగుల భయపడి, ఆయనకు బలి అర్పించి మ్రొక్కుబళ్లు చేసిరి' (1:16). యోనా గురించి మనలో చాలామందికి తెలుసు. యోనాను చాలామంది ఒక్కకోణంలోనే చూస్తుంటారు. యోనా అనగానే అవిధేయుడైన యోనా అని అనుకుంటారు. యోనా అవిధేయుడైన వ్యక్తి అనడంలో ఎలాంటి సందేహం లేదు. దేవుడు చెప్పిన మాటను వినకుండా సొంతనిర్ణయంతో ముందుకు సాగిపోయాడు. అయితే యోనాలో అనేకులు గమనించని విషయాలున్నాయి. యోనా ఓడలో ఉన్న అన్యులకు దేవుడి గురించి పరిచయం చేసాడు. అంతేకాదు, దేవుడి సన్నిధి నుంచి పారిపోతున్నట్లుగా సత్యం చెప్పాడు. ఈ తుఫానుకు కారణం తన అవిధేయత అని చెప్పాడు. ఆ మాటలు విన్న ఆ మనుషులు భయపడ్డారు. ఏం చేయాలని యోనాను అడిగారు. అందుకు యోనా తనను ఎత్తి సముద్రంలో పడవేయమని చెప్పాడు. వారు ఆవిధంగా యోనాను సముద్రంలో పడవేయగానే, సముద్రం నిమ్మళించింది. తుఫాను ఆగిపోయింది. దీనితో వారు యెహోవా దేవుడికి భయపడి, ఆయనకు బలలను అర్పించారు. అంతేకాదు, వారు యోనాను సముద్రం లో పడవేస్తున్నపుడు ప్రార్థించి, మరీ వేసారు. అంటే వారు దేవుడిపై భయంతో పాటు, ఆయన నిజమైన దేవుడని నమ్మారు. అసలు యోనా ఎందుకు నీనెవె పట్టణానికి వెళ్లకూడదను కున్నాడు అంటే ఆ ప్రజలు యూదులకు శత్రువులు. వారు దేవుడిని నమ్ముకోవడం యోనాకు ఇష్టం లేదు. అందుకే నీనెవె నుంచి తర్షీషు పట్టణానికి పారిపోవాలను కున్నాడు. యోనాకు తన జాతిప్రజలపై ఎనలేని ప్రేమ ఉంది. తాను తప్పు చేసిన సమయంలో కూడా ఆత్మహత్య మహాపాపం అని తెలుసు. అందుకే తనను సముద్రంలో పడవేయమని ఓడలో ఉన్నవారికి చెప్పాడు. మొత్తానికి నీనెవె పట్టణానికి వెళ్లి దేవుడి గురించి ప్రకటించాడు. వారిని దేవుడు రక్షించాడు. యోనాకు దేవుడితో సన్నిహిత సంబంధం ఉంది. అందుకే ప్రతిదానిలోనూ దేవుడితోనే వాదించేవాడు. తన కోపాన్ని ప్రదర్శించేవాడు. ఈ పుస్తకం ద్వారా మనం నేర్చుకోవాల్సిన అంశాలు అనేకం ఉన్నాయి. వాటిని తర్వాత తెలుసుకుందాం. ఒక్కటి మనం గమనించవలసిన అంశం ఏమిటంటే, దేవుడితో మనకు ఎంత సన్నిహిత సబంధం ఉంది, దేవుడితో మన పయనం ఎలాగుంది అని పరిశీలించుకుని, ఆవిధంగా విశ్వాసంలో సాగిపోదాం.



-పి.వాణిపుష్ప

## చెలి చిట్కా

- తలకే కాకుండా శరీరానికి కూడా నూనెను పట్టించి మర్దన చేయడం వలన శరీరానికి చక్కని వ్యాయామం లభించి దేహపుష్టి కలుగుతుంది.
- అరటికాయ ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు.
- ఖాళీడబ్బాలను తలక్రిందులుగా అలమరలో పెట్టినట్లయితే మీకు కావలసిన డబ్బాను గుర్తించడం సులభం.

★

# వెరైటీ వడియాలు

పచ్చిమిర్చి, కొత్తిమీరల ఘుమాయింపుతో నోరూరించే చారన్నంలో కాసిని వడియాలు నంజుకుంటే చాలదా.. తృప్తిగా తిన్నామనిపించటానికి! తరచూ ఒకటే అయితే విసుగని.. బియ్యప్పిండి, మినపప్పు, రవ్వ, సగ్గుబియ్యం, గుమ్మడి.. రకాలు తింటుంటాం. వడియాల్లో ఇంకా బోల్డన్ని వెరైటీలున్నాయి..

## ఉల్లి..


**కావలసినవి:** మినప్పప్పు పావు కిలో, మిరపకాయలు 20, ఉల్లిపాయలు కిలో, పసుపు అర చెంచా, ఉప్పు రుచికి తగినంత, అల్లం ముద్ద చెంచా, ఇంగువ పావు చెంచా

**తయారీ:** మినప్పప్పును రాత్రి పూట నానబెట్టాలి. ఉదయం ఆ నీళ్ల తీసేసి, కాస్త ఉప్పు వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఉల్లిపాయలు పొట్టు తీసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. మిరపకాయలను కచ్చాపచ్చాగా దంచాలి. మినప్పిండిలో ఉల్లి తరుగు, ఉప్పు, పసుపు, అల్లం ముద్ద, దంచిన మిరపకాయలు, ఇంగువ వేసి కలియబెట్టాలి. ఈ మిశ్రమాన్ని చెంచాతో పాలిథిన్ కవరు మీద అంగుళం వెడల్పున వడియాలు వేసి ఎండబెట్టాలి. ఇక నూనెలో వేయించుకుంటే రసం, పప్పుచారు, సాంబారు, పులుసుల్లో సూపర్‌గా ఉంటాయి.



## పాలకూర..

**కావలసినవి:** బియ్యప్పిండి కప్పు, జీలకర్ర చెంచా, పాలకూర 2 కట్టలు, పచ్చిమిరప కాయలు మూడు, ఉప్పు రుచికి తగినంత, నువ్వులు పావు కప్పు **తయారీ:** కడిగిన పాలకూరను తరిగి కొద్దిగా నీళ్ల పోసి గ్రైండ్ చేయాలి. బియ్యప్పిండిలో నాలుగు కప్పుల నీళ్ల, పాలకూర గుజ్జు వేసి కలియతిప్పుతూ ఉడికించాలి. అందులో ఉప్పు, నువ్వులు, జీలకర్ర, మిర్చి జతచేసి ఉండలు కట్టకుండా కలియబెడుతూనే ఉండాలి. చిక్కబడ్డాక దించేసి వస్త్రం మీద వడియాలు పెట్టి.. రెండు రోజులు ఆరబెట్టాలి.



## టొమాటో..

**కావలసినవి:** బియ్యప్పిండి కప్పు, సగ్గుబియ్యం పావు కప్పు, టొమాటోలు 4 అల్లంఅంగుళం ముక్క పచ్చిమిరపకాయలు 2, ఉప్పు రుచికి అవసరం, జీలకర్ర చెంచా

**తయారీ:** బియ్యప్పిండిలో రెండు కప్పుల నీళ్ళు పోసి ఉండలు కట్టకుండా కలపాలి. సగ్గుబియ్యం కడిగి ఓ గంట నానబెట్టాలి. టొమాటో ముక్కలను గ్రైండ్ చేయాలి. ఆ గుజ్జు గిన్నెలోకి తీసి.. ఆరు కప్పులు నీళ్ల, నానిన సగ్గుబియ్యం, ఉప్పు కలిపి మధ్యమధ్యలో కలియబెడుతూ ఉడికించాలి. నాలుగు నిమిషాల తర్వాత బియ్యప్పిండి, జీలకర్ర, కచ్చాపచ్చ దంచిన అల్లం, పచ్చిమిరపకాయల ముద్ద వేసి కలపాలి. అడుగంటకుండా అప్పుడప్పుడూ కలియతిప్పుతూ పది నిమిషాలు ఉడికించాలి. చిక్కగా అయ్యాక దించేసి.. పాలిథిన్ పేపరు మీద చెంచాతో వెడల్పుగా వడియాలు వేసి.. రెండు రోజులు ఎండబెట్టాలి.



## బీట్‌రూట్ ..

**తయారీ:** బియ్యపిండి-కప్పు ఉప్పు-రుచికి తగినంత, బీట్‌రూట్-రెండు, ఎండుమిర్చి-రెండు, జీలకర్ర-చెంచా, మిరియాల పొడి - అర చెంచా.

**తయారీ :** బీట్‌రూట్ చెక్కు తీసి ముక్కలు కోయాలి. వాటికి ఎండుమిర్చి, ఉప్పు జోడించి గ్రైండ్ చేయాలి. ఈ గుజ్జులో ఐదు కప్పుల నీళ్ల, జీలకర్ర, మిరియాల పొడి జతచేసి ఉడికించాలి. బియ్యపిండిలో రెండు కప్పుల నీళ్ల పోసి ఉండలు కట్టకుండా కలపాలి. దీన్ని తెర్లుతున్న బీట్‌రూట్ నీళ్లలో వేసి.. కలియబెడుతూనే ఉండాలి. చిక్కబడిన తర్వాత దించేసి.. శుభ్రమైన వస్త్రం మీద పల్చగా వడియాలు పెట్టి ఎండలో ఆరబెట్టుకోవాలి.



## సొరకాయ

**కావలసినవి :** మినపప్పు-పావు కిలో, సొరకాయ తురుము-6 కప్పులు, రాళ్లుప్పు-చెంచా, మెత్త ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి ముద్ద- 2 చెంచాలు.

**తయారీ :** మినపప్పును నాలుగైదు గంటలు నానబెట్టి.. ఆ నీళ్ల తీసేసి.. ఆస్త ఉప్పు జోడించి గ్రైండ్ చేయాలి. కడిగిన సొరకాయను తురుముకోవాలి. చెక్కు తీయనవసరం లేదు. అందులో రాళ్లుప్పు చల్లి.. శుభ్రమైన వస్త్రంలో వేసి.. మూటకట్టాలి. దాని మీద చిన్న రోలు లాంటి బరువైన వస్తువునుంచాలి. నీరంతా పోయిన సొరకాయ తురుము, పచ్చిమిర్చి ముద్దలను మినప్పిండిలో కలపాలి. ఈ మిశ్రమంతో పాలిథిన్ కాగితం మీద కాస్త మందంగా, వెడల్పుగా వడియాలు పెట్టి.. మూడు రోజులు ఎండబెట్టాలి. వాటిని తడి లేని డబ్బాలో భద్రం చేసుకోవాలి.



## క్యాబేజీ..

**కావలసినవి :** మినపప్పు-150 గ్రాములు, క్యాబేజీ-పావుకిలో, ఉప్పు-రుచికి తగినంత, పసుపు-అర చెంచా, పచ్చిమిర్చి ముద్ద-రెండు చెంచాలు, జీలకర్ర-ముప్పావు చెంచా, ఇంగువ-పావు చెంచా.

**తయారీ :** క్యాబేజీని సన్నగా తురమాలి. మినపప్పును ఐదు గంటలు నానబెట్టి ఉప్పు జోడించి మెత్తగా రుబ్బాలి. అందులో క్యాబేజీ తురుము, పసుపు, జీలకర్ర, ఇంగువ, పచ్చిమర్చి ముద్ద వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో వడియాలు పట్టి రెండు మూడు రోజులు ఆరబెట్టాలి.


★



# ఇంట్లో మేనిక్యూర్

చేతులు కోమలంగా, గోళ్లు ఆరోగ్యంగా కనిపించాలంటే మేనిక్యూర్ అవసరమే. దీన్ని ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే...

- ముందుగా గోళ్లపై ఉన్న నెయిల్ పాలిష్ తొలగించండి. ఆపై అరచెంచా ఉప్పు, కొద్దిగా బాదం నూనె, కాస్త నిమ్మరసం కలిపిన మిశ్రమంలో కనీసం 10 నిమిషాలపాటు గోళ్లను నాన బెట్టండి. దీనివల్ల గోళ్లు శుభ్రపడటమే కాదు... పసుపు తగ్గి ప్రకాశిస్తాయి. చేతులు టాన్ తగ్గి మెరిసిపోతాయి.
- రెండో దశలో గోళ్లను కత్తిరించి రౌండ్, స్క్వేర్, ఓవల్... ఇలా మీకు నచ్చిన రూపు ఇవ్వండి. ఆపై గోరువెచ్చని నీళ్లలో రెండు చుక్కల షాంపూ లేదా బాడీవాష్ కలిపి అందులో కనీసం పది నిమిషాలు చేతుల్ని నాననివ్వండి.
- తర్వాత ఆరెంజ్ స్టిక్ లేదా క్యూటికల్ పూషర్‌తో చుట్టూ ఉన్న మృతచర్మాన్ని తొలగించండి. ఆపై ఆలివ్ ఆయిల్‌తో రుద్దాలి. తర్వాత చిన్న బ్రష్ తీసుకుని గోళ్లపై రుద్దితే సరి. మురికి వదులుతుంది. ఇప్పుడు చెంచా చొప్పున పెరుగు, పంచదార, తేనె కలిపిన మిశ్రమాన్ని చేతులకు రాసి వేళ్లతో వలయాకారంగా స్క్రబ్ చేయండి.
- చివరగా చేతుల్ని చల్లటి నీళ్లతో కడిగేసి కాస్త బాదం నూనె రాసి మరోసారి మృదువుగా మర్దన చేయండి. వారానికోసారి ఇలా చేయడంవల్ల చేతులు నాజూగ్గా కనిపిస్తున్నాయి. ఆరోగ్య ంగానూ ఉంటాయి. గిన్నెలు తోమడం, బట్టలు ఉతకడం వంటి పనులు ఎక్కువగా చేసేవారు... రోజూ రాత్రిపూట గ్లిజరిన్ రాయడాన్ని అలవాటుగా మార్చుకోండి. ★



18-5-25 TERA PAGE 8.qxd:18-5-25 TERA PAGE 8.qxd 1/1/02 5:56 AM Page 1



# 'శుభం' సక్సెస్ మీట్

ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద ప్రముఖ నటి సమంత నిర్మించిన తొలి చిత్రం శుభం. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియా కొంతం, శ్రావణి లక్ష్మీ, షాలినీ కొండెపూడి, వంశీధర్ వంటి వారు ప్రధాన పాత్రలుగా పోషించిన ఈ చిత్రాన్ని ప్రవీణ్ కండ్రేగుల



తెరకెక్కించారు. ఈ మూవీ మే 9వ తేదీన విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతూ రెండో వారంలోకి అడుగు పెట్టేసింది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో, నటి, నిర్మాత సమంత మాట్లాడుతూ, పది శాతం సక్సెస్ రేట్ ఉన్న ఈ ఇండస్ట్రీ లోకి ఎలా వచ్చానా? అన్నది ఇప్పుడు నాకు అర్థం అవుతోంది. శుభం మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరితో నవ్వులు, సంతోషం కనిపిస్తోంది. ఇదే అసలైన సక్సెస్. ఇలాంటి ఆనందం చూడ టానికే నిర్మాతలు ఇంకా ఇంకా సినిమా లు తీస్తూనే ఉంటారు. నాకు ఈ మూవీ చూస్తే నా సమ్మర్ హాలీడేస్ గుర్తుకు వచ్చాయి. పిల్లల్ని సినిమా లకు తీసుకు వెళ్లేందుకు మా అమ్మ ఎంత కష్టపడిందో నాకు తెలుసు. ఓ మూవీని మాఫ్యామిలీ అంతా కలిసి చూసిన రోజులన్నీ నాకు మళ్లీ గుర్తుకువచ్చాయి. అవన్నీ నిన్నే జరిగినట్టుగా అనిపించాయి. శుభంతో అందరినీ మళ్లీ పాత రోజుల్లోకి తీసుకెళ్లాం. మేం ఇలాంటి మంచి చిత్రాలను తీసి ఫ్యామిలీస్ ను థియేటర్లకు రప్పించేందుకు ప్రయత్ని స్తూనే ఉంటాం. మీ తీపి జ్ఞాపకాల్ని మళ్లీ మీకు గుర్తు చేస్తూనే ఉంటాం.. అదే మా ట్రాలాలా లక్ష్యం. దాని కోసం ఎంతైనా కష్ట పడుతూనే ఉంటాం. నటిగా ఉంటే లాస్ట్‌గా వస్తాం.. ఫస్ట్ వెళ్లిపోతాం. హీరోయిన్‌గా ఉన్నప్పుడు కేవలం నా పాత్ర గురించే ఆలోచించేదాన్ని. కానీ నిర్మాతగా అసలుకష్టాల్ని తెలుసుకున్నాను. సినిమా రిలీజ్‌కుముందు మూడు రోజులు ఏ ఒక్కరూ నిద్రపోలేదు. అంతలా కష్టపడ్డ నా టీంకు సక్సెస్‌రావాలని, క్రెడిట్ దక్కాలని కోరుకున్నాను.ఇప్పుడు వస్తున్న ప్రేమ, అభిమానం, ప్రశంసలు అన్నింటికీ వాళ్లే కారణం. రాజ్ అండ్ హిమాంగ్‌లే ట్రాలాలా బ్యాక్ బోన్‌లా నిలుచున్నారు. ప్రవీణ్ చాలా మంచి వ్యక్తి. ఆయనెప్పుడూ ట్రాలాలాలో ఓభాగం. వసంత్ ఎప్పుడూ మా బ్యానర్ లో భాగస్వామి. ఎడిటర్ ధర్మేంద్రకి థాంక్స్. వివేక్ సాగర్ తన బీజీఎంతో ప్రాణం పోశారు. క్లింటన్ పాటలు అందరినీ మెప్పిస్తున్నాయి. డైరెక్షన్ టీం అందరికీ థాంక్స్. రామ్ ఆర్ట్ వర్క్, లేడీ కెమెరామెన్ మృదుల్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాకేష్‌కి థాంక్స్.

# 'సింగిల్'ని సక్సెస్ చేసిన ఆడియన్స్‌కి థాంక్స్: అల్లు అరవింద్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సమ్మర్ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ సింగిల్. కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించారు. మే 9న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా అందరినీ అలరించి సమ్మర్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా సక్సెస్ మీట్ నిర్వహించారు.సింగిల్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌లో ప్రొడ్యూసర్ అల్లుఅరవింద్ మాట్లాడుతూ, ఈ సినిమా రసెస్ చూసిన తర్వాత శ్రీవిష్ణుని పిలిచి గీతఆర్ట్స్‌లో మరో రెండు సినిమాలు చేయాలని చెక్ ఇచ్చాను. మనిషిగా యాక్టర్‌గా తను అంత నచ్చాడు. సినిమా బాగుంటే మేము థియేటర్స్‌కి వస్తాము అని నిరూపించిన ఆడియన్స్ అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. డైరెక్టర్ కార్తీక్ రాజు అద్భుతంగా ఈ సినిమాని తీశారు. విష్ణుతో నా ప్రయాణం ఇంకా ముందు ముందు ఉంటుంది. తను డైలాగ్ డైలాగ్‌కి మధ్య చెప్పిన డైలాగు



అర్థం చేసుకోవడం నావల్ల కాలేదు( నవ్వుతూ) వెన్నెల కిషోర్ ఈ సినిమాతో కొంచెం దగ్గర అయ్యారు. వ్యక్తిగత సలహాలు తీసుకోవడం దగ్గర వరకు వచ్చింది. కేతిక ఇవాన ఫెంటాస్టిక్‌గా పెర్ఫాం చేశారు. విశాల్ చంద్రశేఖర్ సినిమాకి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. చాలా ఎంగేజింగ్‌గా చేశారు. యువ దర్శకులంతా వచ్చి ఈ సక్సెస్‌ని సెలబ్రేట్ చేయడం అనేది చాలా ఆనందాన్ని ఇచ్చింది. వారందరికీ థాంక్యూ. విద్య మా అమ్మాయి. తను ఈ సినిమాతో విజయాన్ని అందుకోవడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో పని చేసిన టెక్నీషియన్స్‌కి నటీనటులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సమ్మర్లో థియేటర్స్‌కి వచ్చి అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్న ఆడియన్స్ అందరికీ థాంక్యూ సో మచ్ అన్నారు. హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ, మూడేళ్ల క్రితం ఈ కథని డైరెక్టర్ కార్తీక్ రాజుగారు నాకు చెప్పడం జరిగింది. అంతకు ముందు ఈ కథని ఒక 15 మంది రిజెక్ట్ చేశారు వాళ్లందరికీ కూడా థాంక్యూ (నవ్వుతూ). సినిమాని చాలా కసిగా చేసాం. నా కసిలో పాలుపంచుకున్న వెన్నెల కిషోర్‌కి థాంక్యూ (నవ్వుతూ) అరవింద్, విద్య రియాజ్, భానుసినిమా బిగినింగ్ నుంచి చాలా సపోర్ట్ చేశారు. మంచి టీంతో చేస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా సక్సెస్ కొడితే బావుంటుం దని అనుకున్నాను అది జరిగింది.

# 'మెగా157'లో నయనతార..

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మోస్ట్ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ మెగా157 త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది, చాలా కాలం తర్వాత చిరంజీవి కంప్లీట్ హ్యూమరస్ రోల్‌లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్‌తో కలిసి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన సమర్పణలో ఈ చిత్రం రూపొందనుంది. మ్యాసీవ్ ఎంటర్ టైనర్స్‌ని క్రియేట్ చేయడంలో, వినూత్నమైన ప్రమోషన్లను రూపొందించడంలో పేరుపొందిన అనిల్ రావిపూడి మరోసారి తన మార్క్ చూపించారు. సంక్రాంతికి వస్తున్నాం విజయంతో దర్శకుడు మెగా157 ప్రమోషన్స్‌కు తన సిగ్నేచర్ టచ్, ఒరిజినాలిటీని తీసుకువస్తున్నారు. చిరంజీవికి జోడిగా నయనతారను హీరోయిన్‌గా పరిచయం చేయడానికి అనిల్ రావిపూడి న్యూ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో నయనతార తన టీంతో తెలుగులో మాట్లాడటం, కారు ప్రయాణంలో చిరంజీవి క్లాసిక్ పాటలు వినడం, స్క్రిప్ట్‌ను చదవడం, చిరు ఐకానిక్ డైలాగ్‌లలో ఒకదాన్ని చెప్పడం ఆకట్టుకుంది. ఫైనల్‌గా, అనిల్ రావిపూడి ఆమెతో కలిసి న్యూస్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ తర్వాత చిరంజీవితో నయనతార మూడవసారి కలిసి పనిచేస్తున్న చిత్రం మెగా157. ఈ యూనిక్ ప్రోమోలో ఆమె కనిపించడం రావిపూడి క్రియేటివిటీకి నిదర్శనం. ఈ వీడియో నయనతార పాత్ర యొక్క హిలేరియస్ నేచర్‌ని సూచిస్తుంది. నయనతార కోసం అనిల్ రావిపూడి ఒక



అద్భుతమైన పాత్రను రాశారు, ఇది రిఫ్రెషింగ్‌గా, మెమరబుల్ గా ఉంటుంది. చిరంజీవి, నయనతారల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ అవుతుంది. అనౌన్స్ మెంట్ నుండి సాంకేతిక బృందాన్ని పరిచయం చేయడం, నయనతారను లీడ్ యాక్ట్రెస్‌గా ప్రకటించడం వరకు జరిగిన ప్రతి ప్రమోషన్ వినూత్నంగా, ఆకట్టుకునేలా సాగుతోంది.




# యాక్షన్ థ్రిల్లర్ 'భైరవం'

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ అధినేత డా.జయంతి లాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై భారీ బజ్ క్రియేట్ చేశాయి. భైరవం ఈ సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా మే 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ విజయ్ కనకమేడల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **గరుడన్ కథని రిమేక్ చేయడానికి కారణం? ఒరిజినల్ కథకి తెలుగులో తీసుకొచ్చినప్పుడు ఎలాంటి మార్పులు చేశారు?** కథ కమర్షియల్‌గా నాకు చాలా నచ్చింది. అలాగే ముగ్గురు హీరోలతో వర్క్ చేసే ఛాన్స్ కూడా ఉంది. అందుకే ఒకే చేశాను. ఒరిజినల్‌లో ఉన్న ఆర్గానిక్ ఎమోషన్ ఇందులో వుంటుంది. క్యారెక్టరైజేషన్ ప్రజెంటేషన్ నా స్టైల్‌లో ఉంటుంది. తెలుగు సినిమాకి కావాల్సిన కమర్షియల్ వాల్యూస్ అన్నీ ఉంటాయి. **బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మనోజ్ మంచు ఈ ముగ్గురితో కలిసి పనిచేయడం ఎలా అనిపించింది?** ఫస్ట్ ఈ కథ అనుకున్నప్పుడు సాయిని ఫైనల్ చేసుకున్నాం. తర్వాత రోహిత్‌ని మనోజ్ గారిని కలిసాం. ఇద్దరు ఒకే చెప్పారు. మనోజ్ గారు రోహిత్ చాలా మంచి పర్ఫార్మర్స్. అలాగే వాళ్ళు స్క్రీన్ మీదకి వచ్చి కూడా కొంత గ్యాప్ వచ్చింది. ఒక మంచి యాక్టర్స్ నుంచి మంచి సినిమా వచ్చినప్పుడు డెఫినెట్‌గా ఆడియన్స్ థియేటర్‌కి వస్తారని నమ్మకం ఉంది. ఒరిజినల్ లో ఉన్న కాన్ ఫ్లిక్ట్ ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. అలాగే తెలుగు ఆడియన్స్ కి కావలసిన ఎమోషన్స్ వుంటాయి. **ముగ్గురు హీరోలతో సెట్స్ లో వర్క్ చేయడం ఎలాఅనిపించింది? చాలెంజింగ్ మూమెంట్ ఏమిటి?** బిగినింగ్‌లో ముగ్గురు హీరోలను హ్యాండిల్ చేయడం కష్టమవుతుందేమో అనుకున్నాను. అయితే ఈ ముగ్గురు కూడా ఆఫ్ స్క్రీన్ చాలా మంచి ఫ్రెండ్స్. చాలా సపోర్ట్ చేశారు. 14రోజులుపాటు ఫుల్ నైట్స్ వర్క్‌చేసాం. దాదాపు 900 మంది సెట్స్‌లో ఉండే వారు. అ అపోర్షన్ షూట్ చేయడం చాలెంజింగ్‌గా అనిపించింది. **అతిథి శంకర్ గురించి?** తను కార్తీతో చేసిన సినిమా చూశాను. పెర్ఫామెన్స్ నాకు చాలా నచ్చింది. ఇందులో కూడా సాయి శ్రీనివాస్‌తో తనకి చాలా మంచి కెమిస్ట్రీ ఉంటుంది. తన క్యారెక్టర్‌లో చాలా ఎనర్జీ ఉంటుంది.



డైరెక్టర్ విజయ్ కనకమేడల

# 'ఓ భామ అయ్యో రామ' నుంచి లిరికల్ సాంగ్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ ఓ భామ అయ్యో రామ. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఈ చిత్రం థియేటర్‌లో సందడి చేయనుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి రామచంద్రుడే



అంటూ కొనసాగే ఓ బ్యూటిఫుల్ పెళ్లి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. హీరో, హీరోయిన్‌పై అందమైనవిజువల్స్‌తో మోస్ట్ బ్యూటిఫుల్‌గా చిత్రీకరించిన ఈ పెళ్లి సాంగ్‌కు శ్రీ హర్ష ఈమని, పార్థు సన్నిధిరాజు సాహిత్యం అందించగా, టిప్పుఅండ్ హరిణి టిప్పు ఈ సాంగ్‌ను పాడారు. రథన్ ఈ పాటకు ఎంతో ప్లెజెంట్ సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, ఈ పెళ్లి పాట తప్పకుండా అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇప్పటి వరకు తెలుగు సినిమాల్లో వచ్చిన ఉత్తమమైన పెళ్లి పాటల్లో తప్పకుండా మా రామచంద్రుడే సాంగ్ కూడా ముందు వరుసలో ఉంటుంది.రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గాఉంటాయి. ముఖ్యంగా ఈ పెళ్లి పాట అందరికి ఎంతగానో నచ్చుతుంది అన్నారు. నిర్మాత హరీష్ మాట్లాడుతూ, ఈ సినిమా చేసిన నా టెక్నీషియన్స్, ఆర్టిస్టలు ఎంతో సపోర్ట్ చేసి మంచి ప్రొడక్ట్‌ను తీసుకొచ్చారు. బెస్ట్ క్వాలిటీ సినిమా ఇవ్వబోతున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది. త్వరలో విడుదల తేదిని ప్రకటిస్తాం అన్నారు. ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. మణికందన్ సినిమాటోగ్రఫీని అందిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్నిసమాకూరుస్తున్నాడు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. సుహాస్, మాళవిక మనోజ్, అనిత హస్సానందిని, అలీ, రవీందర్, విజయ్, బబ్లూ, పృథ్వీరాజ్, ప్రభాస్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటర్: భవిన్.ఎమ్.షా.

# 'డాన్ బాస్కో'లో మిర్నామీనన్ కీలక పాత్రధారి

ఎమెర్జింగ్ నిర్మాణ సంస్థ శ్రీ మాయ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోన్న ఔట్ అండ్ ఔట్ కామెడీ ఎంటర్‌టైనర్ డాన్ బాస్కో. శైలేష్ రమ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రముఖ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ నాగవంశీ బావమరిది రుష్య హీరోగా నటిస్తున్నారు. ఇటీవల ప్రారంభమైన ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా పూర్తవుతుంది. తాజాగా జైలర్, నాసామి రంగ చిత్రాల ఫేమ్ మిర్నా మీనన్‌ను ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రముఖ నటుడు మురళీ శర్మ ఇందులో ప్రిన్సిపాల్ విశ్వనాథ్ పాత్రలో నటిస్తుండగా.. లెక్చరర్ సుమతి పాత్రలో మిర్నా మీనన్ నటిస్తున్నారు. ఇంకా మోనిక, రాజ్‌కుమార్ కసిరెడ్డి, విష్ణు ఓయ్ తదితరులు ఈ ఎంటర్‌టైనింగ్ రైడ్‌లో ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. డాన్ బాస్కో అనే టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమా క్యాప్షన్ ఆసక్తి కరంగా ఉంది. వెల్‌కమ్ టు ది క్లాస్ రీయూనియన్ బ్యాచ్ 2014...అన్ని రీయూనియన్‌లు జ్ఞాపకాలను గుర్తు చేసుకోవటానికే కాదు.. కొన్ని విమోచన గురించి కూడా అని ఉంది. ఈ క్యాప్షన్ సినిమా కాన్సెప్ట్‌పై ఆసక్తిని మరింత పెంచుతోంది. శంకర్ గౌరి ఈ చిత్రానికి రచన, దర్శకత్వ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఎదురోలు రాజు సినిమాటోగ్రఫీ, మార్క్ కె.రాబిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. నటీనటులు రుష్య, మిర్నా మీనన్, మోనిక, మురళీ శర్మ, విష్ణు ఓయ్, రాజ్‌కుమార్ కసిరెడ్డి తదితరులు.



సాంకేతిక వర్గం: నిర్మాత: శైలేష్ రమ, బ్యానర్: శ్రీ మాయ ఎంటర్ టైన్మెంట్స్, దర్శకత్వం: పి.శంకర్ గౌరి, మ్యూజిక్: మార్క్ కె.రాబిన్, సినిమాటోగ్రఫీ: ఎదురోలు రాజు, ఆర్ట్: ప్రణయ్‌నైనా, ఎడిటర్: గ్యారీ బి.హెచ్, పి.ఆర్.ఒ వంశీ కాకా.

# 'కృష్ణ లీల' నేచురల్ మిస్టీరియస్ టీజర్

యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ కృష్ణ లీల. తిరిగొచ్చిన కాలం అనేది ట్యాగ్ లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్‌పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ,మాటలు అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమా టైటిల్ మోషన్ పోస్టర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. ప్రేమించడం, ప్రేమించబడడం.. రెండు కర్మలే. ఈ ప్రేమని అనైతికంగా అనుభవించాలనుకున్నా, అవాయిడ్ చేయాలనుకున్న, అది మరింత కాంప్లికెటెడ్ అయి, ఎన్ని జన్మలైనా నీకు సరైన పాఠం నేర్పే వరకు వదలదుఖిఖిఅనే పవర్ ఫుల్ వాయిస్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. టీజర్‌లో దేవన్ క్యారెక్టర్ వేరియేషన్స్, డిఫరెంట్ టైం లైన్స్, మిస్టీరియస్ కథనం.. సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచాయి. నెవర్ బిఫోర్ లవ్ స్టోరీతో ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నారని టీజర్ చూస్తే అర్థమోతోంది. దర్శకుడిగా దేవన్ సరికొత్త పంథాలో ఈ ప్రేమ కథని ప్రెజెంట్ చేస్తున్నారని టీజర్ ప్రామిస్ చేస్తోంది. ధన్య బాలకృష్ణన్‌తో పాటు వినోద్ కుమార్, యానిమల్ పృథ్వి, రవి కాలే కీలక పాత్రల్లో కనిపించారు. భీమ్స్ సిసిరోలియా బీజీఎం, సతీష్ ముత్యాల కెమెరా వర్క్ టీజర్ ని నెక్స్ లెవల్‌కి తీసుకెళ్ళింది. ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్‌గా వున్నాయి. మొత్తానికి ఈ టీజర్ సినిమాపై మంచి బజ్‌ని క్రియేట్ చేసింది. నటీనటులు: దేవన్, ధన్య బాలకృష్ణన్, వినోద్ కుమార్.



# 'బకాసుర రెస్టారెంట్' ట్రైలర్ రిలీజ్

పలు విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం బకాసుర రెస్టారెంట్, ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్దమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు మారుతి ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ,భకాసుర రెస్టారెంట్ త్వరలో మీ ముందుకు రాబోతుంది. మా ట్రైలర్ మారుతి చేతుల మీదు గా విడుదల కావడం హ్యాపీగా ఉంది. ఆయన దర్శకత్వంలో వచ్చిన ప్రేమకథా చిత్రం నా కెరీర్ సెట్ కావడానికి ఎంతో ఉపయోగ పడింది. మరోసారి ఆయన నా సినిమా ట్రైలర్‌కు రావడం ఆనందంగా ఉంది. ఆయనకు నా కృతజ్ఞతలు అన్నారు. మారుతి మాట్లాడుతూ, ఈ సినిమాకు టైటిల్‌తోనే విజయం సాధించారు. మంచి టైటిల్ పెట్టారు. సినిమా కూడా బాగుంటుందనే ఫీల్ కలుగుతుంది. మంచి టైటిల్ ఈ సినిమాకు పెట్టడంతో మంచి పాజిటివ్ వైబ్ ఉంది. చాలా రోజుల నుంచి ప్రవీణ్‌ను హీరోగా చూడాలనుకుంటున్నాను. డెఫినెట్‌గా ఈ సినిమా ప్రవీణ్ కెరీర్‌కు మరో మైలురాయిగా నిలుస్తుంది. తప్పకుండా ఈ సినిమా ఆడియన్స్ అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఈ సినిమా తప్ప కుండా విజయం సాధించి ఈ సినిమా యూనిట్ అందరికి మంచి పేరు తీసుకరావాలని



అని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత జనార్ధన్ ఆచారి మాట్లాడుతూ, శివ ఈ లైన్ చెప్పగానే బాగా నచ్చింది. వెంటనే ఈ పాత్రకు ప్రవీణ్ అనుకున్నాం. పాత్రకు తగ్గ ఆర్టిస్టులు ఈ సినిమాకు కుదిరారు. ఆర్టిస్టులు అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. కేజీఎఫ్ గరుడ రామ్

# ఇటాలియన్ టెన్నిస్ ఫైనల్‌కు సిన్నర్

**న్యూఢిల్లీ:** మూడు నెలల డోపింగ్ నిషేధం తర్వాత తిరిగి వచ్చిన జానిక్ సిన్నర్ తన మొదటి టోర్నమెంట్‌లో ఫైనల్‌కు చేరుకున్నాడు. రోమ్‌లో జరిగిన సెమీఫైనల్లో అగ్రస్థానంలో ఉన్న సిన్నర్ 1-6, 6-0, 6-3 తేడాతో 12వ ర్యాంకర్ టామీ పాల్‌ను ఓడించాడు. 1976లో అడ్రియానో పనాట్టా తర్వాత రోమ్ ట్రోఫీని గెలిచిన తొలి ఇటాలియన్ వ్యక్తిగా నిలిచేందుకు సిన్నర్ ప్రయత్నిస్తున్నాడు.



అంతకుముందు, అల్కరాజ్ 6-3, 7-6(4) తేడాతో లోరెంజో ముసెట్టిని ఓడించి తన తొలి రోమ్ ఫైనల్‌కు చేరుకున్నాడు. ఈ నెల 18న జరిగే ఫైనల్ అక్టోబర్ తర్వాత సిన్నర్ మరియు అల్కరాజ్ మధ్య జరిగిన తొలి మ్యాచ్ అవుతుంది, అల్కరాజ్ చైనా ఓపెన్ ఫైనల్‌ను మూడో సెట్ టైబ్రేకర్‌లో గెలిచాడు. సిన్నర్‌తో తన కెరీర్ సమావేశాల్లో అల్కరాజ్ 6-4 ఆధిక్యంలో ఉన్నాడు. దీంతో తన అతి పెద్ద ప్రత్యర్థిపై వరుసగా మూడు విజయాలు సాధించాడు. కానీ బీజింగ్‌లో అల్కరాజ్ చేతిలో ఓటమి పాలైన తర్వాత సిన్నర్ ఒక్కసారి కూడా ఓడిపోకపోవడం విశేషం. సరికదా వరుసగా 26 మ్యాచ్‌ల విజయాలతో దూసుకుపోతున్నాడు. తొలుత క్వార్టర్ ఫైనల్స్‌లో కాస్పర్ రూడ్‌ను ఓడించి సిన్నర్ తన స్థాయిని దాదాపు పరిపూర్ణతకు చేరుకున్నాడు. పాల్‌తో జరిగిన మ్యాచ్‌లో, సిన్నర్ మొదటి సెట్‌లో అనవసర తప్పిదాలు చేయగా, అతని అమెరికన్ ప్రత్యర్థి లైన్స్‌లో షాట్‌ల తర్వాత షాట్‌లు కొట్టాడు. కానీ సిన్నర్ త్వరగా మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఇక జనవరిలో ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తన మూడవ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత సిన్నర్ తన మొదటి టోర్నమెంట్‌ను ఆడుతున్నాడు.



# చెస్ ఛాంపియన్‌గా ప్రజ్ఞానంద్

## టైబ్రేకర్‌లో వాచియర్-లాగ్రేవ్ ఓటమి

**న్యూఢిల్లీ:** గ్రాండ్ చెస్ టూర్ సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ 2025 ఛాంపియన్‌గా గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద్ నిలిచాడు. అతను అద్భుతంగా ప్రదర్శన ఇచ్చి టైబ్రేకర్‌లో వాచియర్‌లాగ్రేవ్‌ను ఓడించాడు. భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద్ అలిరేజా ఫిరోజా మరియు మాక్సిమ్ వాచియర్‌లాగ్రేవ్‌లపై జరిగిన టైబ్రేక్ ప్లేఆఫ్ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా సూపర్‌బెట్ చెస్ క్లాసిక్‌ను గెలుచుకున్నాడు. తొమ్మిది రౌండ్ల తర్వాత, ప్రజ్ఞానంద్, వాచియర్‌లాగ్రేవ్ మరియు ఫిరోజా మొత్తం 5.5 స్కోరును సాధించారు. ఫలితంగా, విజేతను టై బ్రేకర్‌లో నిర్ణయించారు. మొదటి రెండు మ్యాచ్‌లు టై బ్రేకర్‌లలో డ్రా అయిన తర్వాత, ప్రజ్ఞానంద మూడవ మ్యాచ్‌లో గెలిచి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. చివరి రౌండ్ వరకు. పోటీలో ప్రజ్ఞానంద్ చాలా ముందున్నాడు. కానీ లెవాన్ అరోనియన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను డ్రా చేసుకోవడంతో ఫిరోజా మరియు వాచియర్‌లాగ్రేవ్‌లు తమ చివరి మ్యాచ్‌లను గెలిచి సమం చేశారు. టైబ్రేక్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లు (ప్రజ్ఞానానంద్-ఫిరోజ్జా మరియు వాచియర్ లాగ్రేవ్-ఫిరోజ్జా) డ్రాగా ముగిశాయి. మూడో గేమ్ గెలిచింది. ప్రజ్ఞానంద అద్భుతంగా రాణించి వాచియర్‌లాగ్రేవ్‌ను ఓడించాడు. విజయం తర్వాత, ప్రజ్ఞానంద తన భావాలను వ్యక్తం చేస్తూ, "అద్భుతమైన అనుభవం, బుకారెస్ట్‌లో జరిగిన సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ టోర్నమెంట్‌ను ఇప్పుడే గెలుచుకుంది. నిరంతర ప్రోత్సాహానికి నా బృందం మరియు సహచరులకు ధన్యవాదాలు" అని అన్నాడు. కాగా భారత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ నాలుగు పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇప్పుడు తదుపరి గ్రాండ్ చెస్ టూర్ టోర్నమెంట్, సూపర్ యునైటెడ్ రాపిడ్ అండ్ బ్లిట్జ్, జూలై 1 నుండి క్రొయేషియాలో జరుగుతుంది.

ఆట

# వన్డేల్లో నో ఔట్

## ముగ్గురి రూటే సెపరేట్

### టీమిండియా సౌరభ్, ఫజల్, భరత్

**న్యూఢిల్లీ:** వన్డే ఫార్మాట్‌లో ఎన్నో అరుదైన రికార్డులు ఉన్నాయి. కొత్తగా కొన్ని నమోదవుతుంటే, ఇప్పటికే ఉన్న వాటిలో కొన్ని బ్రేక్ అవుతున్నాయి. క్రికెట్ చరిత్రలో పరుగులు, సెంచరీల వర్షం కురిపించిన బ్యాట్స్‌మెన్లు చాలా మందే ఉన్నారు. కానీ, వన్డే క్రికెట్‌లో ఏ బౌలర్ చేతిలోనూ అవుట్ కాని బ్యాట్స్‌మెన్లు ఉన్నారు. ప్రపంచంలో ఏ బౌలర్ కూడా వన్డే క్రికెట్‌లో వీరిని అవుట్ చేయలేకపోయారు. ఈ లిస్ట్‌లో కేవలం కొందరికే ఛాన్స్ దక్కింది. ఇందులో ముగ్గురు టీమిండియా ప్లేయర్లు ఈ అరుదైన రికార్డును సాధించారు. ఈ ముగ్గురు బ్యాట్స్‌మన్స్ వన్డేలో ఎప్పుడూ ఏ బౌలర్ చేతిలోనూ అవుట్ కాకపోవడం విశేషం. ఈ జాబితాలోని సౌరభ్ తివారీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టినప్పుడు, అతన్ని ధోని జిరాక్స్ అని పిలిచేవారు. సౌరభ్ పొడవాటి జుట్టు చూసి, ప్రజలు అతన్ని ధోనితో పోల్చేవారు. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించడం ద్వారా అతడు టీమ్ ఇండియాలో చోటు సంపాదించుకున్నాడు. సౌరభ్ 2010లో ఆస్ట్రేలియాపై వన్డే అరంగేట్రం చేశాడు. టీమ్ ఇండియా తరపున కేవలం మూడు వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో అతను రెండు ఇన్నింగ్స్‌లలో మాత్రమే బ్యాటింగ్ చేయగలిగాడు. ఈ రెండు ఇన్నింగ్స్‌లలోనూ సౌరభ్ తివారీ నాటౌట్‌గా నిలిచాడు. ఆ తరువాత అతన్ని జట్టు నుంచి తప్పించారు. అలాగే ఫైజ్ ఫజల్ దేశీయ క్రికెట్‌లో తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. అందుకే అతనికి టీం ఇండియాలో కూడా అవకాశం లభించింది. కానీ, ఈ ఆటగాడు టీం ఇండియా తరపున ఒకే ఒక వన్డే మ్యాచ్ ఆడాడు. 2016లో జరిగిన ఈ వన్డే మ్యాచ్‌లో ఫైజ్ ఫజల్ జింబాబ్వేపై 55 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ అద్భుతమైన అర్ధ సెంచరీ తర్వాత కూడా అతన్ని జట్టు నుంచి తొలగించారు. ఇక నేటి యువతకు భరత్‌రెడ్డి పేరు తెలియకపోవచ్చు. కానీ, ఈ ఆటగాడికి కూడా భారతదేశం తరపున కేవలం మూడు వన్డేలు మాత్రమే ఆడే అదృష్టం కలిగింది. భరత్ రెడ్డి 1978 నుంచి 1981 వరకు భారతదేశం తరపున మూడు వన్డేలు ఆడాడు. అందులో అతనికి రెండుసార్లు బ్యాటింగ్ చేసే అవకాశం లభించింది. రెండు సార్లు అజేయంగా నిలిచాడు. ఆ తరువాత, భరత్ రెడ్డిని కూడా టీం ఇండియా నుంచి తొలగించారు. అతని కెరీర్ కూడా విషాదకరమైన ముగింపునకు చేరుకుంది.



# ఇంగ్లండ్ టెస్ట్‌కు భారత్ టీం

## కెప్టెన్‌గా ఈశ్వరన్.. శ్రేయాస్‌కు దక్కని ప్లేస్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ టూర్‌కు భారత్ ఎ జట్టు సిద్ధమైంది. ఇండియా ఎ జట్టు ఇంగ్లండ్ లయన్స్‌తో రెండు అనధికారిక టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌లు ఈ నెల 30 నుండి జూన్ 9వ వరకూ జరగనున్నాయి. ఈ పర్యటనకు గాను నిమించిన భారత్ జట్టుకు కెప్టెన్‌గా అభిమన్యు ఈశ్వరన్‌ను నియమిస్తూ సెలక్టర్లు నిర్ణయించారు. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ 18 మందితో కూడిన భారత్ జట్టును ప్రకటించింది. ఇంగ్లండ్ టూర్‌లో ఈశ్వరన్‌కు డిప్యూటీగా వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ వ్యవహరించనున్నాడు. ఇక ఇండియా ఎ జట్టుకు చాలాకాలం తర్వాత వెటరన్ క్రికెటర్ కరుణ్ నాయర్ ఎంపికయ్యాడు. కరుణ్ 8 ఏళ్ల తర్వాత ఇండియా సీనియర్ టెస్టు జట్టులోకి సైతం రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కరుణ్‌తో పాటు, ఇషాన్ కిషన్‌కు కూడా భారత్ ఎ జట్టులో చోటు దక్కింది. అయితే ఆశ్చర్యకంగా శ్రేయాస్ అయ్యర్‌ను సెలక్టర్లు పక్కన పెట్టారు. దీంతో అయ్యర్ ఇంగ్లండ్‌తో టెస్టులకు ప్రధాన భారత్ జట్టులో ఉంటాడనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ జట్టులో భారత్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, నితీష్ కుమార్, తనుష్ కోటియన్, ముఖేష్ కుమార్, ఆకాశ్ దీప్ కూడా ఉన్నారు. క్రికెట్ బోర్డు వారిని ప్రాక్టీస్ కోసం ముందుగా ఇంగ్లండ్‌కు పంపింది. అదే విధంగా ప్రస్తుత ఇండియన్ నప్రీమియర్ లీగ్ ప్లే ఆఫ్స్ తర్వాత శుభమన్ గిల్, సాయి సుదర్శన్‌లు ఇండియా ఎ జట్టుతో కలవనున్నారు. కాగా ఈ ఏడాది రంజీ ట్రోఫీ సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్ హర్ష్ దుబే కూడా భారత్ ఎ జట్టులో భాగమయ్యాడు. ఈ విదర్భ స్పిన్నర్ 10 మ్యాచ్‌ల్లో 17 సగటుతో 69 వికెట్లు పడగొట్టాడు. మరో ఎడమ చేతి వాటం స్పిన్నర్ మానవ్ సుతార్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. భారత్ ఎ జట్టులో అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్ (వైస్ కెప్టెన్) యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్, శార్దూల్ ఠాకూర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), మానవ్ సుతార్, తనుష్ కోటియన్, ముఖేశ్ కుమార్, ఆకాశ్ దీప్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, హర్ష్ దూబే ఉన్నారు.



# ప్రో కబడ్డీ లీగ్ వేలం

## ముంబయిలో పాల్గొననున్న 12 ఫ్రాంచైజీలు

**న్యూఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు ముందు ఆటగాళ్ల వేలం ప్రక్రియకు సమయం దగ్గర పడుతోంది. ఈ నెల 31, జూన్ 1వ తేదీల్లో ఈ వేలాన్ని నిర్వహించేందుకు నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముంబైలో నిర్వహించే ఈ వేలానికి సంబంధించి 12 ఫ్రాంచైజీలు పాల్గొంటున్నాయి. ఈ వేలానికి ముందే ప్రో కబడ్డీ లీగ్ ఎలైట్ రిటైన్డ్ ప్లేయర్లు, రిటైన్డ్ యంగ్ ప్లేయర్లు, న్యూ యంగ్ ప్లేయర్ల జాబితాను ప్రకటించింది. ఫ్రాంచైజీలు ఇప్పటికే 83 మంది ఆటగాళ్లను నిలుపుకొన్నాయి. ఇందులో ఎలైట్ రిటైండ్ ప్లేయర్స్ విభాగంలో 25 మంది, రిటైన్డ్ యంగ్ ప్లేయర్ల విభాగంలో 23 మంది, న్యూ యంగ్ ప్లేయర్స్ విభాగంలో 35 మంది ఉన్నట్లు ప్రకటించింది. మొత్తం ప్లేయర్లను 4 వర్గాలుగా విభజించారు. ఎ కేటగిరి ప్లేయర్లకు రూ.30 లక్షలు, బి లో ఉన్న వారికి రూ.20 లక్షలు, సి లోని వారికి 13 లక్షలు, డి కేటగిరిలో ఉన్న ప్లేయర్ల కనీస వేలం ధర 9 లక్షల రూపాయలుగా వర్గీకరించారు. ప్లేయర్ల కొనుగోలు నిమిత్తం ఒక్కో ఫ్రాంచైజీ 5 కోట్ల రూపాయల మేర పర్స్ కలిగి ఉంటుంది. బెంగాల్ వారియర్జ్, బెంగుళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ కెసి, గుజరాత్ జెయింట్స్, హర్యానా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, పాట్నా పైరేట్స్, పుణేరి పల్టన్, తమిళ తైలవులు, తెలుగు టైటాన్స్, యు ముంబా, యుపి యోధా ఫ్రాంచైజీలు ఈ వేలంలో పాల్గొంటున్నాయి. కాగా 2014 నుండి ఇప్పటి వరకూ జరిగిన 11 సీజన్లలో 8 వేర్వేరు జట్లు టైటిల్స్ గెలుపొందాయి. ఈ నేపథ్యంలో ప్రతీ జట్టూ టైటిల్ కోసం పోరాడుతునే ఉంది.

# వాణిజ్యం

# ఆర్‌బిఐ వద్ద 879.59 టన్నుల బంగారం

**న్యూఢిల్లీ, మే 17:** భారతదేశంలో పెట్టుబడి పరంగా బంగారానికి చాలా ప్రాముఖ్యత ఉంది. బంగారం వందల సంవత్సరాలుగా దాని విలువ, ప్రాముఖ్యతను నిలుపుకుంది. దీనిని ఆభరణాలుగా మాత్రమే కాకుండా పారిశ్రామిక అవసరాలకు కూడా ఉపయోగిస్తారు. భారతదేశంలోని చాలా మంది ఆర్థిక సలహాదారులు ప్రజలు తమ ఆస్తులలో కొంత బంగారం రూపంలో ఉంచుకోవాలని సలహా ఇస్తుంటారు. భారతదేశ కేంద్ర బ్యాంకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి సంవత్సరాలలో బంగారం కొనుగోళ్లను పెంచింది. 2021 నుండి ఇప్పటి వరకు, ఆర్‌బిఐ తన ఫారెక్స్ నిల్వలలో బంగారం వాటాను 25 పెంచింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు కూడా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. గత 3 సంవత్సరాలలో కేంద్ర బ్యాంకులు తమ నిల్వలకు 1,000 టన్నులకు పైగా బంగారాన్ని జోడించాయి. 2024లోనే ఆర్బీఐ 57.5 టన్నుల బంగారాన్ని కొనుగోలుచేసింది. మార్చి 2025 నాటికి ఆర్‌బిఐ వద్ద మొత్తం 879.59టన్నుల బంగారం ఉంది. అందులో 511.99 టన్నులు భారత దేశంలో, మిగిలినవి ఇంగ్లాండ్, ఇతర ప్రదేశాలలో భద్రంగా ఉంది. ఆర్బీఐ డేటా ప్రకారం.. భారతదేశ విదేశీ మారక నిల్వలలో (డాలర్లలో) బంగారం వాటా మార్చి 2021లో 5.87గా ఉంది. ఇది మార్చి 2025లో 11.7కి పెరిగింది. కేవలం నాలుగు సంవత్సరాలలో బంగారు ఆస్తులలో



ఆర్బీఐ పెట్టుబడి రెట్టింపు అయింది. మే 9 నాటికి ఆర్బీఐ విదేశీ మారక నిల్వలు 690 బిలియన్లు, అందులో బంగారం విలువ 86 బిలియన్లు. దీని అర్థం భారతదేశ విదేశీ మారక నిల్వలలో దాదాపు 12.46 బంగారంలో ఉన్నాయి.

# తగ్గనున్న రెపో రేట్లు..!

**న్యూఢిల్లీ, మే 17:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి రెపో రేటులో పెద్ద కోతను పరిశీలిస్తోంది. ఈ సంవత్సరం జూన్ నుండి దీపావళి వరకు రిజర్వ్ బ్యాంక్ మూడు ద్రవ్య విధాన కమిటీ సమావేశాలు జరగనున్నాయి, ఈ తరుణంలో రెపో రేటును తగ్గించవచ్చు. ఈ కోత 0.50 నుండి 0.75 శాతం వరకు ఉండవచ్చని నివేదికలలో పేర్కొన్నాయి. రెపో రేటులో ఇంత తగ్గింపు ఉంటే సామాన్యులకు పెద్ద రిలీఫ్ లభిస్తుంది. మీడియా నివేదికల ప్రకారం ఆర్‌బిఐ ద్రవ్యవిధాన కమిటీ వచ్చే సమావేశం జూన్ 46 వరకు జరగనుంది, ఈ సమావేశంలో సామాన్యులకు ఉపశమనం కలిగించడానికి పెద్ద నిర్ణయాలు తీసుకోవచ్చు అలాగే రెపో రేటును దాదాపు 0.25 తగ్గించవచ్చు. దీని తరువాత ఆగస్టు 5 నుండి 7 వరకు లేదా సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 1 వరకు జరిగే సమావేశంలో 0.25 శాతం నుండి 0.50 శాతం వరకు కోత ఉంటుందని భావిస్తున్నారు. సమాచారం ప్రకారం ఫిబ్రవరి నుండి ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించడం ప్రారంభించింది. అప్పటి నుండి రెండు సమావేశాలలో 0.50 కోత వచ్చింది. ఈకారణంగా రెపో రేటు 6కి తగ్గింది. ఈసారి దీపావళికి ముందు సామాన్యులకు పెద్ద ఉపశమనం లభిస్తుందని, ఆర్‌బిఐ రెపో రేటు 0.75 వరకు తగ్గించవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం రెపో రేటు 6 వద్ద ఉంది. దీపావళి నాటికి ఇది 5.25కి తగ్గవచ్చు. సింపుల్‌గా అర్థం చేసుకోవాలంటే రెపోరేటు అంటే ఆర్‌బిఐబ్యాంకులకు రుణాలిచ్చే వడ్డీరేటు, తరువాత బ్యాంకులు కొంత వడ్డీని కలపడం ద్వారా కస్టమర్లకు లైన్స్ ఇస్తాయి. ఇలాంటి పరిస్థితిలో రెపో రేటు తగ్గితే మీ లోన్ కూడా తగ్గుతుంది ఇంకా మీ హోమ్‌లోన్ అండ్ కారు లోన్ చౌకగా మారుతుంది. ఆర్‌బిఐ సెక్యూరిటీస్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ సన్నీ అగర్వాల్ ప్రకారం, అన్ని అంశాలు రేటు తగ్గింపు వైపు చూపిస్తున్నాయి. ఇంకా పరిస్థితులు కూడా సాధారణంగానే ఉంటాయని భావిస్తున్నారు.

# యుఎస్‌కు భారత్ జీరో టారిఫ్ ఆఫర్: ట్రంప్

**న్యూఢిల్లీ, మే 17:** జీరో టారిఫ్‌ల విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే చాలారకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని మరోసారి పునరుద్ఘాటించారు. భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న సమయంలో ట్రంప్ నుంచి పదేపదే ఈ వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. భారత్‌ను లక్ష్యంగా చేసుకొని మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి అని మరోమారు వ్యాఖ్యానించారు. తమ దేశం నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాల్ని 100 శాతం తగ్గించడానికి భారత్ అంగీకరించిందన్నారు. ఇక భారత్‌తో వాణిజ్య ఒప్పందం గురించి తొందరలేదని.. తమతో ఒప్పందం కుదుర్చుకొనేందుకు అందరూ ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ట్రంప్ వ్యాఖ్యలపై జైశంకర్ స్పందించారు. రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. అవి సంక్లిష్ట చర్చలు. ప్రతి అంశంపై నిర్ణయం తీసుకునేవరకు అవి కొనసాగుతూనే ఉంటాయి. వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్రయోజనకరంగా ఉండాలి. అది జరిగే వరకు దాని గురించి ప్రకటన చేయడం తొందర పాటే అవుతుం ది అని ట్రంప్ ప్రస్తావన లేకుండా మంత్రి మాట్లాడిన విషయం తెలిసిందే.



# రాబడుల్లో పెద్ద కంపెనీలతో పతంజలి పోటీ!


**ముంబై, మే 17:** భారతీయ ఎఫ్ఎంసిజి కంపెనీ పతంజలి ఫుడ్స్ ఆదాయం, లాభం నిరంతరం పెరుగుతోంది. బాబా రామ్‌దేవ్ కంపెనీ ప్రపంచంలోని పెద్ద నీలీదిబి కంపెనీలతో పోటీ పడటానికి ఇదే కారణం. నాల్గవ త్రైమాసిక గణాంకాలను పరిశీలిస్తే, కంపెనీ లాభంలో 74 శాతం పెరుగుదల కనిపించింది. కాగా కంపెనీ ఆదాయం కూడా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే కంపెనీ నాల్గవ త్రైమాసికానికి సంబంధించిన గణాంకాలను మాత్రమే విడుదల చేయలేదు. మొత్తం ఆర్థిక సంవత్సరం డేటాను కూడా విడుదల చేసింది. దీనిలో పెరుగుదల కనిపించింది. అంతకుముందు కంపెనీ షేర్లు దాదాపు ఒకటిన్నర శాతం పెరిగాయి. పతంజలి ఫుడ్స్ నుండి త్రైమాసిక ఫలితాల్లో ఎలాంటి గణాంకాలు వచ్చాయో తెలుసుకుందాం. నాల్గవ త్రైమాసికంలో లాభం, ఆదాయంలో పెరుగుదల:

గత ఆర్థిక సంవత్సరం జనవరి మార్చి త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నికర లాభం స్వతంత్ర ప్రాతిపదికన 74 శాతం పెరిగి రూ.358.53 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24 ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.206.31 కోట్లుగా ఉంది. మరోవైపు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ గురువారం స్టాక్ ఎక్స్చేంజ్‌కు ఒక ప్రకటనలో తన మొత్తం ఆదాయం 2023-24 ఇదే త్రైమాసికంలో రూ.8,348.02 కోట్ల నుండి రూ.9,744.73 కోట్లకు చేరుకుందని తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ లాభం అపారమైన పెరుగుదల ఉంది. గణాంకాలను పరిశీలిస్తే, కంపెనీ నికర లాభం రూ.1,301.34 కోట్లకు పెరిగింది. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.765.15 కోట్లు. ఇక కంపెనీ మొత్తం ఆదాయం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.34,289.40 కోట్లకు పెరిగింది. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.31,961.62 కోట్లు. గురువారం స్టాక్ మార్కెట్లో పతంజలి షేర్లలో పెరుగుదల కనిపించింది. కంపెనీ స్టాక్ 1.41 శాతం లాభంతో రూ.1811.35 వద్ద ముగిసింది. అంటే ఒక్కో షేరుకు రూ.25.20. కంపెనీ షేరు రోజు గరిష్ఠ స్థాయి రూ.1824 కి చేరుకుంది. అయితే కంపెనీ షేరు రూ.1795.95 వద్ద ప్రారంభమైంది.




# అంబానీ, అదానీలకు కలిసొచ్చిన కాల్పుల విరమణ

**ముంబై, మే 17:** భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ఆసియాలోని ఇద్దరు ధనవంతులైన వ్యాపారవేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీల అదృష్టం మారిపోయినట్లు కనిపిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ముఖేష్ అంబానీ రూ.100 బిలియన్ల లేదా అంతకంటే ఎక్కువ సంపద కలిగిన బిలియనీర్ల గుంపులో చేరారు. మరోవైపు ప్రపంచంలోని టాప్ 20 ధనవంతుల జాబితాలో గౌతమ్ అదానీ చోటు దక్కించుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ డేటాను పరిశీలిస్తే, ఆసియాలోని అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ నికర విలువ 5 రోజుల్లో 6 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆసియాలో రెండవ అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు పెరిగింది. ఇప్పుడు ఇద్దరు బిలియనీర్ల నికర విలువ ఎంత ఉందో తెలుసుకుందాం. నివేదిక ప్రకారం, ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ మే 9న 99 బిలియన్లు కాగా, మే 16న అది 105 బిలియన్లకు పెరిగింది. అంటే 5 పని దినాలలో ముఖేష్ అంబానీ నికర విలువ 6 బిలియన్లకు పైగా అంటే రూ.51 వేల కోట్లకు పైగా పెరిగింది. ముఖేష్ అంబానీ 100 బిలియన్ డాలర్ల నికర విలువ కలిగిన ఎలైట్ గ్రూపులో చేరారు. కాల్పుల విరమణ తర్వాత, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో మంచి పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత అతని నికర విలువలో పెరుగుదల ఉంది. మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. నివేదిక ప్రకారం, గౌతమ్‌అదానీ నికర విలువ మే 9న 74.4బిలియన్లు కాగా, మే 16న అది 83.6 బిలియన్లకు పెరిగింది. అంటే గౌతమ్ అదానీనికరవిలువ 9.2 బిలియన్లు అంటే దాదాపు రూ.79 వేల కోట్లు పెరిగింది. అతను ప్రపంచంలోని టాప్20 బిలియనీర్ల జాబితాలోచేరాడు. అతను ఇదేవేగంతో కదులుతూ ఉంటే, అతను 100బిలియన్లకు దగ్గరగా చేరుకోవచ్చు.



# అజియో, మింత్రాలో తుర్కియే బ్రాండ్ బంద్

**ఇస్లామాబాద్, మే 17:** పాకిస్థాన్‌లోని ఉగ్ర వాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే దేశంపై భారత్‌లోని అన్ని వర్గాలు మండిపడుతున్నాయి. ఆ దేశానికి చెందిన ఉత్పత్తులను బహిష్కరించాలని 'బాయ్‌కాట్ తుర్కియే' పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం ఊపందుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆన్‌లైన్ రిటైల్ సంస్థలు మింత్రా, అజియో టర్కీ బ్రాండ్ల అమ్మకాలను నిలిపివేశాయి. ఆయా ప్లాట్‌ఫామ్‌లలో టర్కీకి చెందిన దుస్తులను చూపించడం ఆపేశాయి. బాయ్‌కాట్ తుర్కియే నినాదం జోరందుకున్న క్రమంలో వ్యాపారులు ఆ దేశంతో వర్తక, వ్యాపారాలను నిలిపేస్తున్నారు. టర్కీకి చెందిన అన్ని బ్రాండ్‌ల అమ్మకాలను మింత్రా తాత్కాలికంగా నిలిపివేసింది. గతవారం నుంచి ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత అధికారి వెల్లడించారు. రిలయన్స్ కూడా తన ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ అజియోలో విక్రయిస్తున్న కోటాన్, ఎల్‌సీ వైకికి, మావి వంటి టర్కిష్ దుస్తుల బ్రాండ్ల అమ్మకాల్ని ఆపేసింది. ఆ దేశంలో సంస్థ కార్యాలయాన్ని కూడా మూసివేసినట్లు రిలయన్స్‌కు చెందిన ఓఅధికారి పేర్కొన్నారు. తుర్కియేతో తెంచేసుకుందాం. పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచిన తురిక్కయే, అజర్‌బైజాన్ దేశాలతో పర్యాటకం సహా అన్ని రకాల వ్యాపార సంబంధాలు తెంచుకోవాలని దేశీయ వర్గాలు ఇప్పటికే నిర్ణయించాయి. అఖిలభారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) సైతం ఆరెండు దేశాలతో వాణిజ్యసంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించింది. భారత ఎగుమతిదార్లు, దిగుమతిదార్లు, వ్యాపార వర్గాలు సైతం ఆరెండు దేశాల్లోని కంపెనీలతో ఎటు వంటి సంబంధాలూ పెట్టుకోరని తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.